27-3-81

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఒక రూపాయి



ఇన్‌క్రిమిన్ బాలలు


కేవలం పెద్దగాకాదు,ఎంతోచక్కగా పెరిగే పిల్లలు!





ఇన్‌క్రిమిన్ టానిక్ పెరిగే వయసులో ఎంతో పెద్ద...పెద్ద తేడాను తెస్తుంది. నిజానికి అసలు విషయం ఏమిటంటే ఇన్‌క్రిమిన్ టానిక్ ఇతర టానిక్‌లకన్న ఓ మెట్టు పైనుంది. ఎందుకంటే, ఆరోగ్యమైన పెరుగుదలకోసం అత్యవసరమైన విటమిన్లతోపాటు ఇన్‌క్రిమిన్‌లో లైసిన్ కూడా ఉంది గనక. ఆ లైసిన్ ఆకలిని పుట్టిస్తుంది. పిల్లలు చక్కగా పెరగాలంటే బాగా తినాలన్న మాట ప్రతి తల్లికీ తెలుసు. ఈ ఇన్‌క్రిమిన్ అలా బాగా తినే ఆహారాన్ని మేలైన పెరుగుదలకు తోడ్పడేలా మారుస్తుంది మరి.

(Lederle) ఉత్పాదన
* అమెరికన్ సయానమిడ్ కంపెనీవారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్




ఇన్‌క్రిమిన్*టానిక్

తినేమంచి ఆహారాన్ని తీరైనపెరుగుదలగా మారుస్తుంది.

Sista's-INC-973/80 Tel

లోకంపోకడ



ఆంధ్రపత్రిక వారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

[1938 1972]

సంచిక : 27-3-'81

[illegible]

సంపుటము 74 సంచిక 28

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

దేశంలో ఏడాది చందా రు. 54-60

ఆరు మాసాల చందా రు. 27-30

విడి ప్రతి వెల ఒక రూపాయి

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

[illegible]

([illegible])


డాక్టరుగారూ! మా బొమ్మ పాపాయికి వంట్లో బాగాలేదు. కొంచెం చెక్ చేసి చెప్పండి సార్.
జ్వరంలాంటిదేంకాదు. కడుపులోనే ట్రబుల్. ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్ ఇవ్వండి. తగ్గిపోతుంది.
ఇది వర్షాకాలం కదా డాక్టర్. ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్ ఇవ్వవచ్చా?
దానికేం? ఎండాకాలమైనా, వర్షాకాలమైనా చలికాలమైనా ఏ కాలమైనా సరే, పిల్లలకు కడుపులో ఎలాంటి ట్రబుల్ వచ్చినా ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్ ఇవ్వండి.
IMPORTANT TO MOTHERS
WOODWARDS CELEBRATED
GRIPE WATER
INFANTS' PRESERVATIVE,
FOR THE DISORDERS OF CHILDREN VIZ
100 ఏళ్లుగా మాతృలోకం విశ్వసించినది
ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్
CAS/OPPL/3/80/TR

ఉత్తరాలు

ముఖచిత్రం

6—3—81 తేదీ సంచిక జయప్రద ముఖ చిత్రం చాలా అందంగా ఉంది.

బి. లక్ష్మణశాస్త్రి (భీమవరం)

* * *

6—3—81 ఆంధ్రసచిత్ర వారపత్రిక అట్ట మీది బొమ్మ జయప్రద చాలా నాచురల్‌గా ఉంది.

కె. వెంకటేశ్వరరావు, రాజు (ప్రొద్దుటూరు)

కథలు

'మనోనేత్రం' 'వెతుక్కోవాలి' అనే రెండు కథలూ ఆణిముత్యాలు.

కె. పద్మకుమారి, కె. గౌరి విజయలక్ష్మి, చిన్ని (కొత్తపేట)

* * *

మా అభిమాన అందాల నటుడు శోభన్‌బాబు ముఖచిత్రంతో వెలువడిన పత్రికలో 'వెతుక్కోవాలి' కథ బావుంది. నిరుద్యోగులకు అద్దం పట్టినట్లుంది. ఉద్యోగాల వేటలో అలసిపోయి నిరాశచెందిన యువకులకు మందలా పోదర్చి కర్తవ్యబోధ చేసే వ్యక్తులు చాలా అరుదు.

జి. బసవరాజు, పి. నాగభూషణం (మొలగవల్లి)

* * *

13—2—81 పత్రికలో ప్రచురించిన కథ లన్నీ చాలాబాగున్నాయి. 'బాధ్యత' కథా రచయిత్రి ఏ విధంగా పిల్లల పెంపకంలో పెద్దలకు సలహా ఇస్తూ కథను నడిపించినతీరు చాలాబాగుంది. స్పందన సీరియల్ మంచిమలుపు తిరిగి, ముందు చంపా జీవితం ఎలా సాగుతుందో అనే కుతూహలంలో ముంచుతుంది. 'కాశీపతి' వ్యక్తిత్వం గురించి లోకం పోకడ గురించి రచయిత చాలా బాగా వ్యక్త పరిచారు. ఇటువంటి మంచి సీరియల్ కథలు అందిస్తున్న మీకు నా కృతజ్ఞతలు.

విజయకుమార్ వి ఎస్ [బెంగుళూరు]

సీరియల్స్

'రాగలహరి' చదువుతున్నంతసేపు కళ్ళు ధారాపాతంగా వర్షిస్తున్నాయి.

గోవ శివరామకృష్ణారెడ్డి, గోవ కృష్ణప్రియ [నంద్యాల]

* * *

మీరు ప్రచురిస్తున్న రెండు సీరియల్స్ చాలా బాగున్నాయ్. స్పందన చాలా నచ్చింది. పత్రిక రాగానే ముందు సీరియల్స్ చదువుతాము. కథలలో ఏనుగ బహుమతి కథ చాలా నవ్వు తెప్పించింది.

బి. శాంతకుమారి, బుజ్జి, బాబు, [విజయవాడ]

తెలుగు సినిమా కథ

ముఖచిత్రం విషయంలో పత్రికకు పోటీ మరేది లేదు. ఆ స్టాండర్డ్ అలాగే మెయింటెయిన్ చేస్తున్నందుకు థాంక్స్. సంగీతముఖచిత్రంతో వెలువడ్డ సంచికలో కథలు బాగున్నాయి. ఈ అనుభవం చాలు కథను రచయిత్రి చాల సినిమాటిక్‌గా వ్రాశారు. వందన, శశి చిన్నప్పటి మంచి స్నేహితులైనను శశి అన్నయ్యకు వందన తెలియకపోవడం— దానిని సమర్థించిన తీరు, భగవాన్‌దాసులో సడన్‌గా మార్పు ఇవన్నీ కేవలం తెలుగు సినిమాల్లో సీన్లు. ఏనుగు బహుమతి కథ అసలు ఎందుకు ప్రచురించారో.

బండారు వేదానందం [అనంతపురం]

కుల విచక్షణ

20.2.81 వారపత్రిక చదివాను. ధర్మపథం శీర్షికలో కుల విచక్షణ గురించి శ్రీ బులుసు వేంకట రమణయ్యగారి వ్యాస రచన చాలా బాగుంది. వారికి నా అభినందనలు. అసలు కులాలనేవి ఎక్కడున్నాయి? అవి స్వార్థపరులు పెట్టుకున్న అడ్డు గోడలు. నా దృష్టిలో రెండే కులాలు... ఒకటి మంచి.. రెండోది చెడు. మన కులమూ అనుకున్న వాళ్లంతా మన వాళ్ళు కారు.... మరో కులమూ అనుకున్న వాళ్లంతా మనకు కాకుండానూ పోరు... మానవ జాతంతా ఒకే జాతి... ఒకే కులం..మంచి మనసుతో ప్రేమానురాగాలు పంచి యిచ్చేవాళ్లంతా మనవాళ్లే. మన కులం వాళ్ళే... మన కుటుంబంలో వాళ్లే!

ఉరుమా నాగేంద్రవరప్రసాద్ [చీరాల]

వ్యాసాలు; శీర్షికలు

నటుడు శోభన్‌బాబు ముఖచిత్రంగా వెలువడిన ఈ వారం 20.2.81 పత్రిక ఆకర్షణీయంగా ఉంది. వాగ్దైన్‌లపీద మోజు గురించి వీరాజీగారు చాల చక్కగా తెలియజేశారు. కథలు రెండింటిలోనూ మనోనేత్రం చాలా బాగుంది. సచంద్ర కవిత కోరికల కొలుములు శ్రమ జీవికి ప్రతిబింబం అనిపించింది. అవార్డు చిత్రాల ఇతివృత్తాలు సంక్షిప్తంగా చక్కగా ఉంది. ఈ వారం ప్రశ్నావళి ప్రశ్నలలోను, సమాధానాలలోను విశిష్టత సంతరించుకున్నది. వేసిన కార్టూన్లలో రీ మోడలింగ్ కూడా, కొత్త కార్టూన్లలో చోటు చేసుకుంటున్నాయి. అమెరికాలో మట్టి కొంపలు అని చదివాకా ఏం ఉండకూడదా? అనిపించింది. కానీ చివరికి అసలు సంగతి బయటపడి నవ్వుకున్నాం.

పెన్మెత్స మూరిబాబు, నాగార్జున్ [విశాఖపట్నం]


గుణపాఠం

ఈ వారం సంగీత ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక అత్యంత ఆకర్షణీయంగా ఉంది. ప్రచురించిన కథలన్నింటిలో ఈ అనుభవం చాలు కథ చాల బాగుంది. ఈ కథలో కట్నం కోసం పీడించే తండ్రికే కూతురు తన భర్తతో కలిసి నాటక మాడి చక్కని గుణపాఠం నేర్పి, తండ్రి మనసునే మార్చేస్తుంది.

చంద్రశేఖర్ దేశాయ్ [ఆదోని]

వెన్నహృదయాలు

అన్నపూర్ణ



రాధాపతికి ఆ రోజే నిజమైన పండుగ అనిపించింది! అందుకే తను తెల్లవారుఝామునే లేచి కూర్చున్నాడు. ''శివరావు వాళ్ళు వచ్చేది ఈవేళే'' అంటూ హడావిడి చేసి ఇంటిల్లిపాదినీ లేపి, అందర్నీ తలంటు స్నానలు చేసి, శుభ్రంగా కొత్త బట్టలు వేసుకోమన్నాడు.

''రాజ్యం! నిన్న నేను చెప్పినట్లు నాలుగు రకాల కూరలు, పచ్చళ్లు చేసి ఓ స్వీటు, ఓ హాటు సిద్ధం చెయ్యి'' అని భార్యను పురమాయించాడు.

ఆ వేళ ఆదివారం. స్కూలుకు శలవు కాబట్టి పిల్లలిద్దరూ ఆడుకోవటానికి బయటికి వెళ్లారు. ఇంట్లోకి కావాల్సిన పచ్చాలు, కూరగాయలు నిన్ననే తెచ్చాడు కనుక— కాఫీ త్రాగి పక్కింటికి వెళ్లి పేపరు అడిగి తెచ్చుకొని తీరుబాటుగా వరండాలో కూర్చున్నాడు రాధాపతి.

పేపరులో ఏ పేజీ చూసినా మత కలహాలు, మానభంగాలు, రాజకీయవాదుల పటాటోపపు హామీలు, ఊక దంపుడు ఉపన్యాసాలు! న్యాయం, ధర్మం, నీతి నిజాయితీ— ఇవి పెద్దల ప్రవచనాలుగానే మిగిలిపోయాయి. అవినీతి ఆకాశాన్నంటుతోంది. స్వార్థం మానవుడి నరనరాల్లోనూ జీర్ణించుకు పోతోంది— వీటన్నింటికీ క్రూరంగా బలై పోతున్నాడు మామూలు మనిషి.

లోకంలో ధర్మం నాలుగుపాదాలా నడిస్తే ఈనాడు తన పరిస్థితి ఇంత దుర్భరంగా తయారయ్యేదా?

పదిహేడు సంవత్సరాలనాడు అందివచ్చిన అవకాశంగా భావించుకొని ఓ ఎయిడెడ్ స్కూల్లో ఉపాధ్యాయుడుగా చేరాడు. ఆనాటి నుంచీ ఈనాటి వరకూ తనది ఎదుగు బొదుగు లేని సంపాదనే... ఎక్విటెన్స్ రిజిస్టర్‌లో ఆరు వందలకు సంతకం చేస్తాడు. మూడు వందలు చేతిలో పెడతారు... అదే మంటే అసలు ఉద్యోగమే ఉండదు... గుట్టు బయటపెట్టి అలా ఉద్యోగాలు పోగొట్టుకున్న వాళ్లను చాలా మందిని చూశాడు... జరుగుతున్న తతంగం తెలిసి ప్రభుత్వం పట్టించుకోదు... అసలు తను పనిచేస్తున్న స్కూలును ఓ రాజకీయ నాయకుడి దగ్గర బంధువు నడుపుతున్నాడు... ''కనకు'' ''వినకు'' ''అనకు''—అన్న సూక్తిని మననం చేసుకొంటూ కాలం గడుపుకు వస్తున్నాడు తను... జీతం డబ్బు సరిపోక కొన్ని ట్యూషన్లు కుదుర్చుకున్నాడు... అలాగే అద్దె యింట్లో ఉంటూ, ఇద్దరు పిల్లలకు చదువు సంధ్యలు చెప్పిస్తున్నాడు... ఇక బయట ఎవరు అడిగినా జీతం ఆరు వందల చిల్లర అని చెప్పుకోవాలి. కొన్ని చోట్లకు వెళ్లి ప్రైవేట్లు చెప్పి రావటం అంతా చూస్తూనే ఉన్నారు.

'రాధాపతికి ఏమన్నా, తెలకు బటు చేసి ఇటుచేసి ఎనిమిది వందలదాకా సంపాదిస్తున్నాడు! రత్నాల్లాంటి ఇద్దరు కొడుకులు, లక్షణమైన భార్య— ఎంతో అదృష్టవంతుడు కనుకే ఆడపిల్లలు పుట్టలేదు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించు

కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి.

★ ప్రతి కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు స్పష్టంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగావుండాలి. అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరించబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామా గల తపాలాబిళ్ళలు అంటించిన కవరుగల కార్టూన్లను త్రిప్పిపంపడంజరుగుతుంది. దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకి ఐదారువారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్లు – బాగా ముందుగా వాటి కవరు మీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం.

★ రంగుల కార్టూన్లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్లు పంపరాదు.

— సం॥

కున్నట్టు ఇద్దరంటే ఇద్దరే పిల్లలు!' అంటూ తనను గురించి ఈర్ష్య లాంటి మెచ్చుకోళ్ళను గుప్పిస్తూంటారు తెలిసిన వాళ్ళమంది.

కానీ, తన అసలు సంపాదన ఎంతో, అనుభవిస్తున్నది ఎంత అందమైన నరకమో వాళ్ళకు తెలియజెప్పుకొనే అవకాశం లేదు. ఎంతైనా తనలో తనే ఇదైపోవాలి. లేకపోతే ఉద్యోగానికే ముప్పు వస్తుంది... అయితే ఇలాంటి దుర్దశ తన బిడ్డలకూ పట్టకూడదన్నదే అతడి తపన.

అధిక సంతానం, ఆర్థిక ఇబ్బందులవల్ల రాధాపతికి ఎక్కువ చదువు చెప్పించలేక పోయారు అతడి పెద్దలు. ఇప్పుడు పరిమిత సంతతే అయినా పెరుగుతున్న ధరలు, ఇతర కాలమాన పరిస్థితులను బట్టి తన ఇద్దరు కొడుకులకు పూర్తి స్థాయిలో చదువు చెప్పించగలడా! అన్న సందేహం కలుగుతోంది రాధాపతికి. కానీ, తనలా తన బిడ్డలు అసమర్థులు కాకూడదు. ఏవిధంగానైనా తిప్పలు పడి వాళ్ళు కోరుకున్నంత చదువు చెప్పించాల్సిందే!

'కానీ, ఎలా?'— ఈ ఆలోచన అతణ్ని తరచూ వేధిస్తూనే వుంది.

ఇద్దరు కొడుకులు. ఒకడు ఏ డాక్టరో కావాలి. ఒకడు ఏ ఇంజనీయరో కావాలి— వాళ్ళు హోదాల్లో ఉండి పెద్ద పెద్ద పదవులు నిర్వహిస్తుంటే చూసి ఆనందించడం రాధాపతి అభిమతం, ఆరాటం.

గోపాలం, చంద్రం ఇద్దరూ బుద్ధిమంతులే. తను చెప్పినట్లు విని నడుచుకుంటారు. ఇది కావాలి—అది కావాలి అని మారాం చేయరు. ఎక్కడికక్కడ సరిపెట్టుకుపోయే సుగుణాన్ని భగవంతుడు వాళ్ళకు ప్రసాదించటం ఓ విధంగా తన అదృష్టమే. అయితే ఈ పరిమిత సంపాదనతో విద్యా విషయికంగా వాళ్ళకు పూర్తి న్యాయం చేకూర్చలేక పోతాడేమోనని తనే దిగులు పడుతున్నాడు.

అందుకే తప్పని పరిస్థితుల్లో తను ఓ నిర్ణయానికంటూ వచ్చేశాడు.

ఆ మధ్య ఓ రోజు రాత్రి ఎనిమిదిగంటల వేళ ట్యూషన్స్ ముగించుకొని ఇంటికివస్తున్న తనకు అనుకోకుండా శివరావు కనిపించాడు! ఎన్ని సంవత్సరాల తర్వాత ఎలా గుర్తుపట్టగలిగాడో? ఠక్కున కారు ఆపి 'రాధాపతీ!' అని పిల్చాడు. శివరావును గుర్తుపట్టి తను

ఎంతటి ఆనందం అనుభవించాడో! 'తర్వాత, తీరుబడిగా అన్నీ మాట్లాడుకుందాం రారా' అంటూ కారు ఎక్కించి వాడు బసచేస్తున్న హోటల్ గదికి తీసుకు వెళ్ళాడు.

చిన్నప్పుడు శివరావు, తను పక్క పక్క ఇళ్ళల్లోనే ఉండేవారు. ఎలిమెంటరీ స్కూల్ నుంచి హైస్కూల్ వరకు ఇద్దరూ ఒకే దగ్గరే చదువుకున్నారు అంతా కంబైండ్ స్టడీ. ఒక్కో సందర్భంలో భోజనం కూడా కంబైండ్‌గానే చేసేవారు రాత్రిళ్ళు పడుకోవటం కూడా ఒక బెడ్‌మీదే. అంత ఇదిగా వుండేది తమ స్నేహం.

తర్వాత అనుకోకుండా శివరావు తండ్రి చనిపోవటంతో— అన్న వదినలు సరిగాచూడక ఎటో వెళ్ళిపోయాడు వాడు. కన్న తండ్రి చదువు చెప్పించలేను, అనటంతో తను ఉద్యోగాల వేటలో పడి— చివరికి ఈ వూరు వచ్చి ఇలా స్థిరపడ్డాడు.

ఇప్పుడు శివరావు లక్షాధికారి! హైదరాబాద్‌లో స్వంత వ్యాపారం ఉందట వివాహం జరిగి పదిహేను సంవత్సరాలైందట. మామగారి అండదండలే తన పురోభివృద్ధికి ముఖ్య కారణంగా భావించుకొంటున్నాడట— అంతా చెప్పి చివరికి గట్టిగా నిట్టూర్చాడు శివరావు,

"రాధాపతీ! భగవంతుడు నాకు అన్నీ ఇచ్చాడు, ఒక్క సంతాన భాగ్యం తప్ప" అంటూ.

"ఇన్ని సమకూర్చాక అదొక్కటి మాత్రం ఎందుకు లోటు చేస్తాడురా? ఇక ముందు సంతతి కలుగదు అని దిగులు పడటానికి వయసేం మించి పోలేదు కదా?" అని ధైర్యం చెప్పాలని చూశాడు తను.

"నిజమే! వయసుందిరా నాకు. కానీ, సంతాన యోగమే లేదు. మా భార్యా భర్తలను పరీక్షించి ఓ స్పెషలిస్టు డాక్టరే తేల్చి చెప్పాడీ విషయాన్ని దీనిమీద పునర్వివాహం చేసుకోమని— పిచ్చితల్లి నా శ్రీమతే సలహా యిచ్చింది కూడా! కానీ, నేనలా చేయలేనురా... సావిత్రిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాను. ఈనాడు నేను ఈ స్థితిలో ఉన్నానంటే అందుకు ఆమే కారణం. అనవసరమైన ఆశలకుపోయి రెండో పెళ్ళి చేసుకొని సావిత్రిని ఇబ్బందులపాలు చేయలేను. అయితే ఓ పని మాత్రం చేద్దామనుకుంటు

న్నాను. ఏదైనా ఓ మంచి కుర్రాణ్ణి దగ్గరకు తీసుకొని— బిడ్డలు లేని లోటు తీర్చుకోవాలని వుంది.'' అంటూ తన మనోగత అభిప్రాయాలను దాపరికం లేకుండా వెల డించాడు శివరావు.

ఆ తర్వాత శివరావు అడిగినమీదట తన జీతం, జీవితం—సంతానం, వాళ్ళ విషయంలో తన ఆలోచనలను బయట పెట్టి,

''నాబిడ్డల భవిష్యత్తు నాలా కాకూడదు శివా! అయినా ఎదుగు బొదుగులేని నా సంపాదనతో, కాలమాన పరిస్థితులనుబట్టి— నేను ఆశపడుతున్నట్లు వాళ్ళను ఉన్నతులుగా ఎలా తీర్చి దిద్దగలనా? అనే సందేహ పడు తున్నారా'' అంటూ చెప్పుకొచ్చాడు తన పరిస్థితిని గురించి.

తర్వాత కొద్దిసేపు దీర్ఘంగా ఆలోచించిన శివరావు, ''నా ఆశ తీరాలంటే, నీ ఆశయం నెరవేరాలంటే ఓ పని చెయ్యి రాధాపతీ'' అన్నాడు ''ఏమిటిరా అది?'' తను ఆత్రపడి అడిగాడు.

''నీ పెద్ద కొడుకు గోపాలానికి పన్నెండేళ్ళు, రెండోవాడు చంద్రానికి తొమ్మిదేళ్ళు అన్నావు కదూ? అయితే రెండోవాణ్ణి నాకు పెంచుకోవడానికి ఇచ్చేయ్ ఇక నాకా ఆస్తి పాస్తులకు కొదువ లేదు. చంద్రాన్ని కన్న కొడుకుకన్న మిన్నగా అల్లారు ముద్దుగా పెంచుకుంటాను చదువుకున్నంత వరకు చదువు చెప్పించి యోగ్యుడిగా తీర్చిదిద్దగలను. మనం అనుకున్నది అనుకున్నట్లు సాధించాలంటే కొన్ని సందర్భాల్లో ఏదో విధంగా త్యాగం చేయక తప్పదు. మనిద్దరం చిన్న తనంలోనే స్నేహితులుగా కాకుండా అన్యోన్యానురాగాలు కలిగిన అన్నదమ్ములుగా పెరిగాం చంద్రం నాదగ్గర వుంటేనేం? నీ దగ్గర వుంటేనేం? మనకు కావాల్సింది బిడ్డల ఉజ్వల భవిష్యత్తు... ఏమంటావ్?''


''నిజమే శివా! నాకు కావాల్సింది నా బిడ్డల భవిష్యత్తే. నువ్వు మనసుపడి అడుగు తున్నప్పుడు కాదనబుద్ధి అవటం లేదు. కాక పోతే నా భార్య...''

''ఆమెతో కూడా మాట్లాడు! ఆతర్వాతే ఓ నిర్ణయానికిరా. ఈవేళ గురువారం కదా? వచ్చే ఆదివారం కాకుండా ఆపై ఆదివారం నా శ్రీమతితో పాటు నీ ఇంటికి వస్తాను. అందరూ ఆమోదిస్తే ఆరోజే చంద్రాన్ని మాతోపాటు హైదరాబాద్ తీసుకు వెళ్ళిపోతాం... ఓ. కే.?''

''ఓ. కె'' అని మరో అర్ధగంట అక్కడే కూర్చొని, తన ఇంటి అడ్రసు విపులంగా చెప్పి తను వచ్చేశాడు.

స్నేహితుడికి మాట అయితే ఇచ్చాడుగాని ఇంతవరకు ఆ విషయం రాజ్యం ముందు ప్రస్తావించలేదు రాధాపతి. ఈ రోజు కూడా 'శివరావు, వాడి భార్య మన ఇంటికి వస్తున్నారని' మాటవరసకు చెప్పాడేగాని— వాళ్ళు ఫలానందుకు వస్తున్నారని వివరించలేదు.

రాజ్యం ఎటువంటి సందర్భంలోనూ తన మాటను కాదనదు... కాకపోతే అన్నివిషయాల్లాంటిది కాదు ఇది నవమాసాలు మోసి— కనిపెంచిన బిడ్డను మరొకరికి అప్పగించాల్సి వస్తే— ఆ కన్నతల్లి పడే ఆవేదనను తను అర్థం చేసుకోగలడు. అయితే తన కన్నబిడ్డ ఉజ్వల భవిష్యత్తును ఏతల్లీ కాదనదు. అలాగే ఇప్పుడు రాజ్యం ఈ విషయంలో తనను వ్యతిరేకించదనే గట్టి నమ్మకం...కాక పోతే ముందే ఆమెకు అసలు సంగతి సూచనా



ప్రాయంగా తెలియ జెప్పడం మంచిదేమో? వాళ్ళొచ్చాక అలా చేయటానికి వీలుపడక పోవచ్చు— అనుకొని లోపలికి వెళ్ళాడు రాధాపతి.

ఆ సమయంలో రాజ్యం పకోడీలు తయారు చేస్తోంది ఘుమ ఘుమ లాడే వాసనకు ముక్కుపుటాలు ఎగురవేస్తూ వెళ్ళి గోడవారగా పీట వాల్చుకొని కూర్చున్నాడు రాధాపతి.

ఎప్పుడూ లేంది వంటు గదిలోకి వచ్చి తన ఎదురుగా కూర్చున్న భర్తను చూసి విస్తుపోయి తనలో తాను నవ్వుకొంది రాజ్యం.

''రాజ్యం! నీతో ఒక ముఖ్య విషయం చెప్పాలనుకుంటున్నాను. అసలు ఎప్పుడో నీ చెవిన వేయవలసిన సంగతి ఇది. కాని, ఎందుకో చెప్పలేక పోయాను. ఈ రోజు శివరావు, వాడి భార్య ఎలాగో వచ్చేస్తున్నారు కాబట్టి నీవు తత్తర పడకుండా ఉండటం కోసం చెబుతున్నాను...'' అంటూ శివరావుకు తనకు మధ్యగల స్నేహానుబంధాన్ని, అతడు వ్యక్తం చేసిన కోర్కెను, కన్నబిడ్డ బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తను నిర్ణయానికి వచ్చిన తీరును వివరించి,

''రాజ్యం! పెళ్ళయింది మొదలు మనఇద్దరికీ ఇంతవరకు అభిప్రాయ భేదాలు రాలేదు. నా మాటను నువ్వు గౌరవించావ్. నీ విలువను గుర్తించి నేను నడుచుకున్నాను. ఏదైనా ఒకరికి ఒకరం కూడబలుక్కొని చేశాం ... 'మనకు పదిమంది లేరు. ఉన్నది ఇద్దరే మగబిడ్డలు. వారి ద్దర్ని పోషణ భార నువా ఒకళ్ళను శివరావుకు దత్తత ఇష్టమంటున్నారు?' అని నువ్వు అడగవచ్చు. కాని నేను ఆలోచించేది వాళ ఉజ్వల భవిష్యత్తు. పరిమితి ఆదాయంతో కొట్టుకులాడే మనం వాళ్ళను కోరుకున్న విధంగా చదివించలేం. అదీగాకుండా శివరావు లక్షాధికారి మనసు పడి అడిగాడు. చంద్రం జీవితం బాగుపడు తుంది మనం ఎలాగోలా తిప్పలుపడి గోపాలం ఒక్కణ్ణే చదివించుకోవచ్చు'' అంటూ తన ఆశలను, ఆకాంక్షలను వెల్లడించాడురాధాపతి.

భర్త మాటలకు ఆశ్చర్యంగా కళ్ళ

నీళ్ళు వచ్చాయి రాజ్యానికి. తను వింతో ప్రేమగా చూసుకొనే చంటివాడు చంద్రాన్ని పరులకు అప్పగించటమా? ఇదెలా సంభవం? భర్త ఆలోచనలు, ఆ చెప్పే మాటలూ చూస్తుంటే — అవి యదార్థమేననిపిస్తోంది. అదీ కాకుండా ఇంతవరకూ ఏ విషయంలోనూ తను ఆయనకు ఎదురు చెప్పి ఎరుగదు… ఆయనకూడా తనను ఒత్తిడిపెట్టి ఎరుగరు ఏ సందర్భంలోనూ. ఇంత కాలానికి ఇదో కొత్త సమస్య. పోనీ ఆయన మాట ప్రకారమే జరగనిస్తే?— ఇక పేచీ అనేదేఉండదు, కాకపోతే చంద్రాన్ని వదలి తను ఉండలేదు. వాడు మాత్రం అమ్మా, నాన్నలను వదలి పెట్టి ఎక్కడో పరాయిచోట ఉండగలడా ?

ఈ సమయంలో తనేమన్నా ఆయన అపార్థం చేసుకొనే అవకాశం ఉంది. అంతా అనుభవపూర్వకంగా తెలిసిరావటమే మంచిది. తన బుజ్జి తండ్రి చంద్రం ఈ అమ్మను వదిలిపెట్టి ఒక్క పూట కూడా వుండడు నిక్కడాను. ఆయన మాట ప్రకారమే ఈ రోజు శివరావుగారితో పంపితే వాడు రేపేపాటి కల్లా తిరిగి వచ్చేస్తాడు తప్పక అనుకొని,

"చంద్రానికి కన్న తండ్రి మీరు. మీకే ఎక్కువ తెలుసు వాడి బాగోగులు. చంద్రాన్ని ఓ మాట అడిగి, వాడు సరేనంటె అలాగే పంపండి" అంది చీర చెంగుతో కళ్ళు తొత్తుకొంటూ.

అలాగే చంద్రాన్ని అడిగాడు రాధాపతి. "మీరు వెళ్ళమంటే అలాగే వెళ్తాను నాన్నా" అన్నాడు వాడు.

*　　*　　*

రెండు సంవత్సరాల తర్వాత మాట—

ఆరోజు పోయంత్రం తనకు అందిన టెలిగ్రామ్ చూసుకున్న శివరావు పెద్ద షాక్ తిన్నట్లు ఫీలై, అప్పటి కప్పుడు చంద్రాన్ని, భార్య పావిత్రిని తీసుకొని రాధాపతి వాళ్ళ ఊరు బయలుదేరాడు.

"శివా!" అంటూ గావురుమన్నాడు రాధాపతి, మిత్రుణ్ణి చూసి. శివరావు భార్య పావిత్రి రాజ్యాన్ని ఓదార్చటానికి ప్రయత్నిస్తోంది గాని వల్లకావటం లేదు. మధ్య మధ్య స్పృహ కూడా తప్పిపోతోంది ఆమెకు.

"ఇంత ఘోరం ఎలా జరిగిందిరా రాధాపతి?" తనూ కళ్ళనీళ్ళు పెట్టుకొని అడిగాడు శివరావు.

కన్నహృదయాలు

"రోజూలానే నిన్నకూడా కాలేజీకి వెళ్ళి వస్తున్నాడు. వీడితోపాటు మరో కుర్రాడు కూడా వున్నాడు. వెనకనుంచి వస్తున్న లారీ బ్రేకులు ఫెయిల్ అయ్యాయిట. గుద్దేసిందివాళ్ళను. గోపాలం అక్కడి కక్కడే ప్రాణం వదిలాడు. తోటికుర్రాడు హాస్పిటల్లో చేర్పించాక పోయాడు." ఎంత ప్రయత్నించినా దుఃఖం ఆగటం లేదు రాధాపతికి.

"విధి వింత చిత్రమైనదిరా పతీ! ఒక్కోసారి ఊహించటానికైనా అలవిగాని సంఘటనలు జరిగిపోతూంటాయ్. అవికూడా కావాలని నిదరో జరిపించినట్లుంటయ్. ఎదిగి వచ్చే బిడ్డ పోయినందుకు మీ భార్యా భర్తలు అనుభవించే గుండె కోతను నేను అర్థం చేసు కోగలను. చనిపోయిన గోపాలాన్ని తిరిగి తెచ్చి వ్వగలనన్న ప్రగల్భాలు నేను పలకనుగాని—మీ కన్నబిడ్డ చంద్రాన్ని మాత్రం తిరిగి మీకు వప్పగించగలను. పిల్లలు అసలేలేని వాకంటె, కన్నబిడ్డలుండీ లేనివాళ్లుగా బ్రతకటం ఎంత దుర్భరమో నేను ఊహించుకోగలను" అన్నాడు

యోగశక్తి

కృత్రిమ వేషాల వికృతావేశాల
ప్రదర్శించలేవు యోగశక్తుల్ని
ప్రణాళికల దత్తపది
శేముషీ విశేషాలను వ్యక్తీకరించలేదు …
కాలచ్ఛాయా చేలాంచలాలు
కప్పలేవు కబంధుల దురాలుల్ని …
నేటి తుఫాను గాలుల కుహనాయత్నాలు
రేపటి కిసలయ వితతిపై కక్షసాధించలేవు!
మృషాధ్యాన పరత్వం విషకుతులమ
మార్చలేదు ఋషి పక్షులుగా !
విశాల మనశ్శాద్వల సీమలో
మిణ్ణాగుల పరవళ్ళనరికట్టలేదు …
దుఃఖాశ్రు జలకణాలు తుడువదు
మార్యుని శీతకిరణాల ఉత్తరీయం
గతాభిషిక్త విషాద నీలోత్పలాలను
విహరించేజ్యోత్స్నా విర్భూతి హరించదు!
పర్వతసానువుల గుప్తాటవులలో
ఊటబావుల చెంపలపై సరీసృపాలకాట్లు…
సత్వగుణం పటించే విటపీవటభూజం
వ్రేలాడిస్తున్నవి విషసర్పాగాల ఊడలు…
— సోమసుందర్

శివరావు ఉదార భావంతో.

దాంతో రాధాపతి ముఖం ఒక్కసారిగా వికసించింది. "శివా!" అంటూ మిత్రుడి రెండు చేతులు పట్టుకొని, "నువ్వు మామూలు మనిషివి కావురా. మా పాలిట దేవుడివి! భగవంతుడు కూడా మా గుండె కోతను ఇంత త్వరగా అర్థం చేసుకోలేడేమో! నేను నోరు తెరచి అడక్కుండానే నా కోర్కె గమనించి తీర్చేస్తున్నావురా నువ్వు. కన్న ప్రేమకంటే పెంచిన ప్రేమ గొప్పదంటారు. చంద్రం రెండు సంవత్సరాలు మీ దగ్గర పెరిగాడు. వాణ్ని వదులుకోవాలంటే— ఆ త్యాగం చేయాలంటే ఎంత కష్టమో నేను ఊహించుకోగలను. అయినా నా భార్య రాజ్యం— దాన్నిచూశావురా? ఈ ఒక్క రోజులోనే నాలుగుసార్లు ఫిట్సు వచ్చాయి. మరో విషయం తెలుసా, శివా! అది ఇప్పుడు వట్టి మనిషి కాదు, గర్భవతి ! ఇది నెల గర్భవతి అని డాక్టరు తెలియజెప్పటం, అటు గోపాలం ప్రమాదవశాత్తూ చనిపోవటం రెండూ ఒక్కరోజులోనే జరిగిపోయాయి. చూస్తుంటే ఏదో అతీతశక్తి అంతా కావాలని జరిపిస్తోందా అన్నట్లుందిరా పరిస్థితి" అని అన్నాడు.

"నీవు చెబుతున్నది వింటుంటే నాకూ అంతా చిత్రంగానే ఉందిరా పతి. ఎంతైనా మనం విధిని ఎదిరించలేం. జరిగేవాట్ని అలా జరిగిపోనివ్వవల్సిందే. దిగులుపడి, గుండె పగిలి ప్రయోజనం ఏముంది?" అంటూ తనకు తోచిన విధంగా రాధాపతిని ఓదార్చి, చంద్రాన్ని అక్కడే వదిలిపెట్టి, రెండురోజులు ఉన్నాక భార్యతోపాటు తిరిగి హైద్రాబాద్ వెళ్లిపోయాడు శివరావు.

*　　*　　*

"డాడీ, నా పాకెట్ మనీ ఏది?" అడిగాడు చంద్రం.

ఉదయం ముగ్గులుకని బయలుదేరిన రాధాపతికి వాడు అలా అనేసరికి అడుగు ముందుకు పడలేదు.


చంద్రం వైపు వింతగా, వెర్రిగా చూశాడు. ఈ పిలుపులు, అలవాట్లు, చూస్తుంటే వీడు అసలు తన కొడుకు చంద్రమేనా? అనిపిస్తోంది ఒక్కోసారి. ఇంగ్లీషుమీడియమ్ చదువు కాబట్టి పిలుపులో తేడా వచ్చి ఉంటుందిలే అని సరిపెట్టుకున్నాడు. ఇక అలవాట్ల విషయంలో కోటీశ్వరుడి పోకడే కనిపిస్తోంది.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పరిశీలనార్థం పంపే బొమ్మలు, ముఖచిత్ర రచనలు పంపేవారు కూడా వాటితోపాటు తగినన్ని తపాలా బిళ్లలు అంటించిన కవరును జతపరచకపోతే అవి త్రిప్పి పంపబడవు. —సం.



శ్రీమతి ఇందిరాగాంధి (ప్రధానమంత్రి)

ఆంధ్రప్రదేశ్ లో రైతులకు చేయూత



శ్రీ టి. అంజయ్య (ముఖ్యమంత్రి)

రైతు మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. శ్రీ టి. అంజయ్య నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల ఆర్థిక అభ్యున్నతికి అనేక చర్యలు తీసుకున్నది.

* **రుణాల చెల్లింపు గడువు పునర్నిర్ణయం :**
  1980 జూన్ 30వతేదీనాటికి సహకార పరపతి సంస్థలకు రైతులు బకాయిపడ్డ రుణాలవసూళ్ల విషయంలో కాలవ్యవధిని పునర్నిర్ణయించారు.

* **అసలు మొత్తం :**

సాధారణ రుణం :	మూడు సంవత్సరాల రుణంగా పునర్నిర్ణయించబడింది
మధ్యకాలిక [మార్పుచేసిన] రుణం వాయిదా	సాధారణ రుణంతో కలుపుకొని సగటు రుణం మొత్తం 5 సంవత్సరాల రుణంగా పునర్నిర్ణయించబడినది.
మధ్యకాలిక [పునర్నిర్ణయాల] రుణం వాయిదా	సాధారణ, మధ్యకాలిక [మార్పుచేసిన] రుణాలతోసహా మొత్తం రుణాన్ని 7 సం. రుణంగా పునర్నిర్ణయించబడినది.

* **వడ్డీ :**

ఒకసంవత్సరానికి వడ్డీ బకాయి	ఒక సంవత్సరంపాటు వాయిదావేశారు.
రెండు సంవత్సరాల వడ్డీ బకాయి	రెండు సంవత్సరాలు గడువు పెంచారు.
మూడుసంవత్సరాలు, అంతకుమించినకాలానికి వడ్డీ బకాయిలు	మూడు సంవత్సరాలపాటు వ్యవధి పెంచారు.

మొత్తంమీద గడువు పొడిగింపు మూడు సంవత్సరాలకు మించకుండా దీర్ఘకాలిక రుణాలను రుణం కాలవ్యవధితోపాటుగా, బకాయిపడ్డ వాయిదాలసంఖ్యమేరకు, తిరిగి చెల్లించడానికి గడువు పెంచారు.

* **పంట రుణాలు :**
  1980 ఖరీఫ్ కాలంలో సహకార బ్యాంకులు రికార్డుస్థాయిలో రు. 82 కోట్లమేరకు పంట రుణాలను రైతులకు మంజూరు చేశాయి. 75 శాతం సహకార బ్యాంకు రుణాలను 5 ఎకరాల మాగాణి లేదా 10ఎకరాల మెట్ట భూమిగల రైతులకు మంజూరు చేసారు. ఇందువల్ల చాలావరకు బలహీనవర్గాలకు లాభంకలుగుతుంది. ఇందులో మూడవ వంతు మొత్తాన్ని షెడ్యూలు కులాలు, షెడ్యూలుతెగలవారికి కేటాయిస్తారు.

* **దీర్ఘకాలిక రుణాలు :**
  రాష్ట్ర సహకార వ్యవసాయ అభివృద్ధిబ్యాంకు ప్రస్తుత సంవత్సరంలో రు. 65 కోట్ల మొత్తాన్ని భూముల అభివృద్ధి, బావుల త్రవ్వకం, తోటలు, గొర్రెలు, కోళ్ల పెంపకం పథకాలకు కేటాయించింది.

* **రుణాల వసూళ్ల నిలిపివేత :**
  కరువుబాధిత ప్రాంతాలలో రుణాల బకాయిలు, పన్నులతోసహా భూమిశిస్తు వసూళ్లను ప్రభుత్వం నిలిపివేసింది.

* **పంటల భీమా :**
  వరి, జొన్న, వేరుశనగ పంటలకు భీమా పథకాన్ని ప్రవేశ పెట్టారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌర సంబంధశాఖచే ప్రకటితము. DIPR No 7987/Advt/C 1-3/81

పీటమీద కూర్చొని భోంచేయరా అంటే, లేదు 'నాకు టేబిల్ మీల్సే అలవాటు' అంటాడు. 'డెయిలీ ఫ్రూట్స్ తినటం నాకు అలవాటు. సాయంకాలం వచ్చేటప్పుడు పళ్ళు తీసుకురా డాడీ' అంటాడు. 'మార్నింగ్, ఈవినింగ్ హార్లిక్స్ తాగుతూంటాను — హార్లిక్స్ పెద్ద సీసా తెప్పించు మమ్మీ' అంటాడు. ప్రతిరోజూ ఉదయం పాకెట్ మనీ అడుగుతాడు. పదిపైసలు, పావలా ఇస్తే విసిరి అవతల కొడతాడు. 'పాకెట్ మనీ అంటే హైద్రాబాద్‌లో మా డాడీ ఎప్పుడూ పదిరూపాయలకు తక్కువ ఇచ్చేవాడు కాదు. స్కూల్‌దగ్గిర నేను ఐస్‌క్రీమ్, ఇంకా ఏది కావాలంటే అది కొనుక్కొనేవాణ్ణి. మవ్విచ్చే ఈ పదిపైసలు, పావలా నేను మా ఇంట్లో పనిచేసే కుర్రాడికి ఇస్తూండే వాణ్ణి తెలుసా? నేను పాకెట్ మనీ ఎప్పుడు అడిగినా పది రూపాయలకు తక్కువ ఇస్తే తీసుకొనేది లేదు' అని నిక్కచ్చిగా చెప్పేసాడు.

ఎదిగివచ్చే కొడుకు, బుద్ధిమంతుడు అయిన గోపాలం పోయిన గంపెడు దిగులులో ఉండి, ఇన్నిరోజులూ చంద్రం కోరిన ప్రకారమే చేశాడు రాధాపతి. తన ఆర్థిక స్థితి గతులను బట్టి ఇక వాడి అలవాట్లను కొనసాగనీయటం దుర్లభం. అయినా వేలెడులేడు, వీడికి తను రుడిసి వడుచుకోవటమేమిటి?

అసలు ఈ చంద్రం ఎవరు? తన కన్న కొడుకు హైద్రాబాద్ వెళ్ళకముందు వీడు తాము పెట్టిన పచ్చడి మెతుకులను పరమాన్నంగా భావించి తినేవాడు. శ్రద్ధగా చదువుకొనేవాడు. ఏనాడూ పైసా అడిగి ఎరుగడు.

కన్నహృదయాలు

ఉన్నదానిలో వాళ్ళ అవసరాలను గమనించి తనే వాళ్ళకు కావలసినవి సమకూర్చేవాడు. అలాంటిది ఇప్పుడు వీడివన్నీ గొంతెమ్మ కోర్కెలయ్యాయి.

లక్షాధికారియైన శివరావు పెంపకంలో చదువుకొని వృద్ధిలోకి వస్తాడు అనుకున్నాడు గాని, డబ్బు మైకంలోపడి ఇలా మూర్ఖుడిగా మారతాడు అని అనుకోలేదు. ఎంతైనా తన దగ్గిర పెరగవలసినవాడు వీడు ఉపేక్షించి లాభంలేదు. వీణ్ణిలా వదిలేస్తే ఏమైనా అయిపోతాడు.

"ఇంద తీసుకో" అంటూ పదిపైసలు బిళ్లను చంద్రం చేతిలో పెట్టాడు రాధాపతి కావాలని.

"పదిరూపాయలకు తక్కువైతే నేను తీసుకోనని తెలియదూ?" అంటూ దాన్ని విసిరిపారేశాడు చంద్రం.

దాంతో రాధాపతికి వెర్రికోపం వచ్చింది. "డబ్బు విసిరివేస్తావా రాస్కెల్! నీకు పది పైసలు చాలదూ? పాకెట్ మనీ పదిరూపాయలకు తక్కువైతే తీసుకోవా?" అంటూ ఆ ఆవేశంలో వాడి ఆ చెంప ఈ చెంప వాయించాడు.

అంతలో రాజ్యం వచ్చి అడ్డుపడి "మీకేమైనా మతి పోయిందంటండీ? అనవసరంగా పసివాడి మీద చేయి చేసుకుంటారేం?" అంటూ భర్తను కసురుకొంది.

"వీణ్ణి చూస్తుంటే నిజంగానే నా మతి పోతోంది రాజ్యం. మనవేమిటి, మన స్థితి గతులేమిటి? వీడివన్నీ మహారాజా పోకడలు. తెల్లవారి లేచింది మొదలు ఇంటినిండా పళ్ళు ఫలాలు ఉండాలా? మూడురోజులకు ఒక హార్లిక్స్ సీసా కావాలా? టేబిల్ మీల్స్ తప్పితే క్రింద కూర్చొని తినడా? కాస్తంత చినిగినా ఆ బట్టలు మరి వేసుకోడా? పైగా పాకెట్ మనీ! పదిరూపాయలకు తక్కువైతే తీసుకోడా? వీడి ఈ అలవాట్లు, ఖర్చులు మనం భరించగలమా? మొక్కై వంగంది మ్రానై వంగదు రాజ్యం" అన్నాడు రాధాపతి అక్కస్సుకొద్దీ.


"అందుకని పిల్లవాణ్ణి బలవంతానా చంపుతారా? మొదట్నుంచీ చంద్రం ఎలాంటివాడో మనకు తెలియదా? కానీ, వీడు ఈరోజు ఇలా మారాడంటే కారణం ఏమిటి? రెండుసంవత్సరాలుగా వాడు పెరుగుతున్న వాతావరణం—మీరే బిడ్డల ఉజ్వలభవిష్యత్తు అంటూ అత్యాశకుపోయి వీణ్ణి హైద్రాబాద్ పంపారు. ఇన్నిరోజులూ ఓ లక్షాధికారి ఇంట్లో పెరిగాడు వాడు. మరి అక్కడి అలవాట్లు అంత శులభంగా ఎలా మరిచిపోగలడు? లోకం, మన ఆర్థిక పరిస్థితులు అర్థంచేసుకొనే వయసేనా వీడిది? చంద్రం మన కన్నబిడ్డే అయినా శివరావుగారితో పంపిన రోజే వీడిమీద హక్కు, అధికారం పోయిందండీ, పద్ధతులు నచ్చలేదని పసివాడిమీద చేయి చేసుకోవటం మూర్ఖత్వమే అవుతుంది."

భార్య మాటల్లో దాగిఉన్న యదార్థాన్ని అర్థం చేసుకొనే ప్రయత్నంచేస్తూ బయటికి వెళ్ళాడు రాధాపతి

విద్యుచ్ఛక్తి కారు!

"అతి త్వరలో అతి శక్తివంతమైన బ్యాటరీలు తయారయి, పెట్రోలుతో పని లేకుండా కార్లు రోడ్లమీద స్వేచ్ఛగా తిరుగుతుంటాయి." ఇది చాలా ఆశాజనకంగానే వున్నది. ప్రపంచంలోని ప్రముఖ పారిశ్రామిక దేశాల నిపుణులు పశ్చిమ జర్మనీలోని మాన్‌హీమ్, హీడిల్‌బర్గ్ పట్టణాలలో సమావేశమై, కరెంటు కారు రాగల అవకాశాలను చర్చించి చెప్పిన మాటలివి. ఎక్కువ శక్తివంతమైన బ్యాటరీలను తయారుచేయడానికి, అవకాశాలు విస్తృతంగా వున్నాయని, వీటిని భారీయెత్తున తయారు చేయవచ్చునని యీ సమావేశాల అనంతరం ప్రకటించారు. ఇందులో ఒకరకం బ్యాటరీని సోడియం గంధకాలతో తయారు చేస్తారు. వీటి సహాయంతో కార్లు 250 కి. మీ. దూరం ప్రయాణం చేయగలవు. ఆ తరువాత గంటన్నర సేపులో రీ చార్జింగ్ చేయవచ్చు. ఈ రకంగా ఒక్క బ్యాటరీని వెయ్యిసార్లు చార్జింగ్ చేయవచ్చును. పట్టణాలలోనూ, నగరాలలోనూ ప్రయాణాలకు ఈ కార్లు చాలా సౌకర్యంగా వుండగలవు.

ధర్మ పథం



మనస్సునకు శాంతికలిగించే మార్గాన్ని తెలుసుకొనుటకుగాని, తమ సందేహాల తీర్చుకొనుటకుకాని, తరుణోపాయం తెలిసికొనుటకుగాని, దర్శనం చేసుకుంటే కృతార్థులం కాగలమనే సంకల్పంతోగాని, ఏదయినా కోరికతోగాని మానవులు మహనీయులను దర్శించడానికి వారి సన్నిధికి వెళ్లుతూ ఉంటారు. ఒకప్పుడు వారితో మాటలాడుటకు అవకాశం లభించవచ్చును. ఒకప్పుడు అలాంటి అవకాశం దొరకక దర్శనం మాత్రం లభించవచ్చును. ఒకప్పుడు దర్శనం దొరకడమే దుర్లభం కావచ్చును. వారి దర్శనం లభించనప్పుడూ, వారు తమతో సంభాషించనప్పుడూ, ఆ మహనీయులవద్దకు వెళ్ళేవారికి అసంతృప్తి కలగడం సర్వసాధారణంగా కానవస్తుంది. కాని అది సరియైన పద్ధతికాదు. ఆ మహనీయుల దగ్గరకు మనం వెళ్లాముగాని, వారు మనవద్దకురాలేదు. రమ్మని వారు మనలను అహ్వానించలేదు. మనమే కోరి వెళ్లాము. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ అసంతృప్తి పడక నిరీక్షించడం మన విధి. వారి దర్శనం కాకపోతే అది మన దురదృష్టమనే అనుకోవాలి.

మహనీయులు తమ దివ్యశక్తులవలన మన మనోగతాభిప్రాయాలను తెలుసుకోగలరు. విసుగుచెందినవారిమీద వారి కరుణాదృష్టి ప్రసరించకపోవచ్చు. ఒకప్పుడు భగవాన్ సత్య

మహనీయుల ప్రవృత్తి

సాయిని దర్శించి, ఆయన ఆశీర్వాదం పొందదలచిన భక్తులు క్యూలో నిలుచున్నారు. వారు చాలాసేపు అలా నిలువవలసి వచ్చింది. భగవాన్ వేదికమీదకి రావడానికి కొంత ఆలస్యమయింది. అప్పుడు క్యూలో నిలబడి వున్న ఒకవ్యక్తి, ఆ ఆలస్యానికి చికాకుపడుతూ "ఎంతసేపు యిలా నిలవడం?" అని మనస్సులో విసుగుకున్నాడు. అప్పుడే వేదిక మీదికి వచ్చిన భగవానుని దృష్టి ఆ వ్యక్తి మీద పడింది. వ్యక్తి మనోగతాభిప్రాయాన్ని గ్రహించి ఆయన ఆ వ్యక్తిని నిర్దేశించి "నీకు క్యూలో నిలవడం శ్రమ అయితే, నిలవకుండా వెళ్ళిపోవచ్చు. చికాకుపడి ప్రయోజనంలేదు" అని చెప్పినట్లు వినికిడి. దర్శనానికి వచ్చిన వాళ్ళు చికాకుపడి ప్రయోజనంలేదు. వ్యక్తుల మనః ప్రవృత్తి ననుసరించే మహాత్ముల మనః ప్రవృత్తి ఉంటుంది.

పూర్వం ఎంతో శ్రమపడి ఏడుకొండలు ఎక్కితేనేగాని శ్రీనివాసుని దర్శనం లభించేది కాదు. ఇప్పుడు ఆ శ్రమ తగ్గినా కొన్నిగంటలు క్యూలో నిలవవలసి ఉంటుంది. అది శ్రమ అనుకునే భక్తులు ఆ క్యూలో చేరనే చేరరు. భగవంతుని అంశకలవారే మహనీయులగు మహాత్ములు. వారి దర్శనానికీ, అనుగ్రహానికీ తహతహ పడేవారు తక్కిన శ్రమలను పాటిసి లెక్కించరు. అట్టివారికి మహాత్ముల దర్శనమే కాక వారి అనుగ్రహంకూడా సులభంగానే లభిస్తుంది.

మహనీయులు వ్యక్తుల మనోగతాభిప్రాయాలను సులభంగా గ్రహించగలరు. వారికి అగోచరమైనది ఏది ఉండదు. అట్టివారి అనుగ్రహం పొందాలంటే శ్రమలు సహించాలి. వారి అనుగ్రహం లభించకపోతే మన దురదృష్టమనుకోవాలిగాని చికాకుపొందడం, వారియెడల వ్యతిరేకాభిప్రాయం ఏర్పడడం ఎంతమాత్రం తగదు.

అతడు సాయంత్రం ఇంటికి వచ్చేసరికి చంద్రానికి జ్వరంతో వళ్ళు పేలిపోతోంది. "నేనిక్కడ ఉండను. డాడీ, మమ్మీ మీ దగ్గిరికి వచ్చేస్తాను. హైదరాబాద్ వచ్చేస్తాను నేను" అంటూ ఒకటే కలవరిస్తున్నాడండీ వీడు" అని చెప్పి వలవల ఏడ్చింది రాజ్యం.

రాధాపతికి కూడా కళ్లనీళ్లు ఆగలేదు. వెంటనేవెళ్లి డాక్టర్ని తీసుకువచ్చి చూపించాడు. ఆయన ఇంజక్షన్ చేసి, ఏవో మందులిచ్చి వెళ్లిపోయాడు.

"నేనూ బాగా ఆలోచించాను రాజ్యం. ప్రొద్దున నీవు చెప్పిందే నిజం. చంద్రం మన దగ్గిరే ఉండి ఉంటే గోపాలంలా మనం పెట్టింది తిని, చెప్పినట్లే నడుచుకుండేవాడు. కానీ, రేపటి వెలుగును ఆశించి హైదరాబాద్ పంపాం. అక్కడి వాతావరణం, అలవాట్లు వీణ్ణి మార్చివేశాయి. మన చేయి దాటి పోయాడు వీడు. శివరావు దగ్గర సుఖాలకు, డబ్బుకు అలవాటు పడిన వీడు ఈ పేదరికంలో మన మధ్య ఉండాలంటే— అది ఆత్మసంఘర్షణకు దారి తీస్తుంది వీడి లేత హృదయం చెదిరిపోతే అది వెర్రితలలు వేసి ఎందుకూ కొరకాకుండా పోతాడు. అయితే రాజ్యం, నేను మొదట్నుంచీ కోరుకునేది నా బిడ్డల ఉజ్వల భవిష్యత్తు..." రాధాపతి గొంతు పూడుకుపోయింది.

"నాకూ అంతే అనిపిస్తోందండీ ఇక్కడే మనమధ్యే ఉండాలంటే నిజంగానే వీడి లేత మనసు చెదరిపోతుంది. తిరిగి శివరావుగారి దగ్గిరికే పంపితే— అక్కడ హాయిగా ఉండగలుగుతాడేమో? చదువు సంధ్యలు అబ్బి నా బిడ్డ వృద్ధిలోకి రావటమే నండీ కన్నతల్లిగా నేను కోరుకునేది. కాకపోతే తమ ప్రేమాభిమానాలను కేవలం డబ్బుద్వారానే చూపించి, పసివాణ్ణి పెడత్రోవ పట్టించవద్దని నేను శివరావుగారికి, సావిత్రికీ నచ్చచెబుతాను. వాళ్లు ఎలా చెబితే అలా నడుచుకుంటాడు వీడు. మనం చెయ్యలేని పని వాళ్లతోనే చేయిద్దాం. మీరు వెళ్లి వెంటనే టెలిగ్రామ్ ఇచ్చి శివరావుగార్ని, సావిత్రిని రమ్మనమనండి. జ్వరం తగ్గగానే వీణ్ణి వాళ్లతో పంపేద్దాం. భగవదనుగ్రహం ఉంటే మనకు తిరిగి మగబిడ్డే పుడతాడు. వాణ్ణయినా మన పరిస్థితులకు అనుగుణంగా పెంచుకుందాం. వాడిపై పూర్తి అధికారం నాకే ఇవ్వాలి... ఏం?"

రాజ్యాన్ని, ఆమె నిర్ణయాన్ని, ఆశలను చూసిన రాధాపతికి కళ్లనీళ్లు ఆగలేదు. "అలాగే రాజ్యం... అలాగే" అంటూ దస్తీతో కళ్ళు తుడుచుకొని, శివరావు దంపతులకు టెలిగ్రామ్ ఇవ్వటానికి పోస్టాఫీసు వైపు వెళ్లాడు వడివడిగా.

హైదరాబాద్ నోట్ బుక్

—తిరుమల రామచంద్ర

చరణ్ సింగ్ విమర్శ :

లోక్‌దళ్ నాయకుడు మాజీ ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ మార్చి 1వ తేదీన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, దేశ ప్రజలలో 27 శాతం ఉన్న వ్యవసాయ కూలీల భవితవ్యానికి సంబంధించిన ప్రస్తావనే కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో లేదని విమర్శించారు. కాంగ్రెసు ఐ ప్రభుత్వ విధానాల వల్ల రైతులు క్రమంగా కూలీలుగా మారిపోతున్నారని, పది సంవత్సరాల క్రితం దేశంలో రైతుల సంఖ్య 51 శాతం కాగా, ఇప్పుడు 43 శాతమని, వ్యవసాయ కూలీల సంఖ్య 16 శాతం నుంచి 27 శాతానికి పెరిగిందని ఆయన వివరించారు వ్యవసాయ కూలీలలో 40 శాతం హరిజనులు, 10శాతం గిరిజనులు ఉన్నారని ఆయన తెలిపారు. పట్టణాలలో మురికివాడల మెరుగుదలకు కూడ బడ్జెట్‌లో ఎలాటి సూచనా లేదని ఆయన విమర్శించారు. ఆర్థిక ప్రగతిలో భారతదేశం ప్రపంచ దేశాలలో నూట పదకొండవ స్థానంలో ఉందని, పాకిస్తాన్ శ్రీలంకవంటి చిన్న దేశాలు కూడ మనదేశంకన్నా ఆర్థికరంగంలో ముందున్నాయని ఆయన అన్నారు. ఢిల్లీలో ఇటీవల జరిగిన రైతు ప్రదర్శనంలో రైతులు తప్ప అంతా ఉన్నారని ఆయన చలోక్తి విసిరారు.

ఈరాన్ స్పష్టీకరణ :

ఈరాన్ విప్లవ మండలి అధ్యక్షుడు శ్రీ ఆయతుల్లా ఖొమైనీ పత్రికాదూతగా భారతదేశంలో పర్యటిస్తున్న ఈరాన్ విప్లవ మండలి నాయకుడు శ్రీ సంహాద్‌అలీ ఖొమైనీ ఫిబ్రవరి 14న హైదరాబాద్‌లో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, ఈరాక్ సైన్యం ఈరాన్ భూభాగంనుంచి తరలిపోయే వరకు ఈరాక్‌తో సమాధాన చర్చల ప్రసక్తే లేదన్నాడు. ఈరాక్ ఇస్లామిక్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి అమెరికాతో చేతులు కలుపుతున్నదని ఆయన అన్నారు. ఇస్లాం రాజ్యాలు ఏకం కావాలి పథకం కన్నా అగ్ర రాజ్యాలపై ఆధారపడని విబంధ దేశాల సహకారం తమకు అభిమతమని, ఇరాన్‌లో ముల్లాలకు వ్యతిరేకంగా ఎలాటి ఉద్యమమూ వచ్చే లేదని ఆయన అన్నారు.

పార్టీ ఫిరాయింపు :

రాష్ట్ర కాంగ్రెసు [యు] ప్రధాన కార్యదర్శి విధానపరిషత్తు మాజీ సభ్యుడు శ్రీ పి. రామబ్రహ్మం ఫిబ్రవరి 28న ఇందిరా కాంగ్రెసు పార్టీలో చేరారు. శ్రీ రామబ్రహ్మం అంతకు ముందు ముఖ్యమంత్రి శ్రీఅంజయ్యతోను, హోం శాఖ మంత్రి శ్రీ ప్రభాకరరెడ్డితోను, ఇతర నాయకులతోను చర్చలు జరిపారు. ఆయన ఫిబ్రవరి 28న పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, కాంగ్రెసు [యు] ప్రజోద్యమాల నిర్వహణలో ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నదని విమర్శిస్తూ, ప్రస్తుతం ఇందిరా కాంగ్రెసు మాత్రమే బలహీన వర్గాలకు పట్టుగొమ్మని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య నాయకత్వంలో రాష్ట్రంలో ఇందిరా కాంగ్రెసు పటిష్టం కాగలదన్నారు.

విజయవాడలో టి వి కేంద్రం :


రాష్ట్ర సాంస్కృతికశాఖామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి మార్చి 3వ తేదీన విధానపరిషత్‌లో శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ప్రశ్నకు సమాధానమిస్తూ, విజయవాడలో టెలివిజన్ కేంద్ర నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో అన్ని విధాల సహకరిస్తుందని అన్నారు. టెలివిజన్ కేంద్రం నిర్మించే కొండపల్లి గుట్టపైకి విద్యుచ్ఛక్తి, మంచినీరు ఉచితంగా సరఫరాచేయడం విషయమై రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు. ఈ కేంద్ర నిర్మాణం ఆరవ ప్రణాళికలో జరుగుతుందని, దీనివల్ల 35 వేల చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలోని 60 లక్షల జనాభాకు ప్రయోజనం ఉండగలదని మంత్రి తెలియజేశారు.


మలేషియా ఆహ్వానం :


మలేసియా వాణిజ్య ప్రతినిధివర్గం నాయకుని గౌరవార్థం ఫిబ్రవరి 28న ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక మండలి సమాఖ్య విందు జరిపింది. ఈ విందులో మలేసియా వాణిజ్య ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ నాథన్ ప్రసంగిస్తూ మలేసియాలో ఎగుమతి సరుకులను ఉత్పత్తి చేసే పరిశ్రమలను సంయుక్తంగా నెలకొల్పడానికి భారతీయ పరిశ్రమదారులు రావచ్చునని అన్నారు. భారతీయ పారిశ్రామికులకు తమ దేశంలో అన్ని సౌకర్యాలున్నవని, వివిధ పరిశ్రమలను నెలకొల్పవచ్చునని ఆయన అన్నారు. మలేసియా ప్రతినిధివర్గంలో ఆరుగురు సభ్యులున్నారు. నిరుడు మలేసియా ఉపప్రధాని మనదేశంలో పర్యటించి వాణిజ్య పరిశ్రమల సంబంధాల అభివృద్ధిని గురించి చర్చించారు.

ఉపశ్రుతి :

ఏమిటి సార్! ఈ స్వాములవారు మురికిగుడ్డలలో ఉన్నారు? అన్నారు ఒకరు ఒక సన్యాసి గురించి. మా సంభాషణ వింటున్న ఎం.ఎ. ఫిలాసఫీ విద్యార్థిని ఆముక్తమాల్యద మసిపాతలలో కట్టిన మాణిక్యమంటే ఇలాటివారే సార్ అన్నది. ఆ సన్యాసి కూడా ఆనందించారు ఆ చలోక్తికి.







"ఓహో, అద్భుతం!"
అందర్నీ మీరు అలా ఆకర్షించేందుకు
మదురా బట్టలు
పాలియెస్టర్ మిశ్రిత మదురా బట్టల విస్తృత శ్రేణిలోని
ప్రతి అంశం అద్భుతమైనదే. ఆ రంగులు,
ఆ ప్రింట్లు, ఆ డిజైన్లు, ఆ నాణ్యత, ఆ ధర...ఓహో!
మదురా బట్టలు


MCL- 485 TEL

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]


BONDED LEAD HB * 621 * NATARAJ * H.P.P.LTD.



తెలుపుదనం! తెలుపుదనం!
అసలైన నిజం!
107
WASHES SPOTLESSLY CLEAN
107 SPECIAL
ఎక్కువ తెల్లదనాన్నిస్తుంది!
ఎక్కువ మరగనిస్తుంది!
ఎక్కువ బట్టలను ఉతుకుతుంది!
ఎక్కువ మన్నిక నిస్తుంది!
అధిక ఉతుకులకు
107 స్పెషల్
డిటర్జంట్ బార్
107 SPECIAL
తయారుచేయువారు:
అల్ట్రామెరైన్ & పిగ్మెంట్స్ లిమిటెడ్
రాణిపేట-632 403
CRITERION UP 3744 TE



మంగళకరమైన వెన్నెల మోమును
మెరుగు పరచటానికి
ఐటెక్స్
మాట్ ఫినిష్ తిలకం
దేశమంతటా నాగరిక యువతులు కోరి ధరించేది ఐటెక్స్
తిలకం. నారీమణుల పుష్ప వదనాన్ని అద్భుత సౌందర్యాన్ని
ప్రస్ఫుటం చేసేటందుకే కమ్మలకిరణమైన 14 రంగులలో
దొరుకుతున్నవి, శాస్త్రీయ విధానంలో తయారుచేయబడు
ఐటెక్స్ తిలకం చర్మానికి ఎటువంటి హానియు కలుగజేయదు
DELUXE KUMKUM
EYETEX
SHAKE WELL
EYETEX
ఐటెక్స్
38 సంవత్సరములుగ మీ నమ్మకానికి
పాత్రమైన ఉన్నతమైన చిహ్నం
అరవింద్ లాబరేటరీస్ మద్రాసు 600 033

చక్కెర కె.జి. 3రూపాయలు!

'నారాయణ! నారాయణ అంటూ నారదుడు ''వైకుంఠం''లోకి ప్రవేశించాడు

'సూర్యోదయం, నారదోదయం ఒక్కసారే జరిగాయ్'

''ఏమిటి నారదా! ఇంత పొద్దున్నే ఐదింటికే బయల్దేరి వచ్చావ్'' అడిగాడు విష్ణువు

''ఏం చెప్పమంటారు స్వామీ? ఈ రోజు ప్రొద్దున్నే లేచానా! మాతృదేవతను ఒక కప్పు కాఫీ అడిగాను 'కాఫీయా నాయనా! చక్కెరలేక మీ నాన్నగారికే చేసివ్వలేదు వైకుంఠం వెళ్ళి నువ్వు తాగి ఈ ఫ్లాస్కులో ఒక రెండు కప్పులు తీసుకురా నాయనా' అని ఇలా పంపించింది''

''చాలా తలనొప్పిగా ఉంది! అమ్మా లక్ష్మీదేవిగారూ! స్ట్రాంగ్ కాఫీ ఒక కప్పు నా మొహానపడేసి ఈ ఫ్లాస్కులో మరో రెండుకప్పులు పోస్తే సంతోషిస్తాను'' అన్నాడు నారదుడు.

''దేవీ! విన్నావుగదా! నా భక్తుని మొర! తక్షణం ఆ సంగతి చూడు'' ఆజ్ఞ జారీచేశాడు విష్ణువు.

''నా కంతగా చెప్పాలిటండీ! అసలు నారదుడు ఇంత ప్రొద్దున్నే రావడంతోటే అనుకున్నా! కాఫీ కోసం అని మొన్ననే పార్వతీదేవి దగ్గరికెళ్ళి ఒక అరకేజీ చక్కెర అప్పడిగాను గణపతి మ్యూడ్రోజు ల్నుంచీ 'స్వీట్' చేయమని అడుగుతున్నాడట ఆవిడ అరకేజీ ఇవ్వలేను, అని ఒక గ్లాసుడు ఇచ్చింది. అదే పదివేలనుకొని తీసుకొనివచ్చా అదీ ఈ రోజుతో సరి'' నేనేం చేయగలను అన్నట్టుగా చెప్పింది లక్ష్మి

విష్ణువు నిశ్చేష్టుడయ్యాడు నారదుడికి కొద్దిగా బాధనిపించినా తనని తాను సమర్థించుకొన్నాడు. ''పాపం! ఆవిడ మాత్రం ఏం చేస్తుందీ? రోజూ తనొచ్చి తాగటం లేదూ'' అనుకొన్నాడు.

''సరేలే! కైలాసం వెళ్తాను. సాయంత్రం ఈ చక్కెర కొఱత గురించి సమావేశమేర్పాటు చేయాలి. దీనికి పరిష్కార మాలోచించాలి అందరికీ చెప్పి వస్తాను. వెళ్తున్నాను స్వామీ!'' చెప్పాడు నారదుడు

విష్ణుమూర్తికి కొద్దిగా బాధ కలిగింది.

''నారాయణా!'' అనుకుంటూ నారదుడు లేచి వెళ్ళిపోయాడు

* * *

కైలాసంలోకి ప్రవేశించాడు నారదుడు. అక్కడి సీను చూడగానే తన కాఫీ సంగతి దేవుడెరుగు గానీ ఫ్లాస్కును మాత్రం దాచిపెట్టాడు

పార్వతి తన కప్పులోనుంచి సగం కాఫీ శివుడికిచ్చింది ''ఇక లేదు స్వామీ కాఫీ!'' అంటూంది

''చేసుకోవాలంటే ఎంత కాఫీయైనా చేసుకోవచ్చు కాని దానిలోకి 'చక్కెర' లేకపోతే ఇంతే సంగతులు'' అనుకొన్నాడు — పైకి అనేశాడు కూడా నారదుడు.

''నారదుడుగారేవిటి ఇలా ప్రొద్దున్నే విచ్చేశారు? కొంపదీసి ఏదైనా తగూ తీసుకునిరాలేదు కదా'' అన్నాడు శివుడు.

''అత్యవసరమైన సందేశమొకటి తీసుకొచ్చాను. మనందరకూ చక్కెర కొఱత ఏర్పడింది అందరికీ తెల్సిన విషయమే భూలోకం నుండి దిగుమతి చేసుకొనే చక్కెరకు కూడా కరువేర్పడింది నైవేద్యంలో ఎవరూ చక్కెర పెట్టడం లేదు దీనికి పరిష్కారమార్గంగా ఈ రోజు సాయంత్రం అందరం ఒక సమావేశం ఏర్పాటు చేద్దాం. దీన్ని వైకుంఠంలో నిర్వహిద్దాం'' కేవలం అది చెప్పటానికే అన్నట్టుగా గడగడా చెప్పేశాడు నారదుడు

''మంచి ఆలోచన, దీనికి తప్పకుండా హాజరవుతాం'' అన్నాడు శివుడు.

అప్పుడే గణపతి వస్తున్నాడు

''ఉదయాన్నే ఎక్కడికో వెళ్ళి వస్తున్నారు! విఘ్నేశ్వరుడుగారు'' నారదుడి ప్రశ్న.

''అలా భూమ్మీది హోటలుకెళ్ళి ఒక్కప్పు కాఫీ తాగొస్తున్నాను. ఏమిటీ ఏంటో సమావేశమంటున్నారు?'' తిరిగి తనే ప్రశ్నించాడు

వివరించాడు నారదుడు ''మరిక సెలవు పుచ్చుకుంటా'' అంటూ అక్కడినుంచి వెళ్ళిపోయాడు నారదుడు

* * *

సమావేశం ఏర్పాటయింది లక్ష్మీనారాయణులు, పార్వతీ పరమేశ్వరులు సరస్వతీ బ్రహ్మలు తమ తమ ఆసనాలపై కూర్చొని ఉన్నారు. లక్ష్మీదేవి అందరికీ ఒక్కొక్క కప్పు ''బెల్లం కాఫీ'' తెచ్చిచ్చింది.

మధ్యలో అన్నాడు నారదుడు, ''అసలు ఈ చక్కెర కొఱతకు కారణమేమిటి?''

''ఏదయితేనేం! మొత్తానికి మన భక్తులైన భారతీయులూ, మనమూ కూడా బాధపడుతున్నాము కదా!'' వ్యక్తపరిచాడు విష్ణువు.

''అయితే అందరం కలిసి ఒక పనిజేద్దాం. మన భక్తులున్న భారతదేశానికి వెళ్ళి, అక్కడ కిలో చక్కెర ఎలా ఉందో కనుక్కొని, దేశంలో ఉన్న చక్కెరనంతా



జిల్లాలవారీగా కొనుగోలు జేసి, ఒక్కొక్క ఊర్లో ఒక్కొక్క దుకాణం స్థాపించి, ఒక్కొక్క ఊర్లో మూడ్రోజుల చొప్పున ఉండి, తక్కువ ధరకు అమ్మి, మన భక్తులను రక్షిద్దాం. నష్టం మనం భరిద్దాం'' శివుడు తన అభిప్రాయాన్ని వెలువర్చాడు.

''మంచి సలహా! ఎల్లాగూ లక్ష్మీదేవిగారు వసతో సహకరిస్తారు కాబట్టి డబ్బుకు కొదవుండదు'' గణపతి అన్నాడు.

''అవునవును; ఓ నెల్లోజుల పాటు ఇండియాలో ఉండి అన్ని వింతలూ విశేషాలు చూడటమే కాకుండా మన చక్కెరతో మంచి కాఫీ కూడా తయారుజేసుకోవచ్చు'' నారదుడు గొప్పగా అన్నాడు.

అందరికీ ఈ ఆలోచన నచ్చింది. ఒక శుభ ముహూర్తాన అందరూ భూలోకంలోని భారతదేశానికి దిగి వచ్చారు.

* * *

మొట్టమొదట అతి కరువుగా ఉన్న జిల్లా కెళ్ళి ఆ జిల్లాలో, నగరాల్లో, ఊళ్ళల్లో ఉన్న చక్కెరంతా లక్ష్మీదేవి సహకారంతో కిలో ఇరవై రూపాయల చొప్పున రహస్యంగా కొనుగోలు చేశారు.

జిల్లాలో కరక్టుగా సెంటర్లో ఒక దుకాణం అద్దెకు తీసుకొని ''త్రిలోక శర్కర నిలయం'' అన్న పేరుతో తెరిచారు. ప్రజలకాశ్చర్యం, ఆనందం ఒక్కసారే కలిగాయ్. అసలే చక్కెర దొరకట్లేదను కొంటూంటే 'చక్కెర దుకాణం' అందునా కె.జీ. మూడ్రూపాయలు. కొంతమందికి అనుమానంకూడా వచ్చింది. ''అదసలు నిజమైన చక్కెరేనా'' అని. కొనేవాళ్ళు కొనుక్కుంటుంటే, కొంతమంది జిల్లా కలెక్టరును, ఇన్‌స్పెక్టర్‌ను వెంటబెట్టుకుని దుకాణం దగ్గిరకెళ్ళారు.

కూలీలతో మోపిస్తున్న చక్కెర బస్తాలను నారదుడు దుకాణంలోకి చేర్పిస్తున్నాడు.

విష్ణువు త్రాసు దగ్గిర నిల్చున్నాడు. శివుడు సంచుల్లో నింపుతున్నాడు. గణపతి సప్లై జేస్తున్నాడు.

సరస్వతీ, లక్ష్మి, పార్వతిగార్లు వచ్చిన డబ్బును లెక్క చూస్తున్నారు. బ్రహ్మ అమ్మకం, కొనుగోలు — లెక్కలు కడ్తున్నాడు.

''చక్కెర కొనుక్కోవడానికి కలెక్టరుగారితో సహా అందరూ వచ్చినట్టున్నారే'' ముగ్గురు దేవతా తల్లులు గుసగుసలు



''రండి! రండి కె. జీ మూడ్రూపాయలు,'' విష్ణువు ఆహ్వానించాడు

''మేము కొనుక్కోవటం సంగతి తర్వాత గానీ ముందీ చక్కెర ఎక్కడిదో చెప్పండి? ఏమిటి ఇన్ని బస్తాల చక్కెరే? అసలిది ఒరిజినల్ చక్కెరేనా'' గంభీరంగా ప్రశ్నించాడు అధికారి.

'ఆదేమిటండీ అలాగంటారు? కె. జీ. 20 రూ॥ చొప్పున బ్లాక్‌లో కొని మరీ మేం అమ్ముతున్నాం.. యిది జనానికి సాయం చేయడానికే''

అందరూ విరగబడి నవ్వారు.

''గొప్ప దేశభక్తులు బయల్దేరారు.'' వ్యాఖ్యానాలు, విమర్శలు, ఎగతాళి మాటలు, నవ్వులు

పాపం! దేవతలు నిర్ఘాంతపోయారు.

''అసలీ చక్కెరను పరీక్షించాలి. అప్పటిదాకా సరుకు స్వాధీనం చేసుకొని మిమ్మల్ని అరెస్టు జేస్తున్నాము'' అన్నాడు.

చక్కెరబస్తాలన్నిటినీ పోలీసులు స్వాధీన పర్చుకున్నారు.

పాపం ఎనిమిదిమందీ అరెస్టయ్యారు. ఒక రాత్రంతా జైల్లో ఉన్నారు. చక్కెర బస్తాలు మాత్రం చేరవల్సిన చోటుకే చేరాయ్. రాజకీయ నాయకుల ఇళ్ళకే చేరాయ్, మళ్ళీ మార్కెట్‌లోకి ''దొంగ ప్రవేశం'' కోసం

* * *

తెల్లవారింది. విష్ణువు దినపత్రికల కోసం చూస్తున్నాడు దినపత్రికలొచ్చాయి

''రసాయనాలతో తయారుచేసిన ఆరోగ్య హానికరమైన చక్కెర అమ్ముతున్న దొంగ వ్యాపారస్థుల అరెస్ట్! చక్కెర బస్తాల స్వాధీనం'' అని వార్త అధికారి విడుదల చేసిన ప్రకటనగా పడ్డది.

''మెయిన్ హెడ్డింగ్'' జూసి మూడు లోకాల దేవుళ్ళూ ముక్కున వేలేసుకుని అక్కణ్ణించి తక్షణం మాయమైపోయారు.

— మిల్లరి జాన్సన్

ఎడారిలో మంచినీరు

కారాకుమ్ మధ్యాసియాలోని పెద్ద ఎడారి. సోవియట్ దేశంలోకల్లా చాలా పెద్ద ఎడారి. ప్రపంచంలో నాల్గవ పెద్ద ఎడారి. దీని విస్తీర్ణం దాదాపు 4 లక్షల చదరపు కిలోమీటర్లు అంటే ఇది బ్రిటన్, ఇటలీ, లేదా నార్వే దేశాల వైశాల్యానికంటే హెచ్చు. తుర్క్‌మెనియా రిపబ్లిక్‌లో నాల్గింట మూడువంతుల ప్రాంతాన్ని ఈ ఎడారి ఆక్రమిస్తూ వుంది.

తుర్క్‌మెనియా రిపబ్లిక్‌లో మంచినీటి కొరత విపరీతంగా వుంది. కారాకుమ్ తూర్పు అంచున ప్రవహించే అమూదర్యా నది ఒక్కటే ఈ ప్రాంతంలో చాలాకాలం వరకూ పెద్దనదిగా వుండేది. ఇక్కడి ప్రజానీకం మంచినీటికి ఆ నదిమీదనే ఆధారపడుతూ వుండేవారు. ఇప్పుడు చాలా లోతైన లెనిన్ కారాకుమ్ కాల్వ త్రవ్వబడింది. ఇది 1300 కిలోమీటర్లు పొడవుగల్గి — కాస్పియన్ సముద్రంతో అనుసంధానించబడింది.

మానవ నిర్మిత కోపెత్ దాగ్ సముద్ర నిర్మాణం నేడు పూర్తిగా వచ్చింది ఇది మధ్యాసియాలోని అతిపెద్ద రిజర్వాయర్లలో ఒకటి. ఇది 72 వేల హెక్టార్ల బీడు భూములను సాగులోకి తెస్తుంది. తుర్క్‌మెనియాలో ఇలాంటి పథకాలు యిప్పటికే 17 వున్నాయి. ఈ పథకాలు సువిశాల ప్రాంతాలను సస్యశ్యామలం చేయడానికీ, పరిశ్రమల అభివృద్ధికీ తోడ్పడినాయి.

అయితే తుర్క్‌మెనియాకు ఈ నీరు ఇంకా చాలదు. దానికిగాను తుర్క్‌మెనియా శాస్త్రవేత్తలు స్థానిక జలాలను సేకరించి, ఉపయోగించుకొనే ప్రస్తుత పద్ధతులను మెరుగుపరచడంతోపాటు, ప్లాస్టిక్ ఫిలింలపై వర్షపునీటిని సేకరించి నిల్వవుంచే శాస్త్రవిజ్ఞాన పద్ధతులను పెంపొందిస్తూ వున్నారు. విచిత్రమేమిటంటే, ఈ ప్రాంతంలో అమూదర్యా నదీ పరివాహక ప్రాంతంలో ఒక వంతు వర్షం కురిస్తే, దానికి నాలుగురెట్లు ఎక్కువగా వర్షం ఎడారిలో కురుస్తుంది.

సీరియల్

రాగబంధాతీతాలు

వేమకోటి సీతారామ శాస్త్రి

సన్నగా కూనిరాగం తీసుకుంటూ రూమ్‌లోకి ప్రవేశించింది నీరజ. సాధారణంగా గదికి తాళం వేయదు. ఇంట్లో ముగ్గురు తనతో కలిపి లలిత వాళ్ళ పెద్దమ్మ యెక్కడో వంటింట్లో రాత్రి ఫలహారంచేసి, క్రిష్ణనామ సంకీర్తన చేసుకుంటూ పడుకుంటుంది. ఆమెను కదిపితే చాలు తన కాలంలో యేం జరిగిందీ కధలుకధలుగా చెబుతుంది ఇంక లలిత ఈసురోమంటూ ఆఫీసు పనిచేసి, నీరసంగా ఇంటికివచ్చి, రెండు మెతుకులు తిని యేదైనా వారపత్రిక పట్టుకొని, లైటయినా ఆర్పకుండా గదిలో పడుకుంటుంది లేకపోతే నీరజతో బాతాఖానీ కొడుతుంది. మధ్యలోనే "నిద్రవొస్తున్నది నీరజా" అంటూ, వొళ్ళు విరుచుకుంటూ వెళ్ళిపోతుంది.

అప్పుడే లలిత నిద్రపోయిందే అనుకుంటూ లైటు వేసింది నీరజ చీకటిని చీల్చిన వెలుగుమధ్య లలిత ఎడకకుర్చీలో కూర్చునివుంది మెల్లగా టేబిల్ ఫాన్ తిరుగుతోంది

"హలో! ఇక్కడున్నావా తల్లీ! నిన్ను నిద్రాదేవి వరించిందేమో ననుకున్నాను" అంటూ హుషారుగా భుజంమీద చెయ్యి వేసింది లలిత నీరసంగా నవ్వింది. మునుపటిలా హుషారుగా లేదు లలిత రోజూ సాయంకాలం తనతో యేదో వాగ్వాదం పెట్టుకునే లలిత నిర్లిప్తతకు నీరజ ఆశ్చర్యపోయింది. లలిత కళ్ళు మంచులో తడిసిన ముద్దమందారాల్లా వున్నాయి. నుదుటిమీద ముంగురులు అస్తవ్యస్తంగా గాలికి యెగురుతున్నాయి దేని గురించో దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు కన్పించింది నీరజకు.

"యేమిటే లలితా! చీకట్లో కూర్చుని అంత తీవ్రంగ ఆలోచిస్తున్నావు?" అడిగింది నీరజ, తన కుర్చీని ఆమె ముందుకు లాగి కూర్చొని చనువుగా. వాళ్ళిద్దరి స్నేహం ఈ మధ్యకాలంలో క్షీర నీర న్యాయంలా కలిసిపోయి ఏకవచన ప్రయోగంలోకి దిగిపోయింది

"చీకటి కౌగిలిలోనే నాకు ప్రశాంతత లభిస్తుంది. ఒకవేళ నేను చచ్చిపోయినా చీకట్లోనే చచ్చిపోతానే" అంది లలిత యెటో చూస్తూ

"యూ సిల్లీ! యేమయిందే నీకివాళ? చీకటి దెయ్యం పట్టిందా! చెప్పవే సంగతేమిటో? వెలుగును యెందుకే అసహ్యించుకుంటావు? వెలుగు జీవితానికి మార్గదర్శి. నిద్రాణమైన చైతన్య హృదయంనుండి జాగృతం కావడానికి వెలుగు ఆశాకిరణం లాంటిదే. అదే జీవితాన్ని నిర్దిష్టంగా సరిదిద్దుతుందే. అది సరేగానీ నీ సంగతేమిటో చెప్పవే" అంటూ భుజాన్ని పట్టి కుదిపింది.

(గత సంచిక తరువాయి)

"వెలుగు ఆశాకిరణంలాంటిదన్నావు మిణుగురు పురుగులు గూడా మెరుస్తున్నాయి. ఆ వెలుగును చూసి సంతోషించడానికి గూడా పనికిరాదు ఆ వెలుగు మనిషికి యెలాగా వుపయోగపడదు అలాంటి వెలుగుని నిజమనుకొని భ్రమించి జీవితంలో వావు దెబ్బ తిన్న మా పద్మ జీవితం నాకు ఈ రోజ జ్ఞాపకం వచ్చి, నా హృదయాన్ని కలచివేసింది యెప్పుడూ రోజూ యేదో సమయంలో మా స్నేహానుభూతులు, అవన్నీ జ్ఞాపకం వస్తాయి" అంది లలిత ఆమె కంఠస్వరం నూతిలోనుండి వచ్చినట్లుగా వుంది

"ఎవరా పద్మ! ఎక్కడుంది ఆమె?"

"ఎక్కడుందంటే ఏం చెప్పను నా హృదయంలో వుంది. నా ఊహల్లో వుంది నా కన్నీటిలో వుంది" అంది పేలవంగా నవ్వి లలిత.

"ఆమెకేం జరిగిందో చెప్పు" అంది నీరజ ప్రాధేయపూర్వకంగ

"ఏం జరిగిందో ఇప్పుడిప్పుడే మరిచిపోవడానికి ప్రయత్నిస్తోంది. ఆమెతోబాటు నేనూ మర్చిపోతున్నాను. ఇప్పుడివన్నీ చెప్పి మళ్ళా గాయం కెలుక్కోమంటావా నీరజా" అంది.

ఆప్యాయంగా లలిత చుబుకం పైకెత్తి ఆమె కళ్ళలోకి చూసింది నీరజ.

"ఆ గాయాన్ని ఎంతకాలం నీలో దాచుకొని అగ్నిగుండాల్ని సృష్టించుకుంటావు ఎప్పుడో వొకప్పుడు ఆప్తులయిన వారివగ్గర విడమరచి చెప్పుకుంటే కొంత బాధయినా తగ్గుతుంది. నీ స్నేహితురాలిగా, నీ ఆప్తుల బాధను పంచుకోవటం, సమస్య ఏదయినా వుంటే పరిష్కార మార్గం ఆలోచించటం మంచిదే కదా. పద్మకేం జరిగిందో చెప్పు." అడిగింది మళ్ళా నీరజ.

జరిగిన కథ-2 : ఆ ఆఫీస్‌లో కొత్తగా స్టెనో కమ్ క్లర్క్‌గా జాయిన్ అవుతుంది మిస్ నీరజ. మేనేజర్ శివకుమార్ ఆమెపై ఒక ప్రత్యేకమైన అభిమానాన్ని చూపిస్తుంటాడు. అక్కడే గుమాస్తాగిరి చేస్తున్న రాంబాబు దయనీయమైన పరిస్థితిని చూసిన నీరజ అతనికి ఆర్థిక సహాయం చేస్తుంది. ఓనాడు బస్సులో పరిచయమైన లలిత ఇంట్లో ఓ రూములో వుంటుంటుంది నీరజ. నీరజను ప్రేమిస్తున్నాననీ, ఆమె బాధ్యతలను తను స్వీకరిస్తాననీ, పెళ్ళి చేసుకుందామనీ శివకుమార్ ఆమెను అడుగగా, నీరజ కొంత టైం కోరుతుంది.

కళ్ళు తుడుచుకుని ప్రారంభించింది లలిత.

* * *

పద్మ చాలా అందగత్తె. చిన్నప్పుడే తలిదండ్రులు పోవటం వల్ల, పెద్దమ్మకు పిల్లలు లేకపోవటం వల్ల, ఆమె దగ్గిరే పెరిగింది. వాళ్ళది మాధ్యమిక కుటుంబం. కో ఎడ్యుకేషన్‌లో స్కూలు ఫైనల్ పాసయ్యింది. తర్వాత పెదతండ్రి చనిపోయాడు. తోటి ఆడపిల్లలతో చదివి డాక్టరవాలన్న కోరికను, పరిస్థితులు అనుకూలించక మనస్సులో నుండి తెంపేసుకుంది. బ్రతుకుతెరువు కోసం టైపు, షార్టుహేండు నేర్చుకుంది. చిన్నతనం నుండి ఏకాగ్రత, బాధ్యత రెండు వరాలు ఆమెకు లభించాయి. అందువలననేమో ఫస్టు క్లాసులో పాసయ్యింది. తీరిక సమయాల్లో లైబ్రరీలో సాహిత్య గ్రంధాలు చదివేది. జీవితమంటే ఏమిటో సాహిత్యం ద్వారా కొంత గ్రహించగలిగింది స్టేట్‌కు ఫస్టు రావటంతో టైప్ ఇనిస్టిట్యూట్ వాళ్ళందరూ కలిసి బ్రహ్మాండమైన పార్టీ చేసుకున్నారు ఆ సాయంకాలం టైప్ ఇనిస్టిట్యూట్ మేనేజర్ కమ్ ప్రొప్రయిటర్ పద్మను గదిలోకి పిలిచాడు.

"ఇప్పుడు నీ భవిష్యత్ కార్యక్రమం ఏమిటి పద్మా?" అనడిగాడు చనువుగా అతనికి ముప్ఫై అయిదేండ్లు వుంటాయి.

"ఏం లేదు సార్ ఏదైనా వుద్యోగం చూసుకోవాలి కదా" అంది

"ఎక్కడో ఉద్యోగం ఎందుకు పద్మా! ఇందులోనే ట్యూటరుగా జాయినవు. గవర్నమెంటు స్కేలు యిస్తాను" అన్నాడు. అతను టైపిస్టు వుద్యోగం చేస్తూ, భార్య పేరుతో ఆ టైప్ ఇనిస్టిట్యూట్ బాగా అభివృద్ధి చేసాడు. వ్యాపార రహస్యాలు బాగా తెలుసు. పద్మ అందంగావుంటుంది చాకులాంటి తెలివితేటలు గలది అందర్నీ ఇట్టే ఆకర్షిస్తుంది. అందమైన అమ్మాయి దగ్గర టైపు, షార్టుహేండు నేర్చుకోవటం ఏ మగ స్టూడెంటుకు ఆసక్తి దాయకంగా వుండదు అందులోనూ ఫస్టు క్లాసులో పాసయ్యింది. ఎవరి ఆలోచనా దృక్పధం వారిది. అతను పద్మకు ఏదో సహాయం చేస్తున్నట్లుగా మాట్లాడుతున్నాడు పద్మ హృదయం ఎగిరి గంతేసింది "ఇంత కష్టపడి చదివి ప్రాక్టీసుచేసి పాసయినా వెంటనే ఎక్కడ వుద్యోగం దొరుకుతుంది. అందాక టెంపరరీగా ఇందులో వుద్యోగం చేద్దాం." అని నిశ్చయించుకుని అంగీకరించింది. అలా పద్మ ఉద్యోగంలో ప్రవేశించింది. మధ్య మధ్య పేపర్లలో ఏవో ప్రకటనలు చూసి అప్లికేషన్లు పడేసేది ఇనిస్టిట్యూట్ ప్రొప్రయిటరు ఆశించినట్లే అతనికి రెండింతలు రాబడి పెరిగింది. ఊళ్ళో కూడా మంచిపేరు పొందిన టైప్ ఇనిస్టిట్యూట్‌గా పేరు వచ్చింది. ఇంతలో ఆ వూళ్ళోనే ఒక కంపెనీకి ఇంటర్వ్యూ వచ్చింది. ఆ కంపెనీ మేనేజరుకు, స్టెనో కమ్ క్లర్కు కావాల్సి వచ్చింది. "చాలా మంచి జీతం. పైగా వున్న వూళ్ళో వుద్యోగం భగవంతుడు దయ తలిస్తే ఆ వుద్యోగం తనకే రావచ్చు. అన్ని అర్హతలు తనకే వున్నాయి!" అనుకుంది పద్మ ఆ వుద్యోగమే వస్తే, పెం


పూవులా, వికసించిన గులాబీలా జయప్రద
పూవులా మృదుత్వం చిందించే లక్స్
జయప్రద రూపం పూవులా సొగసులు విరజిమ్మే రూపం ఆ సౌందర్యం కోసం, ఆ పూవులాంటి మృదుత్వంకోసం ఆమెవాడేది లక్స్
"నా చర్మ సౌందర్యాన్ని మృదువుగా, మనోహరంగా రూపొందించేది లక్స్" అంటుంది ఆమె
R. Jaya Prada
శుద్ధమైన, సౌమ్యమైన లక్స్—
సినిమా తారలకు సౌందర్యాన్నిచ్చే సబ్బు.
LUX
PINK
హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన.

రా గ బం ధి తు లు

నాన్నగారు ఇంటిమీద చేసిన అప్పుల కొంతకాలం లోగా తీర్చివేయవచ్చు. అదీ ఆమె ఆశ. ఆ ఆశతోనే ఇంటర్వ్యూకి వెళ్లింది. ఇంకా ఫలితం తెలియలేదు.

ఆ రోజు రాత్రి ఎనిమిది గంటలయిపోయింది, స్టూడెంట్సుకు షార్టుహేండ్ నోట్సు చెప్పేసరికి. అప్పుడు వచ్చాడు ప్రొప్రయిటరు రాత్రి అతను వచ్చి లెక్కలు చూసుకుంటాడు. గదిలో వొంటరిగా పద్మ, అతను

''ఏం పద్మా! ఈ రోజు చాలా లేటయింది'' అడిగాడు, నవ్వుతూ. అలా అడగటం మామూలే అతనికి. రోజూ ఇంచుమించు అరగంట హెచ్చు తగ్గులో అలాగే యింటికి వెడుతుంది రోజూ ఉదయం ఆరు గంటలకు వచ్చి, రాత్రి ఏడు గంటలకు ఇంటికి వెళ్లేది. ఎవర్నీ కసురుకోకుండా, విసుక్కోకుండా శ్రద్ధగా చెప్పేది.

''యేం లేదు సార్! షార్టుహేండు స్టూడెంట్లకు ఈ రోజు కొంచెం యెక్కువగా డిక్టేషను చెప్పాను'' అంది పుస్తకాలు, పెన్సిలు సర్దుతూ.

''యేమిటయిందటా నీ యింటర్వ్యూ'' అడిగాడు అతను సిగరెట్టు వెలిగించుకుంటూ

తను ఇంటర్వ్యూకి వెళ్లినట్లు అతనికి పద్మ చెప్పింది.

''ఇంకా యేమీ తెలియలేదు సార్'' అంది.

''ఈ రోజుల్లో ఇంటర్వ్యూలు, ఇవన్నీ ప్రజల కన్నీళ్లు తుడవడానికి పద్మా! వాళ్ల కేండిడేటు యెవరో ముందే నిర్ణయించుకుంటారు. తర్వాత ఇంటర్వ్యూల తతంగం'' అన్నాడు. అతనివేపు చూసింది పద్మ. తెల్లటి బట్టల్లో మల్లెపూవులా వున్నాడు కాస్సేపాగి అతను ''నీకుద్యోగం వస్తే నేను మళ్లా ఇంకొకర్ని వెదుక్కోవాలి'' అన్నాడు నిట్టూరుస్తూ అతని మస్తిష్కంలో యేదో ఆలోచనల పురుగు దారుణంగా దొలుస్తోంది.

''అలాగనకండి సార్! నా యీ అభివృద్ధికి మీరు పెట్టిన భిక్షే! నేను వెళ్లిపోతే ఇంకొకరికి ఉద్యోగం ఇప్పించిన వారవుతారు. అందువలన కనీసం వొక మనిషయినా తన జీవితాన్ని కొంతవరకూ నిర్దిష్టంగా సరిదిద్దుకోవచ్చు.''

''కానీ నీలాంటి తెలివితేటలు వున్నవాళ్ళ దొరకద్దూ!''

పద్మకు ప్రొప్రయిటరు మనస్సులోని భావం అర్థం కాలేదు అకస్మాత్తుగా అతనే పద్మ దగ్గరగా వచ్చి,

''యెంతో కాలంనుండీ నీకో విషయం చెప్పా లనుకుంటున్నాను పద్మా'' అన్నాడు పద్మ ఆశ్చర్యంగా చూసింది అతని కళ్లలో మెరుపులు మెరుస్తున్నాయి

''చెప్పండి సార్'' పద్మ అమాయకంగానే అడిగింది

''పద్మ నేను . నేను నిన్ను. నిన్ను ప్రేమిస్తున్నాను'' ఆమె రెండు చేతులు పట్టుకున్నాడు పద్మ మనస్సూ, ఆలోచనా వొక్కసారి స్తంభించాయి భార్యాబిడ్డలతో వున్న పెద్దమనిషి. తనని ప్రేమిస్తున్నానని చేతులు పట్టుకునేసరికి మతిపోయింది పద్మకు వొకటి రెండుసార్లు ప్రొప్రయిటరు ఇంటికి వెళ్లింది అతని భార్య చాలా అందంగా వుంటుంది

''సారీ సర్! మిమ్మల్నా వుద్దేశ్యంతో ఎప్పుడూ చూడలేదు'' మృదువుగా చేతులు విడిపించుకుంది

''అలాగనకు పద్మా నీకు తెలియదు నా జీవితం వొకస్సరకం నా భార్యను నేను ప్రేమించటం



భాగ్యలక్ష్మి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ

ఉగాది బంపర్ డ్రా: 8-4-81
గుంటూరులో

ఉగాది బంపర్
బహుమతి: రూ. **10,00,000**

మొత్తము బహుమతుల విలువ: రూ. 20,85,000

బహుమతుల మొత్తము : 60,346

5 సిరీసులకు చేర్చి:

5	మొదటి బహుమతులు	రూ.	**1,00,000/-**	ఒక్కొక్కటి
5	రెండవ బహుమతులు	రూ.	10,000/-	ఒక్కొక్కటి
5	మూడవ బహుమతులు	రూ.	5,000/-	ఒక్కొక్కటి
30	నాల్గవ బహుమతులు	రూ.	1,000/-	ఒక్కొక్కటి
300	ఐదవ బహుమతులు	రూ.	100/-	ఒక్కొక్కటి
30,000	ఆరవ బహుమతులు	రూ.	10/-	ఒక్కొక్కటి
30,000	ఏడవ బహుమతులు	రూ.	5/-	ఒక్కొక్కటి

ప్రతి 100 టిక్కెట్లకు 2 బహుమతులు గ్యారంటీ

టికెట్ ఖరీదు రు. 2/-

త్వరపడండి!
నేడే మీ టికెట్ కొనండి

విక్రయదార్లు: ఆంధ్రప్రదేశ్
స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ లి.
5-10-174, ఫతేమైదాన్ రోడ్,
హైదరాబాదు-500 004

డైరెక్టరు, స్మాల్ సేవింగ్స్
అండ్ స్టేట్ లాటరీస్ ఆఫ్
ఆం ప్ర చే జారీచేయబడినది.

ASP/8/818/TEL

లేదు. అది నా జీవితానికి వొక నరరూప రాక్షసి దరిద్రదేవత నాకు జీవితంలో సుఖంలేదు ఎడారిలో దాహంతో పిచ్చిగా తిరుగుతున్న బాటసారిలా వున్నాను నేను నా జీవితానికి చల్లని నీడ కావాలి. నా జీవితానికో అమృతమూర్తి కావాలి. నీవు కాదనకు నీవు కాదంటే నా గుండె పగులుతుంది'' అన్నాడు తిరిగి ప్రాధేయపడుతూ.

''నీచుడా! భార్య నరరూప రాక్షసయితే బిడ్డల్ని ఎలాగ కన్నావ్? దరిద్రదేవతయితే ఆమె పేరున ఇనిస్టిట్యూట్ నడుపుతూ వేలకు వేలు డబ్బు ఎలాగ సంపాదిస్తున్నావ్? నీ దాహం నిజమైన దాహం కాదు ఇది కామ దాహం! అందమైన కన్యల జీవితాలతో చెలగాటం ఆడాలన్న దుర్దాహం గవర్నమెంటు ఉద్యోగివి రెండో పెళ్ళాన్ని ఎలా చేసుకుంటావ్?'' అని అందామనుకుంది పద్మ. కానీ సభ్యత అడ్డువచ్చింది. ఆమె మనస్సు అతని పట్ల ఏహ్యాభావంతో పొగమంచులా కప్పబడిపోయింది

''ఇంకేమాలోచించకు పద్మా! మనం దైవ సన్నిధిలో ఎవ్వరికీ తెలియకుండా భార్యాభర్తలవుదాం. తర్వాత వెంటనే ఈ ఇనిస్టిట్యూట్ నీ పేర మార్చేస్తాను దాన్ని అభివృద్ధి చేద్దాం ఇప్పుడు నాకో లకారం దాకా ఆస్తి వుంటుంది. కొంతకాలం తర్వాత నా భార్యకు విడాకులు ఇచ్చేస్తాను. నా కోర్కెను మన్నించు పద్మా.'' అని ఆమె మౌనాన్ని అంగీకారంగా తీసుకున్నాడు చొరవగా ఆమెను కౌగిలిలోకి తీసుకున్నాడు పద్మకు చైతన్యం కలిగింది. తన గుండ్రని భుజాలను కొండచిలువ లాంటి చేతులు ఆక్రమిస్తున్నాయి ముఖం దగ్గరగా సిగరెట్టు తాగిన వాసన. ఆకలితో రెండు కళ్ళు పెద్దపులి కళ్ళలా మెరుస్తున్నాయి. అతన్ని విదిలించుకుని వొక్క తోపు తోసింది అతను టేబిలుదగ్గర పడ్డాడు టేబిలు కొన తగిలి నుదురు చిట్లి కొంచెం రక్తం వచ్చింది అతను నెమ్మదిగా

రాగబంధితులు

లేచాడు. పద్మ భయంతో లేడి పిల్లలా వణికి పోతోంది. జీవితంలో ఆమెకిది కొత్త అనుభవం!

''సార్ క్షమించండి మీరు పెద్దవారు. సంఘంలో గౌరవమున్నవారు. క్షణికావేశాలకు లొంగిపోయి జీవితాన్ని చెడు చేసుకోవద్దు నా జీవితాన్ని సర్వనాశనం చెయ్యవద్దు. మీరు నాకు సోదరుని వంటివారు. నన్నొదిలేయండి'' దీనంగా చేతులు జోడించింది.

''నిన్ను జీవితంలో వొదులుకోలేను పద్మా.'' అన్నాడు గంభీరంగా, ముందుకు వస్తూ పద్మలో మొండి ధైర్యం ప్రవేశించింది


''కానీ మీ జీవితంలో నేను ప్రవేశించలేను'' అంది వెనక్కు తిరిగి వెళ్ళిపోతూ.

''ఆగు పద్మా!'' గర్జించాడు. వెనక్కు తిరిగి చూసింది. ఆ సమయంలో యేం జరిగేదో కానీ, ఇంతలో యెవరో అర్జంట్ కాగితాలు టైప్ చెయ్యాలంటూ, అర్ధాంతరంగా రావటం వల్ల ఆటంకం కలిగింది.

రాత్రల్లా పద్మకు నిద్ర పట్టలేదు. అటూ ఇటూ కదులుతూనేవుంది ''ఏమే అలా వున్నావు? వొంట్లో బాగులేదా?'' అనడిగింది, పెద్దమ్మ అర్ధరాత్రి. ఏం చెప్పలేదు పద్మ. ఆలోచనలతోనే తెల్లవారిపోయింది.

''ఏమే! ఈ రోజు ఇనిస్టిట్యూట్‌కు సెలవా?'' అడిగింది, కాఫీ త్రాగి ఇంకా స్నానం చేయకుండా అన్యమనస్కంగా కూర్చున్న పద్మను.

''శెలవు కాదు పెద్దమ్మా! నేనే వుద్యోగం మానెయ్యాలనుకుంటున్నాను. పని గంటలు ఎక్కువ, శ్రమకు తగిన జీతం లేదు'' అంది. అంతేకాని అసలు సంగతి చెప్పలేదు.



''పోనీలే తల్లీ! ఈ ఉద్యోగం కాకపోతే ఇంకొకటి. త్వరలో నిన్ను వో అయ్య చేతిలో పెడితే నాకీ బాధ్యత తీరిపోతుంది. ఆ తర్వాత 'క్రిష్ణా రామ' అనుకుంటూ శేషజీవితాన్ని గడిపేయ వచ్చు'' అంది వంటింట్లోకి వెళ్ళిపోతూ.

ఎప్పుడూ బిజీగా వుండే పద్మకు ఇంట్లో ఏమీ తోచటం లేదు శుభ్రంగా గదులు సర్దింది. ఆ తర్వాతేం చేయాలో తెలియలేదు. కొత్త పుస్తకాలు లైబ్రరీ నుండి తెచ్చుకోవాలంటే మరో గంటగ్గానీ తెరవరు ఏమీ తోచక రేడియోలో హిందీ పాటలు వింటూ కూర్చుంది. ఇంతలో గుమ్మంలో పిలుపు వినబడింది. ఎదురుగా ప్రొప్రయిటరు నవ్వుతూ నిలబడ్డాడు. పద్మను చూడగానే లోపలికి వచ్చాడు ''ఏం పద్మా! వొంట్లో బాగులేదా! ఈ రోజు ఇనిస్టిట్యూట్‌కి రావటం మానేశావ్'' ఎంతో అమాయకంగా అడిగాడు. 'మేకవన్నె పులి' అనుకుంది పద్మ మనస్సులో.

''లేదండీ! నేనీ రోజు నుండి వుద్యోగం మానేస్తున్నాను'' అంది. ప్రొప్రయిటరు గుండెల్లో రాయి పడింది ఇంక ఇనిస్టిట్యూట్ గతి మళ్ళా యధాప్రకారానికి వస్తుంది. అలనూహించని సంఘటన యిది బీదకుటుంబం కదా, వుద్యోగం మానుకోదు అనుకున్నాడు సాదా నేతచీరలో ఆమె చందనం బొమ్మలావుంది. ఈ చందనం బొమ్మ లేకపోతే స్టూడెంట్సు ఆకర్షితులు కారు. తన పని దివాలా అయిపోతుంది. ''జరిగింది మర్చిపో పద్మా! నీవు ఇప్పుడు రాకపోతే స్టూడెంట్ల పరీక్షల సంగతి మధ్యలోనే కుంటుబడిపోతుంది'' అన్నాడు

''అయినా సరే రాలేను'' అంది దృఢంగా పద్మ. అతన్ని నిలబెట్టే మాట్లాడుతోంది. అతని మీద అసహ్యభావం కలిగింది

ఎలాగయినా ఆమెను తనవేపు తిప్పుకోవాలను కున్నాడు.

''అదిగాదు పద్మా! ఈ నెలనుండి నీకు మరో ఏభై రూపాయలు జీతం యెక్కువ చేస్తున్నాను నీ మంకుపట్టు విడిచి, ఉద్యోగంలోకి రా'' అన్నాడు కొంచెం ప్రాధేయపూర్వకంగా.

కానీ పద్మ మొండికేసింది.

''క్షమించాలి. ఇంక మీతో యెక్కువ మాట్లాడలేను నాకు వేరే పనివుంది.'' వెళ్ళమన్న ధ్వని అందులో వుంది.

''సరే, మరోసారి ఆలోచించు వంద రూపాయలు ఎక్కువ యిస్తాను'' అంటూ గుమ్మం దిగి సైకిలు యెక్కి వెళ్ళిపోయాడు

నీరసంగా కుర్చీలో కూలబడిపోయింది పద్మ అతన్ని వెళ్ళిపొమనడం తప్పేమో! అనిపించింది వంద రూపాయలు యెక్కువ జీతం. పెరుగుతున్న ధరల మధ్య రుణం తీర్చడానికయినా అది వుపకరిస్తుంది. ఇప్పుడు మళ్ళా వుద్యోగం గురించి పునః ప్రయత్నం చేసుకోవాలి ఏదో కొద్దిగా ధాన్యం గింజలు వస్తాయి కాబట్టి పెద్దమ్మ వేణ్ణీళ్లకు చన్నీళ్ళుగా కాలక్షేపం చేస్తున్నది 'భవిష్యత్తులో యెలాగ' అన్న ఆలోచనలు ఆమె మస్తిష్కంలో కదలాడుతున్నాయి. త్వరగా తల




తమ పిల్లల పౌష్టిక
ఆహారం గురించి తల్లులు బాధపడుతుంటారు
అయితే సుచిత్రకు ఆ చింత లేదు...



"ఎందుకంటే, నేను మా పిల్లలకు రోజూ హార్లిక్స్
ఇస్తాను. హార్లిక్స్ ఇమ్మని డాక్టరు చెప్పినప్పటినుంచి,
ప్రతి రోజూ హార్లిక్స్ త్రాగటం మా పిల్లలకు
అలవాటు చేసాను. హార్లిక్స్ రోజంతా వారిని
ఆరోగ్యంగా చలాకీగా ఉంచుతుందని నాకు తెలుసు.


**మీ పిల్లలకు మీరు కూడా
హార్లిక్స్ ఇస్తారు. అవును కదూ?"**

Hx-6276 Tel-A



మంచి పుష్టికరమైనది

"హార్లిక్స్ ప్రధాన పుష్టిదాయక పానీయం.
పుష్టిదాయకమైన ఆహార పదార్థాలతో అద్భుతంగా
దాన్ని రూపొందించారు. హార్లిక్స్ ఏళ్ళ తరబడి
నిరంతరంగా సత్ఫలితాలను చూపిస్తోంది. నా కుటుంబ
సభ్యుల ఆరోగ్యం కాపాడేందుకూ, వారు
ఏరోజుకారోజు చురుగ్గా ఉండేందుకూ నేను హార్లిక్స్‌ను
మీకు సిఫార్సు చేస్తున్నాను."



దువ్వుకుని లైబ్రరీకి వెళ్ళింది పద్మ తనక్కావల్సిన పుస్తకాలు తెచ్చుకుని వచ్చేసరికి ఇంట్లో తన పేరున కవరు వచ్చింది ఆత్రుతగా కవరు విప్పింది. అది ఆమె 'స్టెనో కమ్ క్లర్కు' కోసం కంపెనీకి వెళ్ళిన యింటర్వ్యూ ఫలితం ఉద్యోగంలో తక్షణం జాయినవమన్న ఆర్డరు.

ఆనందంతో పెద్దమ్మను కౌగిలించుకుంది.

"ఇదేమిటే ? నా మెడ మంట గలిపేశావ్ ! ఏమిటే అంత ఆనందంగా వున్నావు" అంది పెద్దమ్మ

"నాకు ఉద్యోగం వచ్చిందే పెద్దమ్మా ! ఈ వూళ్ళోనే జీతం నాలుగొందలు" అంది

"సరేలే తల్లీ. ఏదో ఆ పరమాత్ముడు మన పాలిట వున్నాడు వెంటనే ఉద్యోగం వచ్చింది. ఇదే మీ అమ్మా, నాన్నవుంటే యెంత సంతోషించేవారో!" అంటూ కంట తడిపెట్టింది.

మర్నాడే క్రొత్త వుద్యోగంలో జాయినయింది కంపెనీలో కొన్ని గదులు ఎయిర్ కండిషన్డు చేయబడి వున్నాయి మేనేజర్ గదికూడా ఎయిర్ కండిషన్డు చేయబడి వుంది. అతని గదిలోనే తన సీటు నేల, నడిస్తే మాసిపోతుందా అన్నంత శుభ్రంగా వుంది మేనేజర్ సతీష్ యువకుడు. సృరద్రూపి. మొదటి రోజులోనే అతని సభ్యత, మృదువైన అతని సంభాషణ పద్మను ఆకర్షించింది. తను మొదట భయంతో అప్ప డిక్టేషను తీసుకున్నా, కాస్త వోర్పుతో మళ్ళా మళ్ళా డిక్టేట్ చేసేవాడు లంచవర్లో కాఫీ, టిఫిన్ తనతోబాటే తెప్పించి యిచ్చేవాడు సాయంకాలం యెక్కువ పని వుంటే కారులో లిఫ్ట్ యిచ్చేవాడు సతీష్ క్రొత్తగా ట్రెయినింగయి కంపెనీలో జాయినయినాడు. కంపెనీలో కూడా షేర్సు వున్నాయి అతని స్వంత వుత్తరాలు, బ్యాంక్ ఎకౌంట్సు, హోటల్ బిల్సు, బట్టల బిల్సు వొకటేమిటి అన్నీ పద్మకే నెమ్మది నెమ్మదిగా సంక్రమింపజేశాడు, జాయినయిన కొద్ది రోజుల్లో అయితే ఈ ఆదరణ, సభ్యత ఇవన్నీ పద్మవరకే. కంపెనీ స్టాఫ్‌కు మాత్రం పెద్దపులిలా కనిపించేవాడు వాళ్ళమీద అధికారం చెలాయించి బానిసల్లా పని చేయించేవాడు. కొత్తబాస్, అందులోనూ కంపెనీ షేర్ హోల్డరు భరించక తప్పింది కాదు

పద్మ దిగువ మధ్యమిక తరగతికి చెందిన స్త్రీ ఆ తరగతి స్త్రీలకు వ్యాపించే జబ్బు చాలా చిత్రంగా వుంటుంది అందులోనూ కన్నెపిల్లలయితే మరీను వాళ్ళ ఆలోచనలు చాలా చిత్ర విచిత్రంగా వుంటాయి. వాళ్ళు కన్న కలలు, కట్టే మేడలు అన్నీ ఊహాలోకంలోనే. వాస్తవిక దృక్పథాన్ని, వాస్తవిక జీవితాన్ని మర్చిపోతారు వాళ్ళు. దీనికి కారణాలు కొల్లలు కొల్లలుగా వున్నాయి అందులో ముఖ్యమైనవి వొకటి రెండు మాత్రం దిగువ మాధ్యమిక కుటుంబ వ్యవస్థ వెన్నెముకలో త్రాచు పాముల్లా ప్రాకుతున్నాయి. ఒకటి సాహిత్యం ఈ సాహిత్యంలో సమకాలీన సమాజ జీవిత వాస్తవికతల్ని రచయితలు, రచయిత్రులు చిత్రించటం విస్మరించి ఊహకు, కల్పనకు ప్రాధాన్యమిచ్చి సాహిత్యంలో మత్తుమందు కలుపుతున్నారు. అది చాలా చిత్రంగా

రాగబంధితులు

వుంటుంది. ఆరడుగుల పొడవు, ఆజానుబాహువు రాజకుమారుడిలా రీవి, దర్పం, ఉంగరాల జుత్తు విమానం లాంటి ఇంపాలా కారులో వెళుతూ, వర్షంలో నడుస్తున్న వొక బీదమ్మాయికి లిఫ్ట్ యివ్వడం, ఆ తర్వాత కారు వొక పాడువడ్డ దేవాలయం దగ్గర ఆగటం, అతను ఆమెను ప్రేమించటం, ఆమె హృదయం అతను, అతని హృదయం ఆమె యిచ్చి పుచ్చుకోవటం జరుగుతుంది. కన్నెల వూహల్లో తేలిపోవడానికి ఇలాంటి సంఘటనలు చాలా వచ్చేస్తున్నాయి. రెండోది సినిమాలు కథలకు కాళ్ళూ, చేతులు లేనట్లే సినిమాలకు కూడా లేకుండాపోతున్నాయి. పై సంఘటనల్లాంటివి ఎన్నో యిరికిస్తారు. అవన్నీ నిజజీవితంలో సంభవిస్తే. అసలు సంభవించవద్దూ ? ఇవన్నీ ఆలోచించరు. రోడ్డుమీద కారు వెడుతూంటే, అందులో అందమైన యువకుడు డ్రైవుచేస్తూంటే



'ప్రేమ మందిరం'లో అక్కినేని, జయప్రద

...పెండ్లి చేసుకోవాలని, అతనంతట అతను ...ప్రేమించాలని ఆశిస్తారు. అది సహజం కానీ నిజజీవితంలో అవి మనం సాధించగలమా ? అందుకోగలమా ? అన్న విషయం ఆలోచించరు.

సతీష్ పరిచయమయ్యాక పద్మ మనస్సు అదోరకంగా మారిపోయింది. ఇంట్లో జీవించిన బ్రతుక్కీ, ఆఫీసులో జీవించిన జీవితానికి యెంతో వైరుధ్యం కనిపించింది. సతీష్ తను లేకపోతే బ్రతకలేడేమో నన్నంత ధైర్యం ఆమెలోకి ప్రవేశించింది. సాధారణంగా వొంటరితనం.వొకటే రూములో ఇద్దరూ అందమైన వారే, వారిద్దరి మస్తిష్కంలో ఆలోచనలు వొకరి నుండి, ఇంకొకరికి ప్రయాణించేవి. రోజుకో చీర మార్చేది ఆమె. రోజుకో సూట్ మార్చేవాడతను

"ఈ చీర, జాకెట్టు మీకు చాలా బాగా మాచ్ అయింది" అని ప్రశంసించేవాడు. అతని పొగడ్తకి ఆమె హృదయంలో ఊహలు నెమలి పురిలా విప్పి నాట్యం చేసేవి. ఆఫీసులో కాఫీ యిస్తున్నప్పుడు ఆమె చేతులు, అతని చేతులకు తగిలి ఆమెలో విద్యుత్తు ప్రవహించేది. ఆఫీసులో పద్మమీద గుసగుసలు బయల్దేరాయి. మేనేజరు సతీష్‌మీద పడని వాళ్ళందరూ వొకట్రై గాలి కబుర్లను తయారుచేసారు. పద్మ ఇంటి పరిస్థితి విని, డబ్బు చాలకపోతే తన డబ్బులో వాడుకోమనేవాడు. కానీ పద్మ అలా యెప్పుడూ చేయలేదు. నెలకు రెండు మూడుసార్లు పద్మ ఇంటికి పళ్ళ బుట్టలు పంపించేవాడు. పద్మవాళ్ళ పెద్దమ్మకు కూడా అతనంటే సదభిప్రాయమేర్పడింది.

నెలలో ఒకసారైనా సతీష్ పద్మ వాళ్ళ ఇంటికి వచ్చి పెద్దమ్మగారిని పలుకరించి వెళుతూ వుండేవాడు

"కుర్రవాడిలో యెంత వినయం, యెంత విధేయత వున్నదే ఆస్తి, అంతస్తు, ఐశ్వర్యం, చదువు, అందం ఇవన్నీ బ్రహ్మదేవుడు అతనికి వరంగా ఇచ్చాడు. ఎవర్ని చేసుకుంటుందో ! ఆమె జీవితం మూడుపూవులు ఆరుకాయలుగా వుంటుందే పద్మా !" అనేది పెద్దమ్మ.

"ఆ అదృష్టవంతురాలవు నువ్వే. నువ్వే. " అంటూ పద్మ హృదయం ఘోషించేది, పెద్దమ్మగారి ప్రశంసతో

ఒకరోజు చాలా ఉత్సాహంగా వున్నాడు, సతీష్ ఆఫీసులో యెవ్వరిమీద కేకలు వేయటంలేదు ఏదో కొంప మునిగిందనుకున్నారు స్టాఫ్ అంతా మధ్యాహ్నం వొంటి గంటప్పుడు లంచవర్లో స్వీట్సు పద్మ చేతిలో పెడుతూ అసలు సంగతి చెప్పాడు

"మీరు కొంచెం ముందుగా చెప్పాల్సింది బర్త్‌డే ప్రెజంటేషన్ గూడా యివ్వకుండా చేశారు మెనీ హాపీ రిటర్న్సు ఆఫ్‌దిడే" అంది

"థాంక్యూ !. .కానీ మీరు బహుమతి గురించి బాధపడకండి. నేను మీ దగ్గరనుండి తీసుకోగలను." అన్నాడు నవ్వుతూ తలంటుకున్న వుంగరాల జుత్తు అటూ యిటూ చిత్రంగా వూగుతోంది పద్మ అతని మాటలకు సిగ్గుపడింది

"ఈరోజు మిమ్మల్ని వొక కోరిక కోరుదామనుకుంటున్నాను" అన్నాడు కాఫీ సిప్ చేస్తూ.పద్మ గుండె లబ్ డబ్ మంటూ కొట్టుకుంటోంది చిత్రమైన బాధ, ఆనందం రెండూ ఆమెను పెనవేసుకున్నాయి. అతనివేపు ప్రశ్నార్థకంగా చూసింది.


"ఈరోజు ఫస్ట్‌షో సినిమా ప్రోగ్రాం. తరువాత మాయింట్లో భోజనం. ఈ చిన్నకోరికను మన్నించడానికి మీకు అభ్యంతరం లేదనుకుంటాను."


పద్మ వొకొక్కప్పుడు రాత్రి ఇంటికి వెళ్ళేటప్పటికి రాత్రి ఎనిమిదిగంటలవుతుండేది. బహుశా సినిమా, భోజనం యివన్నీ అయితే మరో గంటన్నర. "పెద్దమ్మతో చెప్పకపోయినా ఫర్వాలేదు యేమనుకోదు" అనుకుంటూనే అంగీకరించింది.

(ఇంకా వుంది)


ప్రకృతి కానుక ప్రతి ఒక్క
కోమల,యవ్వన ఛాయ
సర్వాంగాలకి
పోర్చుగీస్‌లో వేప పేరు మార్గోసా. వివిధ రూపాల్లో వేప దేహానికి, చర్మానికి చేసే విశేషమై మేలుకు తిరుగులేదు. అందుకనే తరతరాలుగా వేప అన్న అంత ఆదరణ.
మార్గో సబ్బు ఒక్కటిలోనే అధిక భాగం వేపనూ వుంది. శుద్ధమైన, సహజసిద్ధమైన మార్గో సబ్బు శరీరాన్ని పరిశుభ్రంగా నుంచి అంగాలన్నిటి చర్మాన్ని సంరక్షిస్తుంది.
ప్రకృతికి తరలండి. మార్గోతో స్నానం చెయ్యండి. మీరు ప్రతిసారి స్నానం చేసేక మీ శరీరమంతా పరిశుభ్రంగా, తాజాగా, మెరుస్తూ వుంటుంది.
శరీరమంతా పరిశుభ్రం
తల్లిలా చేసే సంరక్షణ
Margo
HERBAL TOILET SOAP
Margo
మార్గో–స్వచ్ఛమైన వేప




మున్నూట అరవై అయిదు రోజులు
మీరు మెచ్చే విమల్ వర్‌స్టెడ్ సూటింగ్స్‌లో ఇప్పుడు
అంతర్జాతీయ శ్రేణికి చెందిన పది రకాల
సూటింగ్స్ లభిస్తున్నాయి.
ట్రాపికూల్ · సూపర్ ట్రాపికూల్ · ఆల్‌టైమ్స్
ఆల్‌టైమ్స్ ప్రీమియమ్ · పాలివూల్ · పాలికూల్
లార్డ్‌వెస్ట్ · డూల్‌డన్ · కొరడ్యుయెట్
ఎక్స్‌క్లూజివ్ సూట్ లెంగ్త్స్
ఈ
వేసవి కోసం
500కు పైగా
సరిక్రొత్త డిజై
రంగులలో.
VIMAL ®
A RELIANCE PRODUCT
అద్వితీయ విమల్



రాణీవాసుల రంగమ్మలో తండ్రీ తనయులు

సుకుమార్ (చిరంజీవి) సిగరెట్టు కాలుస్తూ మేడ మెట్లు దిగి వస్తున్నవాడల్లా హాల్లో కూర్చొని ఉన్న తండ్రి రాజశేఖరం (జగ్గయ్య)ను చూడగానే సిగరెట్‌ను ఆష్‌ట్రేలో పడేసి, ఆర్పేశాడు. అది రాజశేఖరం గమనించకపోలేదు.

మళ్లిస్తున్నానని కాదు; ప్రోత్సహిస్తున్నానని కాదు- నీలో ఉన్న రహస్యాన్ని దాచుకోకుండా నాతో బాహాటంగా చెప్పేస్తావనే."

"ఆల్ రైట్! అలాగే ... వస్తా, డాడీ!"

సుకుమార్ అలా వెళ్ళగానే కాఫీ కప్పుతో వచ్చిన నౌకరు "అయిగారూ, అమ్మాయిగార్ని సంధి నారం చేస్తున్నారు," అన్నాడు.

"సిగరెట్టు కాల్చింవావనేనా? రామయ్యా,

ప్రేమనాటకంలో బూటకం ప్రేమ!

సునీత (సంగీత) గదిలోకి రాగానే ఆమె చెంప ఛెళ్ళుమనిపించాడు కుమార్ (మురళీమోహన్) "యూ చీట్! ఇన్నాళ్ళకి నీ పాపం పండి, నీ నీచత్వం బయటపడింది. ఐశ్వర్యంలో పుట్టావ్. యూనివర్శిటీలో చదివావ్. అందాల పోటీలో గెలిచావ్. నాకు అర్ధాంగివయ్యావ్. రేపో మాపో తల్లివి కూడా కాబోతున్నా-నీ వెనక ఇంత నీచత్వం ఉందని, నువ్వింత నికృష్టురాలివని ఇప్పుడు పోలీసులు చెప్పిందాకా తెలుసుకోలేకపోయాను."

"నేను రమేష్‌ని మనస్ఫూర్తిగా ప్రేమించాను. పెళ్ళి చేసుకోవాలని కోరుకున్నాను. కాని, రమేష్ తండ్రి ఎవర్నో హత్య చేసి జైలుకు వెళ్ళాడన్న కారణంగా మాడాడీ అతనికిచ్చి పెళ్ళి చెయ్యనన్నాడు. కేవలం మాడాడీ సంతృప్తి కోసం ఈ పెళ్ళికి ఒప్పుకున్నాను తప్ప — మీ మీద మోజుపడి కాదు," అంది సునీత ఆవేశంతో.

"నీ నీతిమాలిన ప్రేమకంటే నా పరువు ప్రతిష్ఠలు చాలా విలువైనవి."

"మీకంటూ వేరే పరువు ప్రతిష్ఠ ఉన్నాయా? మీరనుకుంటున్న పరువు ప్రతిష్ఠలు నావి. మీరు తినేతిండి నాది. కట్టేబట్ట నాది. ఇవ్వాళ మీరదిగా భావించే ప్రతి వస్తువూ నాది—నాది—నాది. మీ అదృష్టంకొద్దీ, నా దురదృష్టంకొద్దీ ఈ ఇంటికి అల్లుడైపోయి, ఆస్తిమీద అధికారం చెలాయిస్తున్నది చాలు. నా సొంత విషయాల్లో జోక్యం కల్పించుకునే హక్కు మీకు లేదు. ఆఖరుసారిగా చెప్తున్నాను. నా ఆస్తికి ఆశపడి మీరు నన్ను పెళ్ళి చేసుకున్నా—మీ అధికారానికి జడిసి నేను రమేష్‌ని వదులుకోలేను," అంటూ సునీత నౌకర్ని పిలిచి, "రామయ్యా, ఈ గదిలోఉన్న నా సామాన్లన్నీ పక్కగదిలోకి మార్చు. ఇవాళ్టినుంచి నేను అక్కడే ఉంటాను," అంటూ విసురుగా వెళ్ళిపోయింది.

కుమార్ లేచి, బ్రాందీ సీసా అందుకున్నాడు.



"గుడ్ మార్నింగ్, డాడీ!"

"వెరీ గుడ్ మార్నింగ్."



"క్లబ్‌కు వెళ్తాన్నాను, డాడీ!"

"ఇంటర్‌వ్యూ సంగతి నేను చూసుకుంటాను."

"ఏం చూసుకుంటారు? ఏ అప్పలమ్మనో, ఏ అమ్మణమ్మనో సెలెక్ట్ చేస్తారు. అలా చేస్తే, నేనొప్పుకోను. వలాకీగాను, చురుగ్గాను, మంచి స్టైలిష్‌గాను — రుసరుసలాడకుండా, ఎప్పుడూ చిరునవ్వులు చిలికించేదిగాను ఉండాలి. ఏమంటారు?"

"అలాగే," అని రాజశేఖరం నవ్వుతూ, సిగరెట్ ఇవ్వబోయాడు. సుకుమార్ నిర్ఘాంత పోయాడు "డాడీ!" అంటూ. "తీసుకో, బాబూ, ఫరవాలేదు తీసుకో!" అంటూ రాజశేఖరం బలవంతం చేశాడు. ఇద్దరూ సిగరెట్లు వెలిగించారు.

"సుకుమార్, నీకో సంగతి తెలుసా? పదహారేళ్ళు దాటిన తర్వాత కొడుకు కొడుకు కాడు; తండ్రి తండ్రి కాడు. ఇద్దరూ స్నేహితులు. నీ స్నేహితుడిగా, హితుడిగా చెబుతున్నాను. నువ్వు మంచనుకునే ప్రతి విషయంలోనూ తండ్రి ముందు భయపడేకంటే — నిర్భయంగా వర్తించడంలోనే న్యాయం ఉంది. ఇప్పుడు నీ చేత సిగరెట్టు కాల్పిస్తున్నానంటే — కారణం — నిన్ను నువ్వు కన్నవాళ్ళే నీకు నీడికి మూడేళ్ళు నిండకుండానే సుభద్ర నాకప్పగించి కన్నుమూసింది. అప్పట్నుంచీ కళ్ళల్లో పెట్టుకొని పెంచుతున్నాను," అంటూ ఆష్‌ట్రే దగ్గరికి వెళ్ళి, "ఇదుగో సిగరెట్టు ముక్క చూశావా? నన్ను చూసి భయపడి పారేశాడు... చిన్నప్పుడు నేను మా నాన్నను చూసి అలాగే చేసేవాణ్ణి. పారేసినందుకు నా మనసు బాధపడేది. ఆఫ్టరాల్ — చిన్న సిగరెట్టుకే అంత బాధపడితే — పెట్టింత కొడుకు నాకు దూరమైతే ఇంకెంత బాధపడాలో తెలుసా? అలా జరక్కూడదనే నయానా భయానా నాణ్ణి చక్కదిద్దడానికి ప్రయత్నిస్తున్నాను," అని రాజశేఖరం నవ్వు చెప్పాడు.

టి. ఎల్. వి. ప్రసాద్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తాతినేని ప్రకాశరావు నిర్మించిన అనిల్ ప్రొడక్షన్స్ "రాణీకాసుల రంగమ్మ"లో శ్రీదేవి, నూతన్‌ప్రసాద్, రావుగోపాలరావు, పారతి, అల్లు రామలింగయ్య, జయమాలిని, కృష్ణవేణి ఇతర పాత్రధారులు.

విజయలక్ష్మి ఆర్ట్ కంబైన్స్


కట్టా సుబ్బారావు వద్ద శిష్యరికం చేసిన అంగాని ఆంజనేయులు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో యాజలి 'సర్పంచ్' దామర్ల వెంకట్రావు సమర్పించే చిత్రంలో శ్రీధర్, శారద, సుమ్మడి, జయమాలిని ముఖ్యులు వారుంటారు. సి. నారాయణరెడ్డి, జాలాది గీతాలకు ఎస్. రాజేశ్వరరావు సంగీత దర్శకుడు. ఫిబ్రవరి 26న తొలి గీతం ధ్వనిముద్రిక చేయబడింది. మధు ఛాయాగ్రాహకుడు. ఏప్రిల్, మే నెలల్లో యాజలి, మంతెనవారి పాలెం, బొద్దం గ్రామాలలో చిత్రీకరణ జరుగుతుందని, నిర్వహణ బాధ్యతలు వహించే దాసరి కృష్ణమూర్తి తెలియజేశారు. ముప్పావరపు యాదవ్, మారిశెట్టి చంద్రబాబు నిర్మాతలు.

వేను—వహా ఆవిడ

"సంపూర్ణ హాస్య భరిత చిత్రం", అన్నారు ఆ చిత్రాన్ని నిర్మించే ఎం. ఎస్. ఆర్. మోహన రావు. ఈయన లోగడ "కొంటె మొగుడు—పెంకి పెళ్ళాం, పెళ్ళిగోల" చిత్రాలు నిర్మించారు. ఇప్పుడు దాసరి నారాయణరావు స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శక పర్యవేక్షణలో రేలంగి నరసింహారావు దర్శకత్వం వెలువడే కొత్త చిత్రంలో చంద్రమోహన్, ప్రభ, గిరిబాబు, కె. విజయ, [illegible] ఉంటారు. సార్థసారథి [illegible] మాటల రచయిత. [illegible] సంగీత దర్శకుడు. కోటేశ్వరరావు ఛాయాగ్రాహకుడు.

కట్టా సుబ్బారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో శంకరయ్య, నందకుమార్, బాలనాగయ్య, స్వామి నిర్మించే సుషమా ఆర్ట్ క్రియేషన్స్ "ప్రేమ నాటకం"లో శారద, నూతన్‌ప్రసాద్, శరత్‌బాబు, నాగభూషణం, రాళ్ళపల్లి, రమణమూర్తి, పి. ఎల్. నారాయణ, రాజ్యలక్ష్మి, గిరిజ ఇతర పాత్రధారులు. కాశీవిశ్వనాథ్, సత్యం, రంగా, కొండపనేని రామలింగేశ్వరరావు, వెంకట్రామన్, ఎస్. వి. రాజకుమార్ రవీంద్రగోపాల్, జగన్నాథరావు తెరవెనుక కృషి చేస్తున్నారు. నిర్వహణ : అమర్‌నాథ్.





"సింహాసనం"లో నరసింహరాజు, స్వప్న

చిత్ర విచిత్రాలు

★ "షాన్"లో విలన్ పాత్రధారి కుల్‌భూషణ్ ఖర్బందా సినిమా రంగంలోనికి రాకముందు చిన్న చిన్న ఉద్యోగాలు చేశాడు. ఒక హోటల్లో కప్పులు, ప్లేట్లు, టేబుల్స్ శుభ్రం చేసేవాడుగా ఉద్యోగం చేసి, తరువాత హోటల్స్ వెయిటర్ అయ్యాడు.

★ మాధవి పొద్దార్ అనే మహిళ గుజరాతీ భాషలో తొలి మహిళా దర్శకురాలు. ఆమె "ఘర్ నో దీవో" అనే గుజరాతీ చిత్రాన్ని తీసింది. దర్శకత్వం వహించి హీరోయిన్‌గా నటించడమే కాకుండా కొన్ని పాటలు రాసి, భర్తతో కలిసి సంగీత దర్శకత్వమూ వహించి, తానే పాడింది కూడా. ఆ చిత్రం పూర్తవదనుకున్నారు కొందరు. పూర్తయినా విడుదలవదేమో అనుకున్నారు మరికొందరు. విడుదలైనా ఎవరు చూస్తారని పరిహసించారు కొందరు. చివరికి ఆ చిత్రం విడుదలై, అసామాన్యమైన వసూళ్ళతో అందర్నీ ఆశ్చర్యంలో ముంచేసింది. అది అహమ్మదాబాద్‌లో 15 వారాలైనా ఆడుతుందని కబురు.

★ "నాకోసం ఛాంధన్" చిత్రకథను రచయిత రాసినట్టు పాటల పుస్తకంలో ఉంది. టైటిల్స్‌లో విజయ్ ఆనంద్ పేరుంది. స్క్రీన్‌ప్లేను ఇద్దరూ రాసినట్టు టైటిల్స్‌లో ఉంటే, పాటల పుస్తకంలో విజయ్ ఆనంద్ పేరు మాత్రమే ఉంది.

★ "దోస్తానా" చిత్రంలో నిందితుని ఏయిర్‌పోర్ట్‌లో తానే నిర్దోషిగా ప్రత్యేకమైన లాయర్ వాదించడం న్యాయవాద వృత్తిని కించపరిచే రీతిలో ఉందని అభ్యంతరం చెప్తూ ఢిల్లీలోని ఒక అడ్వకేట్ కేసు పెట్టాడు.

★ రామనాథపురం జిల్లా అయ్యర్కోట్టై గ్రామంలో ఓ సంగీత దర్శకుని పేరున ఓ టీ కొట్టు ఉంది. అది "రమణ్ ఇళయరాజా టీ స్టాల్".

★ "ఆ చందనగారి రోజున వెండి తెరమీద ఒక అపూర్వమైన దేవుణ్ణి చూసి తరించండి" అంటూ "సోమ్య దనాన్" చిత్ర ప్రకటన ఈ మధ్య ఒక మరాఠీ దినపత్రికలో వెలువడింది.

★ లోగడ బొంబాయి తాజ్ హోటల్లో హేర్ డ్రెస్సర్‌గా ఉన్న హకీం కైరాన్వి (వయసు 38) వద్ద అమితాబ్‌బచ్చన్, వినోద్‌ఖన్నా, సునీల్‌దత్, సంజయ్‌ఖాన్, శతృఘ్నసిన్హా, స్వర్గీయ ఉత్తమ్‌కుమార్‌లు క్రాఫ్ చేయించుకునేవారట. ఉత్తమ్‌కుమార్ అస్తమించాక అతని చిత్రాల్లో పూర్తికాని భాగాలను అతన్నే పోలిన ఈ హేర్ డ్రెస్సర్‌తో షూట్ చేశారు. ఇప్పుడీ హేర్ డ్రెస్సర్ నటుడుగా బిజీ అయిపోయాడు. ఒక చిత్రంలో షర్మిలాటాగూర్ సరసన నటిస్తున్నాడు. మన్‌మోహన్ దేశాయ్ నిర్మించే "దేశ్‌ప్రేమీ"లో అమితాబ్‌బచ్చన్, శతృఘ్నసిన్హాలతోపాటు నటిస్తున్నాడు.

"విశ్వరూపం"లో ఒక సన్నివేశం





'దీపారాధన'లో ఒక దృశ్యం

సినిమా


పాలు – నీళ్ళు


"పాలూ నీళ్ళలా కలిసిపోతే, సంసారాలు సాఫీగా సాగిపోతాయి. పరస్పరం అర్థం చేసుకోకపోయినా, పరిస్థితులవల్ల అవగాహన లేకపోయినా - ఆ సంసారం చుక్కాని లేని నావలా అయిపోతుంది. అటువంటి సందర్భాలలో వారి బిడ్డ గతి? తల్లి దగ్గరా, తండ్రి దగ్గరా? ఎవరిదగ్గర ఉండడం? ఇలాంటి సామాన్య కుటుంబంలోని పలు సమస్యలకు పరిష్కారమార్గం చూపే చిత్రం," అన్నారు దాసరి నారాయణరావు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో శ్రీమతి లీలా రామకోటేశ్వరరావు సమర్పించే తెలుగు చిత్ర ఇంటర్నేషనల్‌వారి "పాలు - నీళ్ళు" చిత్రంలో మోహన్‌బాబు, జయప్రద, సూర్యకాంతం, చలం, రావి కొండలరావు, రమాప్రభ, నిర్మల, కబీర్‌దాస్, అశోక్ కుమార్, సరోజ ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు. వేటూరి గీతాలు, సత్యం సంగీతం, కె. ఎస్. మణి ఛాయ, కృష్ణంరాజు కూర్పు, శ్రీనివాసరాజు శిల్పం, ఎస్. హరిశ్చంద్రరావు సహ దర్శకత్వంలో కె. వి. రమణరావు నిర్మాణ సారథి. "ఇక నాలుగు పాటలు మిగిలివున్నాయి. వాటిని ఊటీలో మార్చిలో షూట్ చేస్తాం," అన్నారు నిర్మాత రామినేని సాంబశివరావు.

దాసరి రచన, దుర్గా దర్శకత్వంలో సునీల్ చౌదరి సమర్పించే చిత్రం

"పంచవర్ణ కిళి" అనే విజయవంతమైన తమిళ చిత్ర కథకు దాసరి నారాయణరావు చేర్పులు మార్పులతో పకడ్బందీ అయిన స్క్రీన్‌ప్లే తయారు చేసి, సంభాషణలు రాశారు. మురళీమోహన్, సరిత, ప్రభాకరరెడ్డి, హాస్య పాత్రలో నరసింహరాజు రెండు విభిన్న పాత్రల్లో మోహన్‌బాబు నటిస్తారు. సత్యం సంగీత దర్శకుడు. శ్రీనాథ్ నిర్మాత. "మార్చి 12 నుంచి షూటింగ్ ప్రారంభం," అన్నారు సునీల్ చౌదరి. ఈయన లోగడ "బలిపీఠం, బంగారక్క" చిత్రాలు నిర్మించారు.

'ప్రణయగీతం'లో ఒక దృశ్యం





'త్యాగయ్య'లో నాగయ్య

హీరో మోహన్‌బాబు

"పాలు నీళ్ళు, శ్రీకాంత్, డిటెక్టివ్ యుగంధర్" వగైరా పదికొండు చిత్రాలలో మోహన్‌బాబు హీరో. "ఆ పదవంతా మా గురువుగారు పూజ్యులు దాసరి నారాయణరావుగారిది. లేకపోతే—ఏదో ఇమేజ్ సృష్టించుకొని, ఆ ఇమేజ్ పరిధిలోని పాత్రలకే పరిమితమైపోయి ఉండే వాడ్నేమో!" అంటారు మోహన్‌బాబు. ప్రతిభఉన్న కళాకారుడికి ఏ పాత్రయినా కొట్టినపిండి. "స్వర్గం-నరకం, భలేదొంగలు, శివరంజని, రంగూన్ రౌడి, కల్యాణి, బుచ్చిబాబు, సుజాత, ప్రేమాభిషేకం" వగైరా చిత్రాలలో విలన్, కామెడీ, సాఫ్ట్ వగైరా అన్నిరకాల పాత్రలూ పోషించారు మోహన్‌బాబు. ఆయన్ని "కేటుగాడు" చిత్రంలో దాసరి హీరోగా వేసిన విషయం అందరికీ తెలిసిందే. ఆయన్ని దాసరి "సర్దార్జీ!" అని ముద్దుగా పిలుస్తుంటారు.

సినిమా

ఇల్లే స్వర్గంలో మాజీ మొగుడు!

గెస్ట్‌హౌస్ ... "కమిన్" పిలుపుకు లోపలికి వెళ్ళింది రజని (మాధవి). లాయర్‌గా వచ్చిన రాము (చంద్రమోహన్)ని చూసి విస్తుపోయింది. రాము కూడా చకితుడయ్యాడు. తనను లోగడ 'చదువులేని పల్లెటూరి రైతు' అని ఆమె ఆడిపోసుకున్న విషయం గుర్తొచ్చి, అదే విధంగా ఆమెను మాటలతో గాయపరచాలనుకున్న రాము అధికారయుతంగా "యెస్!" అన్నాడు.

రజని చేతనున్న ఫైల్‌ను టేబుల్‌మీద పెట్టి, "హరిప్రసాద్ టుబాకో కంపెనీ నుంచి వచ్చాను," అంది.

"మీరా కంపెనీ లాయరా?"

"కాదు; స్టెనో ..."

"ఓ ... ఒన్లీ స్టెనో! సారీ ... మీ గురించి చాలా అనుకున్నాను. ఆఫ్టరాల్ ... స్టెనో!"

వ్యంగ్యం అర్థం చేసుకున్న రజని ఉక్రోషంతో "జెనరల్ మేనేజర్ పి. ఎ.ని," అంది.

అప్పుడే గుర్తు తెచ్చుకున్నట్టుగా "మీ పేరు రజని కదూ?" అన్నాడు రాము.

షాక్ తిన్న రజని "ఔను," అంది.

"తెలుసు. నన్ను మీరు మరిచిపోయుంటారు. నా పేరు రాము. ఒకప్పుడు చదువురాని మొద్దును. మీ మాజీ భర్తను. నా కొత్త భార్య దగ్గరే పెట్టుబడిగా చదివి లాయర్ని అయ్యాను. ఇప్పుడీ ఇన్సూరెన్స్ కంపెనీకి లీగల్ లాయర్ని ... మీ గోడౌన్‌లో అగ్నిప్రమాదం అనుకోకుండా జరిగిందా—అనుకొని జరిగిందా?" ఫైల్లోకి చూస్తూ నిర్లక్ష్యంగా అడిగాడు రాము.

"వాట్ డు యు మీన్?"

పెన్సిల్‌తో మార్క్ చేశాక ఫైలును రజని మీదికి విసిరేస్తూ, "చూడు. ఏం క్రైమ్ చేశావో చూడు. జీవితంలో చేసిన తప్పుని ఎలాగూ దిద్దుకోలేం. కాగితం మీదేగా? మళ్ళీ మళ్ళీ కరెక్ట్ చేసుకోవచ్చు. వెయ్!" అంటూ లేచి, రాము పక్క గదిలోకి వెళ్ళిపోయాడు.

రజనికి ముఖంమీద నిప్పులుచల్లినట్లయింది.

నటరాజ్ ఆర్ట్ క్రియేషన్స్ "ఇల్లే స్వర్గం" మార్చి విడుదల. చంద్రమోహన్, మాధవి, రోజారమణి, మమత, నాగభూషణం, అల్లు రామలింగయ్య, పద్మనాభం, సాక్షి రంగారావు, పొట్టిప్రసాద్, ముక్కామల, రవికాంత్, దాసం గోపాల్, అనిత, ఛాయాదేవి, నిర్మల, పుష్పకుమారి పాల్గొన్నారు. బొల్లిముంత శివరామకృష్ణ, రమేష్‌నాయుడు, బాబూరావు, రంగారావు, వీరప్ప, శీను, అశోక్‌కుమార్, అడుసుమిల్లి వెంకటేశ్వరరావు ప్రభృత సాంకేతిక బృందంతో గారి సత్యనారాయణమూర్తి, బి.ఎ.(లిట్) దర్శకత్వంలో డాక్టర్ చీకటి ఆంజనేయులు, దాసరి గోపాలకృష్ణ, కంభంగి అప్పారావు నిర్మాతలు. ★

'ఘరానా గంగులు'లో శోభన్‌బాబు, స్మిత





పునరావృతం

గుంటూరు రమాదేవి

ప్రొసుమవ్ ఉత్తరం అందిస్తూ ఉండగానే అర్థం కాని దిగులేదో పేరుకుపోయింది జానకి మనసులో.

విప్పి చదివిన తర్వాత ఓ విధమైన అయోమయ స్థితిలో పడిపోయింది. సరిగా అవగాహన చేసుకోడాని కన్నట్టు ఇంకోసారి చదివింది. అవే అక్షరాలు. అవే భావాలను వెల్లడి చేస్తున్నాయి. ఉత్తరం కొడుకు వాసు పేర ఉంది కాకినాడలో ఉన్న మరిది రాశాడు.

''వాసూ! నిన్ను కలెక్టర్‌గా ప్రమోట్ చేశారని విన్నాను చాలా సంతోషం కళ్లముందు పెరిగిన వాడివి ఇంత వృద్ధిలోకి వచ్చావంటే నాకంటే ఆనందించేవారెవరుంటారు! అసలు విషయం. మన శేషు జిల్లా పరిషత్‌లో ఉద్యోగానికి అప్లికేషన్ పెట్టాడు. నీకు రాయడం ఎందుకైనా మంచిదని పించింది నీ తమ్ముడి సంగతి నువ్వు పట్టించు కోకుండా ఉంటావని అపనమ్మకం లేదనుకో. నువ్వో వదినా ఒకసారి ఈ వూరు తప్పక రండి మీ అమ్మకి నా నమస్కారాలు చెప్పు. వీలుంటే నిన్ను స్వయంగా కలవడానికి ప్రయత్నిస్తాను. బహుశ అంత అవసరం రానివ్వవులే నువ్వు. ఉంటా మరి — సుందరం''

ఎలాగో అక్షరాలన్నీ కూడబలుక్కుని చదివింది. ఇదంతా సుందరం రాశాడంటే నమ్మలేనంత ఆశ్చర్యంగా ఉంది. కాదూ! ఆలోచనలు గతంలోకి పరుగుతియ్యబోతూ ఉంటే కళ్లెం పట్టుకుని ఆపుజేసింది.

''భోజనానికి లేవండత్తయ్యా. టైము పన్నెండు దాటింది.'' కోడలి గొంతులో వ్యక్తమయ్యే ఆ అధికారానికీ, వాత్సల్యానికీ ఎప్పుడూ తత్తర పడుతూనే ఉంటుంది జానకి

చటుక్కున ఉత్తరం మడిచిపెడుతూ ''వస్తున్నాను పదమ్మా'' అని లోపలికి నడిచింది

అన్నం తింటున్నంతసేపూ పరధ్యానంగానే ఉంది. గదిలో తెల్లని పక్క, టీపాయ్‌మీద వక్కపొడి భరిణె అప్పటికే అమర్చింది కోడలు దక్షిణం వైపున బార్లా తెరిచి ఉన్న తలుపుల్ని దాటుకుని చల్లటిగాలి లోపలికి విసిరికొడుతున్నా ఆ వేళ మామూలుగా నిద్రపట్టలేదు. ఎలా పడుతుంది, ఆ జ్ఞాపకాలే కళ్లలో కదులుతుంటే.

ఓ క్షణం మంగళసూత్రం లేక బోసిగా ఉన్న మెడ తడుముకుంది. కళ్లలో నీళ్లు చిమ్మాయి.

కొన్నేళ్ల క్రితం ఆ ఇంట్లో కాపురానికి అడుగుపెడుతూ ఆ ఇల్లు తన ఇల్లే ఆ మనుషులు తనవాళ్లే అనే భావన ఏర్పరచుకుంది పదిహేనేళ్ల వయసులో జానకి. ఆడదక్షతలేని కొరత ఆ ఇంట్లో కొట్టొచ్చినట్టు కనిపించింది. నాలుగేళ్ల మరిది సుందరం 'వదినా' అంటూ తన కొంగుపట్టుకునే తిరిగేవాడు. ఆ పసివాడి బాధ్యత సంతోషంగా స్వీకరించింది వేళకి అన్నీ అమర్చుతూ శ్రద్ధగా బడికి పంపుతూ సుందరాన్ని పెంచడంలో ఎంతో మానసికానందం పొందేది.

నిజానికి శివరావుకు ఉన్నది అయిదెకరాల మెట్ట వర్షాధార పొలాలు కావడంతో ఒక్కోసారి పంట ఆశించినంతగా చేతికి వచ్చేదికాదు అయినా ఎప్పుడూ అధైర్యపడలేదు అతడు భూదేవి అండ అతనికి కొండంత విశ్వాసాన్ని ఇచ్చేది. సుందరం స్కూల్ ఫైనల్ పరీక్షలో జిల్లాలోనే మొదటివాడుగా ఉత్తీర్ణుడైనప్పుడు సంతోషంతో ఉప్పొంగిపోయాడు ఎరువులు కొనడానికి బ్యాంకులో తీసుకున్న డబ్బును సుందరం కాలేజీ ఫీజులకు కేటాయించదలచుకున్నాడు. జానకి కూడా ఆ మాటను బలపర్చింది

కానీ సుందరం ముఖంలో ఉత్సాహం లేదు.

''పెద్దన్నయ్యా! ఇంతవరకు చదివిందిచాలు ఎక్కడైనా చిన్న ఉద్యోగం చూసుకుని నీకు సాయపడాలని ఉంది'' అనేశాడు.

శివరావు ముందు నిర్ఘాంతపడినా నవ్వాడు.

''నిండా పదహారేళ్లయినా లేవు నీకు. ఏం ఉద్యోగం చేయగలవురా అబ్బి! నేను బ్రతికి ఉండగా అప్పుడే నీకు ఒకరి చేతికింద నౌకరీ కుదుర్చుకునే ఖర్మ ముంది. చక్కగా చదువుకో'' అని ప్రోత్సహించాడు.

''అవునయ్యా! ఇప్పుడు నువ్వు సంపాదించి పోస్తేనేగాని రోజు గడవదా. బాగా చదువుకుని పెద్ద ఉద్యోగస్థుడివైతే మేమిద్దరం సంతోషిస్తాం'' అంది జానకి

అయిష్టంగానే పొరుగూరు వెళ్లి కాలేజీలో చేరాడు సుందరం. అప్పటికి శివరావుకి ఇద్దరు పిల్లలు.

సుందరం ఒక్కొక్క మెట్టే ఎక్కి పైకి వెడుతున్నకొద్దీ కళ్లలో వత్తులు వేసుకుని చూశారు శివరావు దంపతులు. పి.యు.సి.లో మంచి మార్కులు రావడంతో సుందరానికే చదువు మీద ఉత్సాహం పెరిగింది. భవిష్యత్తుమీద ఆశలు కలిగేయి. సెలవులకి ఇంటికి వచ్చినప్పుడు తటపటాయిస్తూనే తన కోరిక అన్న చెవిన వేశాడు

''ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదవాలని ఉందన్నయ్యా.''

శివరావుకు ఏమనాలో తోచలేదు తల్లీ తండ్రీ కూడా చిన్ననాడే గతించడంతో తమ్ముడి బాధ్యత నెత్తిన వేసుకుని ఇంతవాణ్ణి చేశాడు. ఏదో డిగ్రీ వరకు చదివించి ఉద్యోగంలో చేర్పవచ్చునని అనుకున్నాడు. ఇంజనీరింగ్ చదువంటే మాటలా! తన శక్తికి మించిన పని. అలా అని తమ్ముడి ఉత్సాహాన్ని భగ్నం చేయలేకపోయాడు.

ఆ సమస్యను జానకి పరిష్కరించింది

''పిల్లాడు నిక్షేపంలా చదువుకుంటానంటే మాట్లాడరేమండీ. ఏదో చెడుమాట విన్నట్టుగా అలా ఉలిక్కిపడతారేం! ముచ్చటపడి చదువుకుంటాననడంకూడా నేరమేనా! డబ్బుకోసమే మీరు ఆలోచిస్తున్నది నిజమే అయితే మరేం ఫరవాలేదు. నా నగలున్నాయి. ఎంత లేదన్నా పదివేలు విలువ జేస్తాయి'' అంది.

ఆ క్షణంలో వంగి వదిన పాదధూళి తీసుకుందామన్నంత ఆవేశం కలిగింది సుందరానికి కానీ వీలుపడక కళ్లతోనే కృతజ్ఞతలు తెలియజేశాడు


మీ చర్మానికి
ప్రకృతిసహజమైన సౌందర్యం
VEP
వేప్
టాయిలెట్ సోప్
వేప్ అంతర్గతంగా వెమ్మను కలిగిన సబ్బు మీ చర్మం
ఎండి బీటలువారకుండాను, ముడతలు పడకుండాను
సంరక్షించి, అభ్యంగస్నానంవల్ల కలిగే
సకల ప్రయోజనాలను సమకూర్చగలదు. దీని
సువాసనలీనే పరిమళం మిమ్మావహించుతూ, చర్మాన్ని
పరిశుభ్రపరచే దీని గుణం, ప్రకృతిసహజమైన
కళ, కాంతులతో, రూప, సౌందర్యాలు వుట్టిపడేటట్టుగా
మీకు తగిన సంరక్షణను సమకూర్చగలదు
కేరళ సోప్స్ & ఆయిల్స్ లిడ్.,
కాలికట్
ప్రభుత్వ సంస్థ యొక్క ఒక విశిష్టమైన తయారీ
మీ చర్మానికి అవశ్యమయ్యే
ప్రకృతిసహజమైన సంరక్షణకు- వేప్
FDS KSO 3383A TEL

ఒహెూ! స్టూడెంటూ!

కళాశాలకొచ్చి కలలుగనే విద్యార్థీ!
కరువు కాలంలో నీ కెందుకోయీ ఖర్చు
నీవు ధరించే కట్టుబట్ట గిట్ట నీవి కావోయి
నీకోసం చమటోడ్చే నీ తండ్రివోయి
'టక్కు' చేసి, 'బెల్టు' కట్టి, 'బూటు' వేసి
'రిస్టువాచి' పెట్టి టుక్కు టిక్కుమనే చిన్నోడా!
తలకు నూనేదిరా బుల్లోడా ?
ఓహెూ! 'స్టెప్పు కటింగు' చేయించావా ?
'హీటరు'తో నొక్కించావా ?
అయిదు రూపాయలు క్షవరమా ?
నీ కెందుకురా ఈ అవస్థ.
నీకా 'షోరు' లేకపోతే నాకీ 'షాకే' లేదు.
నీకా 'షోకు' లేకపోతే
ఆడపిల్ల చూడదనే నీ కలవరమా ?
ఏల ఆటలన్ని పేటలన్ని ఆపివేసి
నేటికైన విద్యవేట ఆరంభించర స్టూడెంటూ.

— నాగేందర్ బత్తుల

పునరావృతం

శివరావు ఆర్థిక ఇబ్బందులవరకే ఆలోచించాడు

"నీ చదువుకి ఈ కాస్త పొలం బేరం పెడతాను ఆపైన నీకు స్కాలర్‌షిప్ వస్తుంది బాగానే ఉంది. కానీ రేపు నా కొడుకు వాసు ఎలా చదువుకుంటాడు ? కూతురు శ్యామల పెళ్ళి ఎలా అవుతుంది ?" ఈ సందేహాలను శివరావు వెలిబుచ్చ లేదు

సుందరం మాత్రం చాలాదూరం ఆలోచించాడు "పిల్లల సంగతి నామీద నిశ్చింతగా వదిలేయి అన్నయ్యా! నేను చూసుకుంటాను."

సుందరం ఇంజనీరింగ్ చదువులో ప్రవేశించాక డబ్బు ఇబ్బందులు తీవ్రంగా ఎదుర్కొన్నాడు శివరావు రెండు దఫాలలో పొలం అమ్మేయవలసి వచ్చింది సుందరం ఫైనలియర్‌లోకి వచ్చేసరికి జానకి మెడలో నల్లపూసలు, పసుపుకొమ్ము మిగిలేయి ఊళ్ళో తెలిసిన వాళ్ళందరి దగ్గిరా అప్పులు చేశాడు శివరావు, సుందరానికి ఉద్యోగం వస్తే ఇవి తీర్చేయడం ఎంతసేపు అనే ధీమాకొద్దీ.

సుందరం చదువు అనుకున్నట్టుగానే ముగిసింది. మంచి ఉద్యోగం వచ్చింది కానీ సుందరం జీవితంలో తర్వాత జరిగిన సంఘటనలతో ఎవరికీ ప్రమేయం లేకపోయింది. అన్నగారితో సంప్రదించకుండానే ఓ పెద్ద ఆఫీసర్ కూతురితో పెళ్లి స్థిరపర్చుకున్నాడు. అక్షతలు వేసే టైముకి మాత్రం వెళ్ళారు శివరావు, జానకి

"ముందుచెప్పే వ్యవధి లేకపోయిందన్నయ్యా" అని నొచ్చుకున్నాడు

శివరావు ఆ మాత్రం పెద్దరికం ఇచ్చినందుకే పొంగిపోయాడు. తమ్ముడిమీద ప్రేమాభిమానాలు రవ్వంత కూడా తగ్గలేదతనికి నెలకోసారి కులాసాగా ఉన్నట్టు సుందరం ఒక కార్డుముక్క రాస్తే చాలను కున్నాడు జానకి కూడా మరిది నుంచి అంతకంటె ఏమీ ఆశించలేదు

వాసును హైస్కూలు వరకు దాటించి చిన్న ఉద్యోగంలో పడేద్దామనుకున్నా శ్యామల పెళ్లి పదివేలైనా చేతిలో లేందే జరిగేటట్టు కనిపించ లేదు అంతవరకు తలకి నీడనిస్తున్న కొంపని అమ్మకానికి పెట్టక తప్పలేదు.

అయితే సుందరం చదువుకి వేసిన అప్పులే ఆ డబ్బుని మింగేస్తాయనుకోలేదు శివరావు. పిల్లకి కుదుర్చుకున్న మంచి సంబంధాన్ని తోసిపారెయ్యలేక సుందరం ఉంటున్న ఊరికి వెళ్ళాడు

మరదలు అభిమానంగానే పలకరించింది "ఆయన ఆఫీసుకి వెళ్ళారు. సాయంత్రానికి వచ్చేస్తారు." అని కాఫీ ఇచ్చింది.

ఓపిగ్గా ఎదురుచూస్తూ వీధి వరండాలోనే కూర్చున్నాడు శివరావు

ఇప్పుడు తమ్ముడు చెప్పే మాటమీదే తన కూతురి భవిష్యత్తు ఆధారపడివుంది శ్యామలకి మంచి సంబంధం కుదిరిందంటే తను మాత్రం ఎగిరి గంతెయ్యడు! ఎంత లేదన్నా సుందరం పేర బ్యాంకులో ఇరవై వేల వరకు ఉంది. ఈ బాధ్యత తీసుకోకపోతాడా.

చీకట్లు ముసురుతూ ఉండగా వచ్చాడు సుందరం. అన్నగారిని చూసి ఆశ్చర్యపడ్డాడు.

"వచ్చేముందు ఉత్తరం రాస్తే స్టేషన్‌కు వచ్చేవాడినిగా అన్నయ్యా!" అన్నాడు ప్రేమగా పలకరిస్తూ.

శివరావు కళ్ళు ఆర్ద్రం అయ్యేయి. నువ్వున్నావనే ధైర్యంతోనే వచ్చానురా సుందరం. శ్యామల పెళ్ళికి నువ్వు తప్పితే ఎవరు చేయూత నివ్వగలరు. ఇలా అనేక భావాలు గుండెల్లో పెల్లుబికేయి.

"ఏం లేదురా సుందరం! చిన్న పనిమీద బయలుదేరాను. అంతే. స్నానం చేసి రా. ఆఫీసులో చాల అలసిపోయి ఉంటావు" అని లోపలికి పంపించాడు.

ఆ రాత్రి భోజనాలై తీరికగా కూర్చున్నప్పుడు కూడా ఈ సంగతి మాట్లాడలేకపోయాడు శివరావు గొంతులో ఏదో అడ్డుకున్నట్టుగా తోచింది. ఆ రోజు అంత సాయం చేసి నన్ను పైకి తీసుకొచ్చాననే అధికారంతో ఇప్పుడిలా అడుగుతున్నావా అన్నయ్యా అంటే తనేం సమాధానం చెప్పగలడు.

మర్నాడు తెల్లవారుఝామున చేతిసంచీ పట్టుకుని రైలు వేళకు బయలుదేరబోతూ ఉంటే సుందరం స్టేషన్‌వరకు వచ్చి దిగబెట్టాడు

"అన్నయ్యా! నువ్వు మనసులో ఉంచుకుని పైకి చెప్పలేకపోతున్నదేమిటో గ్రహించాను. శ్యామలకి మునసబుగారబ్బాయిని మాట్లాడుతున్నావని మన ఊరివాళ్లెవరో ఆమధ్య కనిపించి చెప్పారు. బ్యాంకులో నాకు పాతికవేలదాకా ఉన్న మాట నిజమే. మొన్న ఓ ఫ్రెండ్ బిజినెస్ పెట్టుకుంటున్నాను, అర్జెంటుగా సాయం చేయమని అడిగాడు. ఇవ్వక తప్పిందికాదు" అన్నాడు నొచ్చుకుంటూ.

శివరావు నిశ్శబ్దంగా ఉండిపోయాడు.

"మరో సంబంధం ఏదైనా తక్కువలో కుదురుతుందేమో చూద్దాంలే అన్నయ్యా. పీటల మీద పెళ్ళిళ్ళే ఎన్ని ఆగిపోతున్నాయి ఈ రోజుల్లో దీనికి పెద్దగా విచారించవలసిన పనిలేదు"

"అంతేలే మరి వస్తాను"

రైలెక్కాడు. కళ్లలో సన్నటి నీటిపొర కమ్మింది ఈ పెళ్ళి జరుగుతుందని ఎన్నో ఆశలు పెట్టుకున్న భార్యా, కూతురూ అది అసంభవమని తెలిసి ఏమైపోతారు ? సుందరం మీద అంత భరోసా తను ఏ ధైర్యంతో పెట్టుకున్నాడు ? ఇందులో తప్పెవరిది! ముమ్మాటికీ తనదే. కన్నపిల్లల మంచి చెడ్డలు ఆలోచించడం మర్చిపోయ్యాడు వాళ్ల బాధ్యత మరొకరిపై పెట్టి నిర్విచారంగా ఉండి పోయాడు ఆ హక్కు తనకెవరిచ్చారు ?

తాంబూలాల వరకు వచ్చేసిన పెళ్ళి ఊహించని విధంగా తప్పిపోతే కన్నె హృదయం కన్న కలలు కళ్లముందే కరిగి నీరైపోతే దెబ్బతిన్న పక్షిలా ఇంట్లో తిరుగుతున్న శ్యామలని చూస్తుంటే అతని గుండె తరుక్కుపోయింది.

కన్నకొడుకులా పెంచుకున్న సుందరం ఈ విధంగా ప్రవర్తించాడంటే నమ్మలేని స్థితిలో పడిపోయింది జానకి. లేచి తిరిగే ఓపిక నశించి రోజులో చాలా భాగం మంచంమీదే గడుపుతోంది

స్కూల్ ఫైనల్ కూడా పూర్తిచేయకుండా వాసు వర్క్‌షాపులో మెకానిక్‌గా చేరాడు

ఈ పరిస్థితులకు తట్టుకోలేక తీవ్రంగా దెబ్బతిన్నది శివరావు ఒక్కడే. తెలియని వేదన గుండెల్ని చీల్చుతుంటే ఓ రోజు నిర్విష్టంగా హార్ట్ ఎటాక్‌తో ఇహలోకం విడిచిపోయాడు

శివరావు అంత్యక్రియలకీ, మరో ఆర్నెల్లకి శ్యామలని సలభైయేళ్ళ రెండో పెళ్ళివాడికిచ్చి చేస్తున్నప్పుడు సుందరం అప్పుడిలా హాజరయాడు. తనవంతు పైసా కూడా ఖర్చు చేయకుండానే బోలెడు సానుభూతి కుమ్మరించి చుట్టుపక్కలవారు ఈ కుటుంబానికి ఇంతకంటె దగ్గరవాడు ఎవరూ లేరని చెప్పుకునేటట్టు చేశాడు.

మరిక ఆ ఊళ్ళో ఉండటానికి మనస్కరించక వాసు కుటుంబంతో మద్రాసు తరలివెళ్ళాడు ఓ పక్క వర్క్‌షాపులో పనిచేస్తూనే నైట్ కాలేజీలో చేరి బియ్యే చదివాడు ప్రైవేటుగా ఎమ్మే కూడా పాసయ్యాడు.

అంతటితో ఆగక ఐ. ఎ. ఎస్. పరీక్ష రాశాడు సెలక్ట్ అయ్యాడు. సబ్ కలెక్టర్‌గా కొన్నాళ్ళు పనిచేసి ప్రమోషన్‌పై స్వస్థలానికి మంచి హోదాతో తిరిగి వచ్చాడు


సాహిత్య సేవ

ఏదైనా వ్రాయాలని అనిపించినప్పుడు
ఏదో ఒకటి గీకిపారేసి

చెత్త సాహిత్యాన్ని తయారించి
చెత్తను పెంచేకంటె

నిశ్శబ్దంగా ఉండగలగటం కూడా
నిజమైన సాహిత్య సేవయే!

— వెల్లపిల్ల సౌభాగ్యకామేశ్వరి



శ్రీ వెంకటేశ్వరుని దివ్య చరణాలకు 'అంజలి' సమర్పించు దివ్యాంజలి ఇది.

ANJALI®
Pooja Box


ప్రతి 'అంజలి' పూజ పెట్టెలోని విశిష్టమైన ఏర్పాట్లు :

1. నిత్యందర్శనం చేసుకొనేందుకై శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి వార్ల దివ్య చిత్రాలు.
2. సుమధుర సుగంధాల చందనపు పరిమళాలు
3. పుస్తకంలా చేతిలో ఇమిడే సౌలభ్యం.
4 ఇంటా బయటా ఎక్కడున్నా చేత ధరించి వెంట తీసుకుని వెళ్ళగల సౌకర్యం.
5. నాల్గు అరలతో గాలి చొరబడకుండా దిట్టంగా అమర్చబడిన మూత.
6, తేలికగా ఉంటూ దృఢంగా తయారు చేయబడ్డ నిర్మాణం

ఉచితం

ప్రతి అంజలి పూజ పెట్టెతోను ఉచితంగా పది 'అంజలి' అగర్ బత్తీలు, రంగుల్లో మనోహరంగా ఉండే తిరుమల సుందర దృశ్యాలు అందిస్తున్నాం.





ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు: **మహావీర్ ఎంటర్‌ప్రైజెస్,** 4-1-938, తిలక్ రోడ్, హైదరాబాద్-500001, ఫోన్: 34819

తమిళనాడుకు డిస్ట్రిబ్యూటర్లు: **నాయక్ ఇంటర్‌నేషనల్,** 56, పురశవాకమ్ హైరోడ్, మొదటి అంతస్తు, మద్రాసు-600007, ఫోన్: 32234,

కర్నాటకకు డిస్ట్రిబ్యూటర్లు: **హీరా ఏజన్సీస్,** 35 కుంబార్‌పేట్, బెంగుళూరు-560002, ఫోన్: 24310.

✚ డాక్టర్ సలహాలు ✚

— డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

సి. హెచ్. ఎస్. — మాచవరం

నాకు ఉదయం లేవగానే ముక్కులోనుండి రక్తము వస్తున్నది. పెదవుల ప్రక్కన పంటిచిగుళ్ళ వద్ద తరచు చిన్నగా పుండ్లు పడుతున్నవి. ఈ రెండింటికీ ఏమైనా సంబంధము వున్నదా? వీటిని నివారించాలంటే ఏమి చెయ్యాలి?

★ ముక్కులో నెత్తురు కారటానికి, దంతముల చిగుళ్ళవద్ద 'పుండ్లు' ఏర్పడటానికి — అందులో తరచూ ఇలా జరగటానికి — ఈ ప్రదేశాలలోనూ యితర భాగాలలోనూ వున్న 'ఎపితీలియల్ సెల్స్' అనబడే రక్షక జీవకణాల అమరికలోను, పెరుగుదల లోను, క్రమంలోను లోటు వున్నట్లు తెలియ వస్తున్నది

ఇలా జరగటానికి విటమిన్లు 'ఎ', 'సి', 'కె' మొదలైనవి, కేల్షియం మొదలైన ధాతువులు శరీరంలో లోపించటం ముఖ్యకారణం.

కారణం తెలుసుకున్నాక, ఇప్పటికే వున్న లోపాలకుగాను మాత్రల రూపంగానో ఇతర్రతానో— శరీరానికి అందజేసి తర్వాత ఆహారం—పాలు, పండ్లు, ఆకుకూరల రూపేణా రోజుకి కావలసినంతమేరకు (ఈ విటమిన్ల రోజువారీ అవసరాలు) తీసుకోవటం అవసరం. ఎందుకంటే ఎన్ని వసతులు వున్నా జీవితాంతం ఎవరూ మందులమీదే ఆధారపడి వుండటం అసంభవం కదా!

సి. వి. కె. ఆర్. — ధూళిపూడి

చిన్నపిల్లలు నిద్రలో పండ్లు కొరుకుతారు. ఎందువలన? మా బాబుకి చెవిలో చీము కారుతోంది. దీనికి నివారణ ఏమిటి?

★ నిద్రలో పండ్లు కొరకటానికి కారణం, కలలు రావటం, ఆ సమయంలో కోపం ప్రదర్శించే పరిస్థితి పిల్లలకి ఏర్పడటం, పగటిపూట దైనందిన జీవితంలో తీరని కోరికల ఫలితంగా ఏమీ చేయలేక వాటిని అణచిపెట్టుకోవలసి రావటంవల్ల ఎక్కువగా ఈ విధంగా పండ్లు కొరకటం (టీత్ గ్రైండింగ్) జరుగుతుంది మానసిక, శారీరక, ఆహార లోపాల వల్ల అతి గారాబం, అతిగా కట్టుబాట్లలో వుంచటం వల్ల గాని ఇలా ఏర్పడుతుంది. దీనికి నివారణ పై వాటికై తగిన శ్రద్ధాసక్తులు తలిదండ్రులు, ఇతరులు చూపించటమే.

చెవిలో చీము కారటానికి కారణం చెవిలో లోపలి భాగం అనే మధ్యచెవి (మిడిల్ ఇయర్) లో చీమును ఉత్పత్తిచేసే క్రిములు చేరటంవలననే. దీనిని ఆక్యూటిస్ మీడియా అంటారు. ఇలా జరగటానికి ఎక్కువగా మన ఆచార వ్యవహారాలే ముఖ్యకారణాలు

దీనికి నివారణ, ఆ చీముని తీసి ఆ క్రిములేమిటో అని ఏ మందుకి తొందరగా లొంగుతాయో అని లేబరేటరీలలో పరీక్షింపజేసుకొని, ఆ ఫలితాలను అనుసరించి తగిన మందులను (డాక్టరు సలహాపై) చెవులలోనూ, ఇతర్రతా మందులు వాడటంవల్ల తప్పక నయమవుతుంది.

సి. కె. కె. — కడప

నా వయస్సు 21 సం॥లు. నాకు 4 సం॥ల నుండి పాదాలనుండి తొడలవరకు దురదగా వుంటుంది. దానివల్ల ఏర్పడ్డ మచ్చలతో కాళ్ళు చాలా అసహ్యంగా వున్నవి. ఈ మచ్చలు పోవాలంటే ఏమి చెయ్యాలి?

★ దురదలు ఏర్పడ్డతరువాత కొంత కాలానికి మచ్చలు ఏర్పడటం కొంతవరకూ సహజం అనే చెప్పాలి. మచ్చలు పోవటానికి మందు వ్రాయటం తప్పనీ, నాల్గు సం॥లుగా దురదలు వుండటంవల్ల ఏర్పడ్డవి కాబట్టి—ఆ దురదలకి కారణాలు రక్త పరీక్ష, మలపరీక్ష, మూత్రపరీక్షలు చేయించుకొని దానికి తగిన చికిత్స చేయించుకొన్నచో ఆ మచ్చ లనేవి ఏర్పడవుగా?

తాత్కాలికంగా కావాలంటే— 'డెక్సామెతసోన్' 'టార్సిలాన్' అనే రెండు పైపూత మందులూ రోజుకి రెండుసార్లు పూయటంవల్ల కొంతవరకూ తగ్గవచ్చును.

డి. ఎస్. పి. ఆర్. — మెలుపాక

నా వయస్సు 16 సం॥లు. 2 సం॥ల నుండి నా ముఖంమీద గోధుమరంగు మచ్చలు వస్తున్నాయి అవి ఎందుకు వస్తాయి? అవి పోవాలంటే ఏమి చెయ్యాలి?

★ మచ్చలనేవి ఏ రంగులో వున్నా అవి ఎలా ఏర్పడతాయనేది ముఖ్యంగా పరిశీలించతగిన విషయం తెల్లగా మచ్చలేర్పడటం, నల్లని మచ్చలు మీరు వ్రాసిన గోధుమరంగు లేక జేగురు రంగు మచ్చలనేవి ఎక్కువగా శిశుప్రాయంలోనే తల్లి గర్భంలో పెరుగుతున్నప్పుడే నిర్ణయింపబడి ఏ సమయంలో నైనా బహిర్గతమయ్యే అవకాశం కలిగివుంటాయి కొన్ని మచ్చలు ఒకే ప్రదేశంలో మాత్రంలోనే ప్రత్యేక కారణాల వల్ల ఏర్పడివుంటే మాత్రం కృత్రిమంగా రాగలవని అంటారు ఉదాహరణకు జేగురు వర్ణపు లేక గోధుమ వర్ణపు మచ్చలు ముఖం మీద మొటిమలు గిల్లబడిన తర్వాత ఆ చుట్టూతా చేరే నెత్తురు గడ్డకట్టి నిలిచిపోవటం వల్ల ఏర్పడటం సహజమే. అవి పోవాలంటే ప్రత్యేకంగా తీసుకోదగిన చర్యలేమీ లేవు పైగా నలుగురూ చెప్పే నాలుగు మాటలూ విని ఉనలుకే మోసపోయే కన్నా ఉన్నదాన్ని అలాగే వుంచటం మంచిది

సి. యస్. ఆర్. — ఒంగోలు

సిగరెట్టు త్రాగటంవల్ల గాయకుల గళం మారుతుందా?

★ మారే అవకాశం వున్నది. మితిమీరి ఏ పని చేసినా తినగా తినగా గారెలు చేదన్నట్లు ఎక్కువగా పొగపీల్చితే గొంతు గరగరలాడటం, స్వరం మారటం జరుగవచ్చు పైగా దగ్గు ఏర్పడి గుక్కపట్టలేక రాగంలోని మలుపులలో కవి భావాలను తెలియజెప్ప లేక అపశృతిగా మారే అవకాశం వున్నది. ఎప్పుడో ఒకమారు కాల్చటంవల్ల ఏ హాని ఏర్పడదు. ★

పునరావృతం

మళ్ళీ ఇన్నేళ్ళకి మరిది ఉత్తరం రాయడం చిత్రంగాక ఇంకేమిటి. సుందరం ఒక్కగానొక్క కొడుకు చదువు సంధ్యలు వంటబట్టక జులాయిగా తిరుగుతున్నాడని విన్నది. ఆ పిల్లవాడికేనన్నమాట ఉద్యోగం.

ఆ పొద్దంతా ఆలోచనలతోనే గడిపింది జానకి ఉత్తరం వాసుకి చూపడానికే భయం కలిగింది. ఏమంటాడో! అసలే కోపిష్టి. పినతండ్రి అంటే వాడి మనసులో విపరీతమైన ద్వేషం పేరుకు పోయింది. తమ కష్టాలకు అతడే కారణమనే భావన వాడిలో స్థిరంగా పాతుకుపోయింది.

వాసు సాయంత్రం మామూలుగా పలకరించినా ఏదో తప్పు చేసినట్టు తడబడిపోయింది జానకి.

"వాసూ!.. నీతో ఓ సంగతి చెప్పాలిరా" అని ఆగింది.

"సుందరం బాబాయి ఉత్తరం రాశాడు."

వాసు ఎటువంటి ఉద్వేగం లేకుండా విన్నాడు. ఇది కొత్తదేం కాదు. అమ్మకి తెలియకుండా రాయబారాలు చాలానే జరిగాయి. ఉన్నది ఒక్క క్లర్క్ పోస్టు. అయినా మినిస్టర్ల నుంచి కూడా రికమండేషన్లు ఉన్నాయి.

శేషుకు ఉద్యోగం ఇవ్వడం తన చేతిలోని పనే. అయితే ఈ విషయంలో తల్లి అభిప్రాయం ఏమిటో తెలుసుకుందామనే వేచి ఉన్నాడు.

"పాపం. సుందరం బాబాయికి లేకలేక ఒక్కడే పుట్టాడురా. వాడు ప్రయోజకుడు కావాలనీ, నాలుగు రాళ్ళు సంపాదించుకోవాలనీ తండ్రిగా బాబాయి ఆశించడంలో తప్పేం ఉంది? వాడికి ఓ దారి చూపించే అవకాశం నీకొచ్చింది కాదనకు." ఇంకా ఏదో చెప్పాలని జానకి తాపత్రయ పడిపోతోంది

వాసుకి బాగానే అర్థమైంది. తల్లి ఇంకేం చెప్పాలి. "అలాగేనమ్మా".


అంతవరకు ఎటూ ఓ నిర్ణయానికి రాలేక ఊగిసలాడుతున్న అతని హృదయం నిర్వేదంగా నిట్టూర్చింది.

కళ్ళముందు తరతరాల త్యాగభావంతో రూపు దిద్దుకున్న భారతీయ సంస్కృతి, గాంధీజీ నీతి సూత్రాలు ప్రబోధించే మూడు కోతులూ నిలిచేయి దేశంలో సోషలిజం నినాదాలు, అహింసాతత్వం ఏ దమన నీతితో అణచివేయబడతాయో ఊహకు తోచింది. మరోపక్క ధనికవర్గంలో పెచ్చు పెరిగి పోతున్న స్వార్థం ప్రజ్వరిల్లుతున్న మారణహోమం దేనిలో ఊపిరి పీల్చుకోగలవో కూడా అర్థమైంది. ★


విసిల్ వాడండి
నోరువిప్పి కులాసాగా నవ్వండి
whistle
TOOTH POWDER
నోరు విప్పి కులాసాగా నవ్వడానికి రెండు ఉండాలి మెరిసే తెల్లటి పళ్ళు, తాజాదనం చిందించే సువాసనగల శ్వాసను
ఈ రెండూ మీ వశమవుతాయి మీరుగనక విసిల్ పళ్ళ పొడిని క్రమం తప్పకుండా వాడితే
విసిల్ పళ్ళపొడి మీ పళ్ళని ఎంతో అహ్లాయంగా శుభ్రపరచి వాటిని ముత్యాల్లా మెరిసేలాగ చేస్తుంది దీనిలోగల పిప్పెరమెంటు రుచి మీ శ్వాసని సువాసనా చిందేలా చేస్తుంది. మరి దీనిలోని పుష్కలమైన, ఎన్నో లక్షణాలుగల నురగ సంగతి-దీన్ని గూర్చి ఎంత చెప్పినా తక్కువే!
ఇది మీ పళ్ళలోకి సరాసరి చడీచప్పుడూ చెయ్యకుండా వెళ్ళి, అక్కడ దాగిన అన్న కణాలలోంచి వచ్చేదుర్గంధాన్ని వెనువెంటనే నాశనం చేసేస్తుంది నోటిలో కరిగిపోతుంది, చల్ల చల్లగా, తాజా తాజా అయిన రుచి, ఎంత మజావస్తుందని యిక
ఇక ప్రతి ఉదయం, ప్రతి సాయంత్రం విసిల్ పళ్ళపొడితో పళ్ళు తోముకోవడం మర్చిపోకండి
గుర్తుంచుకోండి విసిల్ వాడండి మరి మీరు తాజాదనం, వెల్లివిరిసే చిరునవ్వును ఆపుకోలేరిక!
విసిల్ పళ్ళపొడి
SIMOES/BOI/5A/80

భద్రత అన్నది కేవలం ఒకే తాళంపై ఆధారపడినప్పుడు ఉన్నది ఒక్కటే తాళం, అదే...

నవ-తాళ్



అవును గోద్రెజ్ 'నవ-తాళ్' ఇతర మామూలు తాళాల కన్నా కాస్త ఎక్కువ ఖరీదే, అయితే మీ భద్రతకు పూర్తిగా నమ్మదగ్గ ఒక తాళంపై కొంచెం ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టడము వివేకం. చూసేందుకు ఇతర తాళాలు 'నవ-తాళ్' లా కనిపించవచ్చు కాని పనితనం నాణ్యత విషయంలో అవి దీని ఛాయకు కూడ చేరలేవు.
విరగని తీరులో యాంత్రిక శక్తితో ఇది తయారుచేయబడింది. అందుచే 'నవ-తాళ్' కేవలం దాని యొక్క తాళం చెవితోనే తీయుట సాధ్యం.

ఇత్తడితో పోత పోయబడి అధిక దృఢత్వం కోసం 'రివెట్లు' లేకుండా ద్విగుణీకృతమైన 'కేసింగు' కలది. బ్యాంకుల్లో, ఆఫీసుల్లో, దుకాణాల్లో ఫ్యాక్టరీలలో, గిడ్డంగులలో యిళ్ళల్లో ఎక్కడ భద్రత అవసరమో అక్కడ 'నవ-తాళ్' భద్రత నిస్తుంది. తాళాలు చేయుటంలో 80 సంవత్సరముల పైగా అనుభవం గల గోద్రెజ్ వారిచే తయారుచేయబడింది ఇది. దేశం అంతట్లోనూ అత్యధికంగా అమ్ముడయ్యే తాళం "గోద్రెజ్ నవ-తాళ్" అవటంలో ఆశ్చర్యం ఏముంది.

నాలుగు సైజుల్లో దొరుకును:

40 మి.మీ	5 లివర్లు
50 మి మీ	6 లివర్లు
65 మి మీ	7 లివర్లు
85 మి మీ	8 లివర్లు

గోద్రెజ్ Godrej

ULKA-NT 1/80 TEL

దాసరి రచన, దర్శకత్వంలో ఇద్దరు హీరోలు

''కృష్ణార్జునులు''గా కృష్ణ, శోభన్‌బాబు నటించే సాం'ఘిక చిత్రం షూటింగ్ మే నెలలో ప్రారంభమవుతుందని జయకృష్ణ మూవీస్ అధినేత జయకృష్ణ తెలియజేశారు. సత్యం, వి. ఎస్ ఆర్. స్వామి, భాస్కరరాజు, జి. జి. కృష్ణారావు ప్రభృతి సాంకేతిక బృందం.

తల్లి గోదావరి

కె. ఆర్. విజయ టైటిల్ పాత్రను ధరించే శ్రీ విశ్వ సినీ మూవీస్‌వారి పై చిత్రంలో చంద్రమోహన్ సరసన ఒక కొత్త నటి పరిచయం చేయబడుతుందని అన్నారు నిర్మాత అంగర లక్ష్మణరావు సినిసెట్టి కథ – మాటలు, ఆత్రేయ పాటలు రాశారు. (మేష్‌నాయుడు, పి. ఎస్. ప్రకాష్, శ్రీనివాసరాజు, డి వెంకటరత్నం, ఎస్ సురేష్ కుమార్ తెరవెనుక కృషి చేస్తారు ''ఫిబ్రవరి 22న కోటిపల్లి రేవులో షూటింగ్ మొదలవుతుంది. ఆ షెడ్యూల్ మార్చి 10 వరకు ఉంటుంది. మార్చి 25 నుంచి ఏప్రిల్ 5 వరకు రెండవ షెడ్యూల్ ఉంటుంది,'' అన్నారు స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించే బీరం మస్తాన్‌రావు. సమర్పణ: పిల్యాణం ఆనందరావు

డి. రామానాయుడు సమర్పణలో త్రివేణి

బోయిన సుబ్బారావు దర్శకత్వంలో డి. సురేష్ బాబు నిర్మించే సురేష్ ఎంటర్‌ప్రైసెస్ ''త్రివేణి'' చిత్రంలో జయప్రద కథానాయిక. ఆర్. కె. ధర్మరాజు కథకుడు. జూలై – సెప్టెంబర్ మాసాల్లో షూటింగ్ పూర్తవుతుంది.

వీరరాణి ఎంటర్‌ప్రైసెస్

''షూటింగ్ ముహూర్తం మాత్రం జరిగింది ఫిబ్రవరి – ఏప్రిల్ నెలల్లో, నాగేశ్వరరావుగారు విదేశాల నుంచి తిరిగొచ్చాక జూలైలో చివరి షెడ్యూల్ జరుగుతుంది,'' అన్నారు దాసరి ఈయన రచన, దర్శకత్వంలో కొడాలి బోసుబాబు నిర్మించే చిత్రంలో జయసుధ, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, నిర్మల, రమాప్రభ ఆదిగాగల వారుంటారు చక్రవర్తి, సెల్వరాజ్, భాస్కరరాజు, శాస్త్రి, డిమిత్రావు, సత్యనాయుడు తెరవెనుక కృషి చేస్తారు.

భలే ముహూర్తం


''ఫిబ్రవరి 17న షూటింగ్ మొదలవుతుంది,'' అన్నారు కట్టా సుబ్బారావు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి నిర్మించే పై చిత్రంలో శోభన్‌బాబు, జయప్రద, నూతన్‌ప్రసాద్‌తోపాటు భానుమతి ఒక విశిష్టమైన భూమికలో కనిపిస్తారు సముద్రాల జూనియర్ కథ – మాటలు, వేటూరి గీతాలు రాశారు. సత్యం, వెంకట్ – సంగీతం, ఛాయ నిర్వహిస్తారు.

వాయుదుగారబ్బాయి


దాసరి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు సమకూర్చే పై చిత్రంలో కృష్ణ హీరో. రాజీవి ఫిలిమ్స్ పతాకంలో బి. వి. పి. వి. గోపీనాధ్, ఎస్. రామలింగేశ్వరరావు నిర్మాతలు. ''ఉగాది నాడు ప్రారంభోత్సవం,'' అన్నారు డైరెక్టర్ బి. వి. ప్రసాద్


★

KSL-203-TEL



ⓜ మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్





“ఎంతటి సిరసంపదైనా నేను చిన్నవాణ్ణికాను. నాకు పెళ్ళి అయిపోయింది. ఇద్దరు పిల్లలు. మీ అమ్మాయి ఇంకా చిన్నపిల్ల. ఉజ్జ్వల భవిష్యత్తు ముందు వున్న పిల్ల. ఆ అమ్మాయిని నాలాంటి వాడికి ఇవ్వగూడదు. ఆమె భవిష్యత్తుని చెడగొట్టగూడదు. తగిన సమానా హోదా గల సంబంధం చూడండి. నేను ఆమెకు తగినవాడని కాను. అయినా... నన్ను గురించి తప్పు అంచనా వేశారు. నేనట్లాంటి వాడిని కాను. నా పల్లవి ఎలా నా గుండెల్లోనే వుంది.” కళ్ళనీళ్ళ తిరిగాయి చరణ్ కి.

సీరియల్

రాగలహరి

శ్రీమతి మాదవపెద్ది పుణ్యశీలాప్రసాద్

(గత సంచిక తరువాయి)

“నిజమే నాయనా! నువ్వు చెప్పింది — నిజమే. నీ దగ్గిర్నించీ నేర్చుకోవల్సింది చాలా వుంది. కానీ— నన్ను అర్థం చేసుకో. గీతికని ఇన్నాళ్ళా నిర్లక్ష్యంచేసి అన్యాయమే చేశాను. దానికి కావల్సిన సంబంధాన్ని దానికి కాకుండా చేసింది నా భార్య. అప్పుడు ఏమీ చెయ్యలేక ఊరుకున్నాను. నా బాధ్యత నేను విస్మరించాను. ఇంక ఇప్పుడు ఊరుకోలేను. నా భార్యకి గీతికకి పెళ్ళి చేద్దామనే ఉద్దేశమే లేనట్టు తెలిసిపోయింది నాకు. సంబంధాలు కుదరడం లేదు. ఆవిడే కుదరనీయడంలేదు. దాన్ని తన కిందనే ఉంచుకుని, చాకిరీకి ఉపయోగించుకోవాలని అనుకుంటోంది. దాని జీవితం ఇట్లాగే తెల్లారి పోవడానికి వీల్లేదు. నేను నీకంటే మంచి సంబంధాన్ని తేలేను. నువ్వాన్ని విధాలా నాకు నచ్చావు. దానికి తగినవాడివి నువ్వే అనిపిస్తోంది నాకు. ఇంకా ఆలస్యం చేసినకొద్దీ దానికీ వయసు మీరిపోతుంది. నువ్వు ఎలేనను చరణ్, కాదని అనకు. ఇవి చేతులు కావు! నీ పల్లవిని మర్చిపొమ్మని నేనను. అలాగే ఆ పిల్లల్ని ఇద్దర్ని పెంచి పెళ్ళి చెయ్యడానికి ఆడతోడు కూడా అవసరం. నా మాట కాదనకు... నా కోరిక తీర్చు” ఆయనంత దీనంగా మాట్లాడుతుంటే కరిగిపోయాడు చరణ్.

“మీరు చెప్పిన వన్నీ సమంజసంగానే వున్నాయి. కానీ, నా మనసెందుకో అంగీకరించడం లేదు. అయినా గీతికని అడిగారా? ఇది ఆ అమ్మాయిని అన్యాయం చేసినట్టు కాదూ?”

“ఇంట్లోనే వుంచుకుని పెళ్ళి చెయ్యకుండా—ఆ మాటే తలపెట్టకుండా — చాకిరీ చేయిస్తూ— ఛీత్కారాలు చేస్తూ — పిల్లల్ని సాకమంటూ— ఆ పిల్లకి ఏ విధమైన


ఒకటోరకంగా అమ్ముడు అవుతూంది ఒక్క 2 ఏళ్ళలో

JOHNSON®


మిక్సర్-గ్రైండరు

జాన్‌సన్ వారి అత్యుత్తమ పరికరము. భారతదేశంలో గృహోపకరణాల తయారీలో 25 సంవత్సరాల అనుభవము. జాన్‌సన్ మిక్సర్ గ్రైండరు, ఇది ప్రవేశపెట్టిన ఒక్క రెండు సంవత్సరాలలోనే నిస్సందేహంగా మం. విశిష్టమైన బ్రాండు అని సుప్రసిద్ధమైన కీర్తిని పొందినది

ఎందుకంటే చూడండి:




ఉచితము అదనంగా ఎవర్‌సిల్వర్ దవర డ్రైగ్రైండింగుకి ప్రత్యేకంగా వేరే ఎవర్‌సిల్వరు దవర వుండటంచేత మీ మిక్సి షేకులకు మసాలావాసనలు రుచులు అచ్చుతాయనే భయముండదు



ఎక్కువ ఆరోగ్యకరము

సులభంగా విడదీసి కడుగుకోడానికి వీలుగా అన్ని తయారుకావింప బడ్డాయి లోపల ఆహారపదార్థాలు అపలు అంటుకుంటాయనే భయముండదు:

సమగ్ర భద్రత



రెండు దవరలలోనూ కూడా బ్లేడులు దిట్టంగా అమర్చబడ్డాయి. తిరుగుతున్నప్పుడు బ్లేడులు విరిగి చెదిరిపోతాయనేదేవుండదు.



హెవీడ్యూటీ పనితనము


అధికంగా బలిష్ఠమైన 450 వాట్లు మోటారు భారతదేశపు వంటకాలకు ప్రత్యేకంగా [illegible]కావింపబడింది. 45 నిమిషాలు ఆగకుండా పనిచేస్తుంది.

ఇతర ప్రత్యేక లక్షణాలు

- ప్రత్యేకమైన వెంటిలేషనువల్ల మోటారు ఎప్పుడూ చల్లగావుంటుంది
- బాగా శక్తివంతంగా మిక్సింగ్‌కుగాని గ్రైండింగుకిగాని ప్రత్యేకంగా అభివృద్ధి పరచబడిన బ్లేడులు
- ఒకస్పీడు లోంచి మరో స్పీడుకి కష్టంలేకుండా మార్చుకోడానికి ఇన్‌వర్‌స్విచ్
- హామీ 12 మాసాలు

JOHNSON

[illegible] పనితనానికికూడా ఒకటోరకము



తెలంగాణా & రాయలసీమకు డిస్ట్రిబ్యూటర్లు:

మెసర్స్. అపర్ పేల్స్, 3-2-848/1/4 to 6. టూరిస్ట్‌హోమ్ ఎదుట, స్టేషన్‌రోడ్, కాచిగూడ, హైదరాబాద్-500027.

కోస్తా ఆంధ్రాకు డిస్ట్రిబ్యూటర్లు:

మెస్సర్స్. సోహోనిబన్ ఎంటర్‌ప్రైజెస్, ఏలూరురోడ్, విజయవాడ-520 002. ఫోన్: 74216

పరదాలూ లేకుండా చెయ్యడం— ఇంకా అన్యాయం కాదూ ? అవన్నీగాక ఏ వెల్‌ఫేర్ సెంటర్లోనో అది చేరితే అదీ అన్యాయమే కదా ? అట్లాగాక—యోగ్యుడైన భర్తా—తన దంటూ ఇల్లు—సవతి పిల్లలే అయినా — తెలిసిన అలవాటయిన పిల్లలూ — సుఖవంతమైన సంసారం— ఇవన్నీ — ఆ పరిస్థితిలోని ఆడపిల్లకి అవే మహాభాగ్యాలు. మవ్వు ఒప్పుకుంటే—గీతిక గురించి నాకాభయంలేదు. ఏ విధమైన బెంగా వుండదు. నా బిడ్డ సుఖపడుతుంది—ముఖ్యంగా !'' వచ్చుచెప్పడం ప్రారంభించాడాయన.

''ముందు ఆమెకి చెప్పండి. ఆమె అంగీకారం తీసుకోండి. నాకు ఆలోచించుకునే వ్యవధి నివ్వండి'' అంటూ నే లోపలికి వెళ్ళిపోయాడు చరణ్.

31

''నాన్నా ! ఏమిటి మీరనేది — చరణ్ మళ్ళీ పెళ్ళికి సిద్ధమయ్యాడా ? నేను నమ్మను.''

''అవునమ్మా! మవ్వొప్పుకుంటే...''

''అంటే? అతనొప్పుకున్నాడా ? నిజమే చెప్తున్నారా? అతడు తన భార్యని ఎంతగా ప్రేమించాడో మీకేమైనా తెలుసా? ఆమె పోగానే పిచ్చివాడయ్యాడు !''

''అవునమ్మా ! మవ్వు చెప్పింది నిజమే కావచ్చు. కానీ, మగవాడమ్మా — మగవాడు ఎక్కువ కాలం ఒంటరిగా వుండలేడు. నీకు తెలీదాసంగతి. నువ్వు ఒప్పుకో తల్లీ !''

జరిగినకథ — 15 : ఆదర్శ దాంపత్య జీవితం సాగిస్తున్న చరణ్, పల్లవిలకు పుట్టిన పాపకు 'శ్రుతి' అని పేరు పెట్టుకొంటారు. పల్లవి మళ్ళీ గర్భవతి అవుతుంది. పాపము కన్న పల్లవి ప్రాణం పోవడంతో చరణ్ పిచ్చివాడవుతాడు. పల్లవి మరణానికి శ్రుతే కారణంగా భావించిన చరణ్, ఆపాప ప్రసక్తి వస్తేనే మండిపడుతుంటాడు. శ్రుతి తన పనులు తాను చేసుకోవటమే గాక పాప పనులన్నీ తనే చేస్తుంటుంది తను ఎదురింటోకి క్రొత్తగా వచ్చిన గీతికతో పరిచయం పెంచుకొంటుంది శ్రుతి. గీతికను ఆమె సవతితల్లి చాలా హీనంగా చూస్తుంటుంది గీతిక మేనమామ సంజయ్‌తో ఆమె సంసార జీవితానికి పనికిరాదని లేనిపోని అభాండాలు చెప్పి తనకూతురు చంద్రిక సంజయ్‌ల వివాహానికి ముహూర్తం పెట్టిస్తుంది రత్నమ్మ. ఏదో ఓ సంబంధం చూసి గీతికకి ముడిపెట్టాలని చూస్తున్న రత్నమ్మ ఓనాడు వేదాంతంగారితో గీతికని చరణ్ కిచ్చి చెయ్యమని చెప్పగా, మండిపడతాడాయన. తన మామయ్యను తనకు కాకుండా చేసింది రత్నమ్మేనని తెలుసుకున్న గీతిక ఆమెను నిలదీసి అడుగగా, గీతికను కొట్టి, గదిలో బంధిస్తుంది. జిడ్డు కృష్ణమూర్తి ప్రసంగాల ప్రభావంతో చరణ్ పూర్తిగా మారిపోతాడు. సంజయ్, చంద్రికల పెళ్ళి జరిగిపోతుంది గీతిక టైలరింగ్ స్కూల్ చేరి కుట్లు, కటింగ్‌లూ శ్రద్ధగా నేర్చుకొంటుంటుంది చంద్రిక బారసాల వేడుకలకు ఇంట్లో వాళ్ళందరూ వెళ్ళగా, ఆ సమయంలో గీతిక చరణ్‌లు సన్నిహితులవుతారు. కృష్ణజీ ఉపన్యాసాలకి చరణ్‌తో మద్రాసు వెళ్ళాలని గీతిక నిశ్చయించుకోగా, ఆమెను వివాహమాడి తీసుకెళ్ళవలసిందిగా చరణ్‌ను కోరతాడు వేదాంతంగారు.

''నేను అతడితో మాట్లాడాలి అప్పటి దాకా ఏమీ చెప్పలేను.'' చివాలున లేచి వెళ్ళింది గీతిక.

తండ్రి నిలబడిపోయాడు.

* * *


చరచరా నడిచి చరణ్ దగ్గిరికి వచ్చింది గీతిక.


''మీతో మాట్లాడాలి'' అంది సూటిగా. అయోమయావస్థలో వున్నాడు చరణ్ లేచి కుర్చీ చూపించాడు. కూచుంది. మొదలు పెట్టింది—

''మీరు నన్ను పెళ్ళి చేసుకోదలిచారుట ? మీ ఉదారతకి చాలా సంతోషం. మిమ్మల్ని నేను కొన్ని ప్రశ్నలడగదలిచాను. సమాధానాలు చెప్పవలసి వుంటుంది'' ఆమె ధోరణికి ఆశ్చర్యమేసింది చరణ్‌కి. ఆమెనట్లా ఎప్పుడూ చూడలేదతడు !

''నన్ను మీరు అపార్థం చేసుకుంటున్నారు. నేను మిమ్మల్ని చేసుకుంటానని అడగలేదు. మీ నాన్నగారే మొదట...''

''నాకు తెలుసు- జరిగింది ఏదైతేనేం ? మీరు మారు మనువుకి సిద్ధమే కదా ? ఇదేనా మీ ప్రేమ — మీ భార్యమీద ? రేపు నన్ను చేసుకుంటే నేనూ పోతే ఇంకో పెళ్ళికి సిద్ధమవుతారు గదూ ? మగవారి ప్రేమ నిజమైనదనే భ్రాంతితో వుంటారు - ఆడవారు. భార్య ఎదురుగా వుండి అవసరాలు తీరుస్తున్నంతసేపే ప్రేమ ! కలిసి తిరగడం— భోంచెయ్యడం—నువ్వు లేనిదే నేను లేననడం— తీరా ఆ భార్య చనిపోతే ఆ ప్రేమంతా దాంతోనే పోతుంది కదూ ? గుండెల్లోనే నిల్చిపోయిన ప్రేమైక రూపమైన భార్య ఎందుకూ పనికి రాదుగా ? కోరికలు తీర్చదు. వెంట తిరగదు. వండి వార్చదు. అవసరాలు తీర్చదు మరి ! అవసరాలు తీర్చడానికి వంది





...పేరైనా అడగలేదు.
ఊరైనా అడగలేదు....
ఎందుకలా బుర్ర గోక్కుంటావ్?
నాకుంది గాబట్టి!

రాగలహరి

వాళ్ళడానికీ— వెంబడి తిరగడానికీ - కోరికలు తీర్చడానికీ, మరొకత్తె కావాలి ఆ స్థానం సులభంగా ఆ మరోదానికి పోతుంది. కదూ? కానీ— మీరు ఇంకోటి ఆలోచించడం లేదు. మీ కోరికలకీ, అవసరాలకీ, తిరగడానికీ వండి వార్చడానికి మరొకత్తె అయినా భార్య కాగలదు. కానీ, ఆ పిల్లలకి తల్లి కాగలదా? పిల్లలు దాన్ని తల్లిగా భావించగలరా? మీరే చెప్పండి. రెండో పెళ్ళి చేసుకుని దాని కారణంగా పిల్లలపై ద్వేషం పెంచుకున్న తండ్రులు ఎందరో వున్నారు తల్లి పోయాక ఇంకో పెళ్ళి చేసుకున్న తండ్రి పరాయివాడే పిల్లలకి. కాదంటారా?''

ఏమీ మాట్లాడలేక పోయాడు చరణ్.

''ఇవన్నీ నేను స్వయంగా అనుభవించి చెప్తున్నానండీ పోనీ ఇంకో ప్రశ్నకు జవాబు చెప్పండి పల్లవి ఎందుకు చనిపోయింది? మిమ్మల్ని పెళ్ళి చేసుకోబోయే ముందు ఇవన్నీ తెలుసుకోవడం అవసరం. అందుకే అడుగుతున్నాను, క్షమించాలి.''

చరణ్ కాసేపు ఏమీ మాట్లాడలేక పోయాడు. తరువాత నెమ్మదిగా అన్నాడు.

''మీరు అడగాల్సిందే! చెప్తాను. తప్పకుండా చెప్తాను. ఆ విధంగా నా పాపం నివృత్తి కావాలి. పల్లవి నా వల్లనే చనిపోయింది. అందుకు నేనే కారణం. మా పెళ్ళయిన అయిదేళ్ళ వరకు మాకు పిల్లలు కలుగలేదు. అయిదేళ్ళ తరువాత వచ్చిన మొదటి కానుపుకి ఎంతో కష్టపడింది — పల్లవి. శృతి పుట్టినప్పుడు డాక్టర్ చెప్పింది, ఈసారి కానుపు వస్తే ప్రమాదమని. కానీ ఈ సంగతి నేనామెకు తెలియనీయలేదు. అదే అనర్థానికి మూలమయింది. పల్లవి నాకు దూరమయింది. నిజంగా పల్లవంటే నాకున్న ప్రేమని మీరెవ్వరూ అర్థం చేసుకోలేరు. పల్లవి స్థానం నే నెవ్వరికీ ఇవ్వలేను. ఆమె నా గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. నేను కోరికలూ, అవసరాలూ అనే వంకపెట్టి మరోపెళ్ళి చేసుకోవాలనుకోడంలేదు. పల్లవి దూరమవడం పెద్ద షాకయింది నాకు. తట్టుకోలేక పోయాను—మీకూ తెల్సుగా?''

''తెలుసు—మీకు మతి భ్రమించింది. కాని మీకు మతి నిజంగా భ్రమించింది పల్లవి చనిపోయినందుకు కాదు. దానికి మీరు కారకులైనందుకు— అదొక పాపం లాగా మిమ్మల్ని పీడిస్తోంది ఆమెకు మీరు ఆ సంగతి చెప్పి వుండి - ఆమె మరణించి వుంటే — మీకంత బాధ వుండేది కాదు అవునా కాదా?''

''ఆలోచిస్తే అవునేమోననిపిస్తోంది. కానీ పల్లవి మీద నాకు ప్రేమ లేదంటారా?''

''పల్లవి మీద గనక మీకు నిజంగా ప్రేమే వుంటే— ఆమె నుంచీ ఏ రహస్యమూ దాచి వుంచేవారు కాదు. మీకు పల్లవి మీద వున్నది ప్రేమ అనే భ్రాంతి - అంతే! అందుకే ఇంకో పెళ్ళి అనగానే అంత సులభంగా మొగ్గు చూపుతున్నారు!''

''గీతికా! నా సహనాన్ని పరీక్షించకు. ఇక్కడ్నుంచి వెళ్ళిపో...''

లోపలికి వెళ్ళిపోయాడు చరణ్.

గీతిక అసహనంగా చూస్తూ వుండి పోయింది.

32

''నాన్నా! ఆంటీని కూడా మనతో రమ్మను.''

అయ్యో! జర్మన్ డాక్టర్లూ!

పశ్చిమ జర్మనీలో ఇటీవల బాన్ లేబర్ కోర్టు వారు తీర్పు చెబుతూ, డాక్టర్లు అవసరమైతే, మామూలు పని వేళలను మించి పని చేయవలసి వుంటుందని చెప్పారు. ప్రతి డాక్టరు వారానికి ఒక్కసారి 24గంటల డ్యూటీ చేయవలసి వుంటుంది. ఈ 24గంటల షిఫ్టు ఆ వారానికి రెండు లేక మూడు సార్లు చేయడానికి వీలవుతుందేమోనని పరిశీలిస్తున్నారు. అయితే, పని గంటలు ఎక్కువయ్యేకొద్దీ, డాక్టర్లు రోగులకు ప్రమాదకరం కాకుండా, వారి నిద్రను కూడా నిషేధించారు. ఈ సర్వీసు నిబంధనల పట్ల డాక్టర్లు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు ఒకసారి సమ్మె చేయడానికి కూడా సిద్ధమైనారు. వీరంతా పరిమితమైన పనివేళలు కావాలని కోరుతున్నారు ఎక్కువమంది డాక్టర్లు సభ్యులుగా వున్న ''మార్బర్గెల్ బండ్'' యూనియన్ ఈ సమస్యను చేపట్టింది.

అప్పో వస్తున్న చరణ్ ఉలిక్కిపడి చూశాడు. శ్రుతి నిలబడి వుంది.

"అవును నాన్నా! మువ్వ రమ్మంటే వస్తుంది.

ఏమిటిది మాట్లాడేది? దీనికెవరు చెప్పారు? ఈ చిన్నారి మనసులో ఈ ఊహ ఎట్లా వచ్చిందసలు?

"అవును నాన్నా! పొద్దున వాళ్ళింటికి వెళ్ళినప్పుడు, ఆంటీ మువ్వల్ని మెడ్రాసు ఎప్పుడు వెళ్తున్నారని అడిగింది. నేను చెప్పాను. శ్రుతేమో 'ఆంటీ మువ్వా రావూ' అంది. అప్పుడేమో ఆంటీ శ్రుతి నెత్తుకుని ముద్దు పెట్టుకుని, 'మీరు రమ్మంటే' వస్తానంది మేమిద్దరమూ రమ్మన్నాముగా... కాని..."

"ఊఁ కాని?"

"ఫో నాన్నా... నీకేం తెలీదు. నేంచెప్తే వస్తుందేంటి? మేము చిన్నపిల్లలంగా — ఎవరైనా చిన్నపిల్లలు చెప్తే వస్తారేంటి? పెద్దవాళ్ళు పిలిస్తేనే వస్తారు. మనింట్లో అందరికంటే పెద్ద నువ్వేగా? నువ్వు పిలిస్తే వస్తుంది. ఆంటీ వస్తే ఎంత బావుంటుందో?" అంది శ్రుతి గారాబంగా.

"అవును. కథలు చెప్తుంది—పాటలు పాడుతుంది" శ్రుతి వంత పాడింది.

"లేకపోతే అక్కడ మాకు బోరు కొడుతుంది" మళ్ళీ అంది శ్రుతి.

"ఎందుకు బోరు కొడుతుంది? నేను లేనూ?"

"నువ్వు మాతో, ఎప్పుడూ ఆడవుగా? కాసేపాడి వూరుకుంటావు" ఋంగమూతి పెట్టింది.

"రా—నాన్నా— అడుగు—రమ్మని" చెయ్యి పట్టి లాగింది.

"నేను రమ్మన్నా రాకపోతే?"

"వస్తుంది — తప్పకుండా వస్తుంది — నువ్వే చూస్తావుగా?" అంటూనే రివ్వున పరిగెత్తింది ఎదురింట్లోకి శ్రుతి.

* * *

బాబుని ఉయ్యాల్లో వేసి వూపుతూ పాడుతోంది గీతిక. అడగాల్సింది—చెప్పాల్సింది కూడా మర్చిపోయి, మైమరిచి నిలబడి పోయింది— శ్రుతి పాట వింటూ.

శ్రుతి చెయ్యిపట్టుకుని మెల్లిగా లోపలికి నడిచి వచ్చిన చరణ్ — వాకిట్లో కూచుని వున్న రావుగారికి నమస్కారం చేశాడు.

'కూచో—బాబూ'. కూచున్నాడు చరణ్.

కాసేపు మౌనంగా వుండిపోయిన చరణ్ అన్నాడు "మీ అమ్మాయికి అభ్యంతరం లేకపోతే నాకు మీ అమ్మాయి సహాయ— సహకారాలు కావాలి" అని ఆగి— ఈ మాట చెప్పి పోవడానికి వచ్చాను" అన్నాడు చరణ్.

"బాబూ... చరణ్... ఎంత మంచి రోజయ్యా ఇవాళ..." ఆ పైన ఇంక మాట్లాడ లేకపోయాడాయన.


అప్పటికేలేచిన చరణ్ "గీతిక..." అన్నాడు.

"లోపల వుంది వెళ్ళు బాబూ—"

బాబు నిద్రపోయాడు. పాట ఆగింది. లోపలికొచ్చాడు చరణ్. తలెత్తి చూసింది గీతిక. శ్రుతి చెంగున గెంతి గీతికని పట్టుకుని

"ఆంటీ—నిన్ను రమ్మని చెప్పడానికి నాన్న వచ్చారు" అంది సంబరంగా.

"అవును గీతికా...నిన్ను అభ్యర్థించడానికి వచ్చాను. ఈ పిల్లలకి తల్లివి కమ్మనడగడానికి వచ్చాను, కేవలం పిల్లకోసం ఒప్పుకోవా — గీతికా? నేను స్వార్థంతో అడుగుతున్నానని అనుకుంటున్నావు గదూ? ఇది నిన్ను అన్యాయం చెయ్యడమే— కానీ— కానీ నీ అండ నాకెంతో అవసరం అనిపించింది. నీ చేతుల్లో నా పిల్లలు చల్లగా పెరుగుతారనిపించింది. నాకు మీ నాన్నగారు పెట్టిన ఆశతో అత్యాశ కలిగింది. దాన్ని అడియాస చెయ్యకమ్మా, ప్లీజ్..."



"ఏమిటి నాన్నా! ఆంటీని మనతో రమ్మని అడగడానికి వచ్చి — ఏమిటేమిటో మాట్లాడుతావు?" శృతి అడిగింది అర్థంగాక.

గీతిక శృతిని దగ్గరికి తీసుకుని తల నిమురుతూ చిరునవ్వు నవ్వింది.

33

పొద్దున్నే హడావిడిగా వెళ్ళిపోయిన తండ్రి ఆంటీతో కలిసి ఇంట్లో అడుగు పెట్టడంతో చప్పట్లు కొట్టారు శృతి — కృతి గూడా! ఆంటీ యిక మనింట్లోనే వుండిపోతుందని చెప్పినప్పుడు నమ్మలేకపోయారు.

అతి క్లుప్తంగా భర్త ఇంట అడుగు పెట్టిన గీతిక మర్నాటి ప్రయాణానికి అన్నీ సర్దింది. చాలా అలసటగావుంది కొత్త ఇంట్లోకి వచ్చిన భావమే కలగడం లేదామెకి. ఎన్నోఏళ్ళుగా ఈ ఇంట్లోనే వున్నట్టుగా వుంది రామూ — రాజమ్మ గీతిక కూడానే తిరుగుతున్నారు. వాళ్ళకెంతో సంతోషంగావుంది. ఆ రాత్రి మంచం మీద కూర్చుని చేతులు కట్టుకుని పల్లవి ఫొటో వంకే తదేకంగా చూస్తున్నాడు చరణ్. అతడికి ఆ పెళ్ళి సంఘటనలు గుర్తుకొస్తున్నాయి. పక్కన మరో మంచమ్మీద గాఢ నిద్రపోతున్న పిల్లల మధ్యనుంచి లేచివచ్చి గీతిక అతడికి ఎదురుగా కూర్చుంది.

"నామీద కోపం ఇంకా తగ్గలేదు కదూ?" అడిగాడు చరణ్

"మీ మీద నా కసలు కోపం లేనేలేదు.

రాగలహరి

కేవలం జాలి మాత్రమే. కానీ ఒక్కటి మాత్రం చెప్పదలుచుకున్నాను నేను ఎవరి బలవంతం వల్లనూ ఈ పిల్లలకి తల్లిని కాలేదు. కాలేను గూడా! నాకు మనస్ఫూర్తిగా ఇష్టపడే అయ్యాను. వీళ్ళనింక తీర్చిదిద్దే బాధ్యత నాది ... మీరు నిశ్చింతగా వుండచ్చు. శృతీ-కృతీ-గీతిక లాగా ఎప్పుడూ కారు కానివ్వను. దానికి మీ సహకారం కావాలి."

"ఏమిటో నీ మాటలు అర్థం కావడం లేదు."

"నాలో ఈ అభిప్రాయం శాశ్వతంగా నిలవాలంటే, నాలో స్వార్థపరత్వం లేకుండా వుండాలంటే... నాకు పిల్లలు కలగకుండా వుండాలి. దానికి మీరు ఒప్పుకోవాలి" నిర్భయంగా—నిస్సంకోచంగా చెప్తున్న ఈ మాటలకి ఆశ్చర్యపోయాడు చరణ్

"ఏమిటీ విస్మయం గీతికా? ఇది ఒక విధంగా త్యాగం అవుతుంది. ప్రతి ఆడదీ కోరుకునే మాతృత్వం నీకు వద్దా?"

"ఎందుకు వద్దు? శృతి, కృతీ లేరూ?"

"గీతికా వద్దు. ఇప్పటికే నన్ను చేసుకుని నీ జీవితం అన్యాయమయింది. రెండో పెళ్ళివాణ్ణి నేను..."

"నా జీవితం అన్యాయమయిందని— ఆ పసికందులను అన్యాయం చెయ్యనా? నా కంటూ నా పిల్లలువుంటే నేను మళ్ళీ నా సవతి తల్లిలాగే అవుతాను. శృతి కృతి— గీతికలవుతారు. అసలీ ప్రపంచంలో గీతికలే వుండకూడదు. అట్లాంటి జీవితం అసలెవరికీ వద్దు." కళ్ళ నీళ్ళు తిరిగాయి గీతికకి.

"నే నెంత కూరుణి గీతికా ... నిన్ను మొదటి రోజే ఏడిపిస్తున్నాను ... నవ్వులతో మొదలవ్వాల్సిన రోజు ఇది..." ఆమె కన్నీరు తుడిచాడు చరణ్.

* * *

"ఆంటీ నువ్వింక నిజంగా ఇక్కడే వుంటావా?" నీళ్ళు పోస్తున్న గీతికతో అంది కృతి.

"ఊరినించి వచ్చేశాక వెళ్ళిపోవుకదూ?" అడిగింది శృతి కూడా!

"లేదమ్మా వెళను గా— నేనొక మాట చెప్పనా? మీరిద్దరూ ఇకనించీ నన్ను 'ఆంటీ' అనగూడదు."

"మరి?" ఇద్దరూ ఒకేసారి అడిగారు.

"అమ్మా!"—అని పిలవాలి సరేనా?

ఆశ్చర్యంగా చూస్తూ తలలూపారు

"అమ్మా! మన పేరు భలే కలిశాయి కదూ— అన్నీ సంగీతంలోవే ... శృతి, కృతి, పల్లవి, గీతిక, చరణ్..." అంది శృతి — అప్పుడే అమ్మా అనే పిలుపుని వుపయోగిస్తూ!

"అవును తల్లీ...సంగీతంలో...పల్లవి లేని గీతమే లేదు. గీతంలో చరణం వుండి తీరాలి. ఆ గీతాన్ని ఎవరో ఒకరు వెలుగులోకి తేవాలి కదా? దానినే కృతి అంటారు ఇంక గీతానికి అసలు సంగీతానికే శృతిలేనిది అందమేలేదు."

అర్థం గాకపోయినా విస్ఫారిత నేత్రాలతో చూస్తుండిపోయారు పిల్లలు.

"ఏమిటి పిల్లలకి బోధిస్తున్నావు— పొద్దున్నే?" అన్న చరణ్‌కి

"రాగలహరి—" అని సమాధానమిస్తూ నవ్వింది గీతిక!

(సమాప్తం)

అంకితం

పూజ్యులు, నా పితృసమానులు, ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి - కళాప్రపూర్ణ డా॥ దాశరథిగారికి నమస్సులతో—

— పుణ్యశీలాప్రసాద్

ముళ్ళు తొలిగాయి

—చివుకుల పురుషోత్తం

(గత సంచిక తరువాయి)

రాధ పుట్టింటికి చేరి రెండు నెలలు అయింది. తండ్రీ, తల్లీ, చెల్లెళ్ళు, తమ్ముళ్ళు ఉన్నా రాధకు పుట్టింటిలో బొత్తిగా తోచడం లేదు. 'పుట్టింటిలో నీకు అసలు తోచదు' అని రాజశేఖరం అన్న మాటలు రాధకు ధ్రువీకరిస్తున్నాయి. ఒక వారం రోజులు రాధను పుట్టింట్లో అంతా గౌరవించారు. అనుక్షణం చుట్టుకు చుట్టుకుని తిరిగారు, అంతా. ఆ తరువాత ఇక రాధను పట్టించుకోవడం మానివేశారు. తల్లీ, తండ్రీ మళ్ళీ రాజశేఖరం దగ్గరకు వెళ్ళిపొమ్మని కొన్నాళ్ళు సలహాలు ఇచ్చారు. రాధ మొండి పట్టు పట్టడంతో ఇక ఎవ్వరూ రాధను పట్టించుకోలేదు.

రాధ పుట్టిల్లు చేరిన నెల రోజుల దాకా సుప్రభాదేవి దగ్గర నుండి వెంట వెంటనే రాధకు ఉత్తరాలు అందాయి. రాజశేఖరం గడ్డం, మీసాలు పెంచాడని, ఆఫీసుకు సక్రమంగా పోవడం లేదనీ సుప్రభాదేవి వ్రాసిన జాబులను ఆనందంగా చదువుకుంది, రాధ. ఇక రాజశేఖరం వచ్చి తనను బ్రతిమాలి ఇంటికి తీసుకొని పోవడానికి ఎన్నాళ్ళో పట్టదని ఆత్రంగా రాజశేఖరం రాకకు ఎదురుచూసింది రాధ. రాజశేఖరంకు, తనకు కలిగిన పొరపొచ్చాలలో 'తన తప్పు' కొంత ఉన్నట్టు అనిపించింది, రాధకు. అయినా రాజశేఖరంముందు తన పొరపాట్లు ఒప్పుకుంటే ఇంక జీవితాంతం అతడికి చులకన అయిపోతుంది గనుక, తన పొరపాటు ఒప్పుకోకూడదని నిర్ణయించుకుంది. ఈ తడవ ఈ గొడవ తేలిపోతే ఇక ఇలాంటి పొరపాటు చేయనని మనస్సులో అనుకుంది రాధ.

కానీ, సుప్రభాదేవి మొదటి నెలలో చాలా సార్లు రాజశేఖరం గురించి రాధకు వ్రాసింది. నెలరోజులుగా రాధకు సుప్రభాదేవి నుండి జాబులు రావడం లేదు. జాబులు ఎందుకు రావడం లేదా! సుప్రభాదేవి ఎందుకు వ్రాయడం లేదా? అని కలవరపడి పోయింది రాధ. తనే రాజశేఖరం దగ్గరకి వెళ్ళాలి అని ఒకటి రెండుసార్లు అనిపించినా అతను రమ్మని జాబు వ్రాయంది, తను వెళ్తే, రాజశేఖరం ముందు పల్చన అయిపోతుందని ఆ భావాన్ని అణగ ద్రొక్కింది, రాధ.

ఇంతలో ఒకనాడు, రాజశేఖరం నుండి రిజిష్టర్ కవర్ ఒకటి అందింది రాధకు. అందులో రాధకు, రాజశేఖరం విడాకులు ఇవ్వబోతున్నాడని సారాంశం ఉంది. ఆ నోటీసును చూశాక రాధ, తీవ్రంగా ఆవేశపడి పోయింది. 'ఆయనకు తన నుండి విడాకులు కావాలంటే, ఇచ్చి పారేస్తాను'— అన్నది తల్లితో, తండ్రితో. వారు కొంత వరకు రాధకు సంయమనాన్ని నేర్పబోయారు గాని, రాధ తన పట్టు విడవలేదు.

కోర్టులో విడాకులయుద్ధానికి సిద్ధపడుతూ ఉద్యోగ ప్రయత్నంలో పడిపోయింది రాధ. ఆ ప్రయత్నంలో రాధ నిమగ్నురాలై ఉండగా ఒకరోజున రాధకు, సుబ్బమ్మ దగ్గర నుండి ఒక కవర్ వచ్చింది. రాధ కవర్‌ను ఆత్రంగా విప్పి చదివింది.

చి. ల. సౌ. రాధను దీవించి సుబ్బమ్మ రాయునది—

అమ్మా రాధా! నీవు హఠాత్తుగా, మీ పుట్టింటికి ఎందుకు వెళ్ళావో, తరువాత అర్థం అయింది. 'మొగుడ్నొదిలెయ్!' 'తాళిబొట్టును తెంచెయ్!' అని ప్రచారం చేసేదాన్ని, కొంపలో చేర్చవద్దంటే, నామాట వినకపోతివి.

నీవు వెళ్ళాక మీ ఆయన నెలరోజుల పాటు గడ్డం పెంచుకుని దేవదాసు ఫోజులో తయారయ్యాడు. ఎలా కలిసిందో— సుప్రభాదేవికీ, మీ ఆయనకీ—కలిసింది! సుప్రభాదేవి ఆఫీసుకు శెలవు పెట్టింది. ఇద్దరూ, చిలుకా గోరింకల్లాగా షికార్లు చేస్తున్నారు. విడాకుల కేసు తేలిపోయాక, ఉద్యోగానికి రాజీనామాచేసి, తనూ, రాజశేఖరం పెండ్లి



చేసుకుంటారని, సుప్రభాదేవి అందరికీ చెప్పున్నది.

నా సలహా ఏమంటే, నీవు తక్షణం ఇక్కడికి వచ్చి, నీ కాపురం సరిచేసుకో! అనవసరపు పట్టుదలలతో నీ నిండు జీవితాన్ని పాడు చేసుకోకు! తరువాత నీ ఇష్టం. రాజశేఖరాన్ని పోగొట్టుకుంటే, నీ జీవితమంతా దుఃఖమయం అవుతుంది ఇది శాపం కాదు అనుభవజ్ఞురాలి సలహా. పాటించడం మంచిది.

— సుబ్బమ్మ

సుబ్బమ్మ లేఖ చదవగానే, రాధ ఆవేశంతో, కోపంతో చిన్నముక్కలు చేసింది. మరుక్షణం సూట్‌కేస్ సర్దుకుని, బయలు దేరి, తన భర్త ఇంటికి చేరింది.

రాజశేఖరం ఇంట్లో హాలులో కుర్చీలో పేపర్ను చదువుతూ, ఎవరో వచ్చిన అలికిడి వినరాగా, పేపర్లో నుండి ముఖాన్ని బయటకు పెట్టి, సూట్‌కేసుతో వచ్చిన రాధను చూసి, గుబుక్కున పేపర్ను ముఖానికి అడ్డంగా పెట్టుకున్నాడు రాజశేఖరం తనను నిర్లక్ష్యం చేసినందుకు, రాధకు ఒళ్ళు మండింది. సూట్‌కేస్ నీసి రాజశేఖరం నెత్తిన వేసి కొట్టాలన్న భావం రాధ మనస్సులో చోటు చేసుకొని, బలవంతంగా దానిని అణచుకొని, ఏకాగ్రతగా స్నానం చేసి, వంటింటి గుమ్మం దగ్గర ఉన్న సుప్రభాదేవి కనుపించడంతో రాధ సూట్‌కేసును తీసుకుని వంటింటిలోకి నడిచింది.

రాధను చూసిన సుప్రభాదేవి క్షణకాలం ఆశ్చర్యంతో నిలబడిపోయింది. మరుక్షణం తేరుకుని, 'ఓ రాధా!

మబ్బులు తొలిగాయి

నీవా ?'' అంటూ గ్యాస్ పొయ్యిమీద అన్నాన్ని దించి, గ్యాస్ ఆఫ్ చేసింది.

సుప్రభాదేవిని ఎన్నోమాటలు అనాలని అనుకున్న రాధ, క్షణం మూగబోయి అఖరుకు తేరుకుని అన్నది 'ఏంటిదంతా ?' అని.

' రాజశేఖరం గార్కి, హోటల్ మెతుకులు పడడంలేదు. అందుకని, అతడికి ఇంట్లోనే, అన్నం వండి పెడుతున్నాను !'' అన్నది సుప్రభాదేవి.

''అన్నం వండి పెడుతున్నావా ! ఇంకా ?...'' అన్న ప్రశ్న, రాధ మనస్సులో పుట్టింది గాని, నోటివెంట రాలేదు.


నోటమాట రాక నిర్విణ్ణురాలైన రాధను చూసి, సుప్రభాదేవి, రాధ చేతిలోని సూట్‌కేసును తీసి క్రిందపెట్టి, ''రా! మాట్లాడు కుందాం !'' అని, తన పోర్షన్‌లోకి తోవ తీసింది.

రాధ యాంత్రికంగా సుప్రభాదేవి వెంట వెళుతుంటే, సుబ్బమ్మ, ఆమె భర్త చెవులు రిక్కించుకుని వింటున్నారు, తమ పోర్షన్‌లో నుండి ఇంటికి నాల్గువైపులా ఉన్న కాంపౌండ్ వాల్‌కు చెవులు అతికించి, వింటున్నారు చుట్టుప్రక్కల అమ్మలక్కలు.

''ఎన్నాళ్ళనుంచి ఇలా వంటపెట్టావటగా ?'' అడిగింది రాధ.

''బానే ఉన్నా ! నెలావదిహేనురోజులు అయ్యింది ఆఁ! నీవుమళ్ళీ వస్తావనుకోలేదు!''

రాధకు గుండెల్లో అగ్నిపర్వతాలు పగులుతున్నా, ఆ వేడినంతా మాటల్లో పెట్టి సుప్రభాదేవి మీదకు ప్రయోగించాలని,



ఆరాటపడుతుంటే, సరియైన మాటలు చిక్కక, నిస్సహాయంగా వణుకుతున్నది

''రాధా! కొత్త నవల రాస్తున్నాను చూశావా ?'' అంటూ, ఒకబొత్తి కాగితాలను రాధ చేతికి ఇచ్చింది. రాధ మొదటి పేజీలో పెద్దక్షరాలలో ఉన్న టైటిల్‌చదువుకుంది. ఆ నవల పేరు ''దాంపత్యంలో తెనెదివిటీలు!''

''ఓ ! కొత్తగాకం నవల రాస్తున్నానన్న మాట ! ''మొగుడ్నొదిలెయ్ ! తాళిబొట్టును తెంపేయ్!'' అని రాసిన నీవే 'దాంపత్యంలోని తెనెదివిటీలు' అన్న నవల రాస్తున్నావా?'' ఉక్రోషంగా అడిగింది రాధ

''ఓ ! అదా నీ గొడవ ? చెప్పు ! ఆ పాత నవలలన్నీ సామాజిక వ్యవస్థ, దాంపత్యాన్ని గురించిన అవగాహనలేని కాలంలో రాశాను!'' అంటూ దూరంగా వున్న కొత్త పుస్తకాన్ని తెచ్చి, రాధ చేతిలో పెట్టింది సుప్రభాదేవి

''ఏంటిది ?'' బిత్తరపోతూ అడిగింది రాధ

''ఇది 'తాళిబొట్టును తెంపేయ్!' అన్న నవల ద్వితీయ ముద్రణ కాపీ ! అందులో సరికొత్త ముందు మాట రాశాను. చదువు ''

రాధ పేజీలను తిప్పి, సరిక్రొత్త ముందు మాటను ఆశ్చర్యంగా చదివింది-

''.. ఈ రచయిత్రి ఈ నవలను, ఐదేండ్ల క్రింద రాసింది. ఆ వయస్సులో రచయిత్రి కేవలం కన్నెపిల్ల మనస్సుతో ఆలోచించి వ్రాసిన నవల ఇది రచయిత్రికి ఆనాడు సెక్స్ అంటే, చాలా అశాస్త్రీయమైన, దురవగాహన ఉండేది ! సెక్స్‌లో పురుషుడు స్త్రీని హింసిస్తాడన్న భయం ఉండేది ! సెక్స్‌అంటే రౌడీ వెధవలు, ఆడపిల్లలతో బలవంతంగా చేసే తప్పుపని అనుకునేది. భార్యాభర్తల నడుమ మట్టుకు అటువంటి వెధవపని జరుగదని దృఢంగా నమ్మేది ! భార్య అంటే, అన్నం వండి పెట్టేదేనని, భర్త అంటే, సంపాదించుకుని వచ్చేవాడేనని, భావించేది. పిల్లలు కావాలనుకున్నవాళ్ళు ఆస్పత్రికి వెళ్ళి పిల్లలను తెచ్చుకుంటారని అనుకునేది ! ఇలాంటి అజ్ఞానాన్ని రచయిత్రి తలిదండ్రులు సామాజికులూ కలిసి రచయిత్రికి బలవంతంగా అంటగట్టి, రచయిత్రిని మానసికంగా ఎదగ కుండా చేశారు ఇలాంటి ముష్టి వ్యవస్థలో ఆ వయస్సులో రచయిత్రి భావాలు అంత కంటే గొప్పగా ఎలా ఉంటాయి ?

దానికితోడు, ఆనాడు రచయిత్రికి రెండు

పెండ్లి సంబంధాలు తప్పిపోయాయి— వరకట్నం ఇచ్చుకోనందున ఆ ఉక్రోషంతో రచయిత్రి ఈ నవలను వ్రాసింది..."

"ఎలా ఉంది? నా సరికొత్త ముందుమాట?" ఆత్రంగా అడిగింది సుప్రభాదేవి

"తగలబడ్డట్టుంది! వెనుక బుద్ధిలేక రాశానని ఇప్పుడు సిగ్గు లేకుండా చెప్పుకుంటున్నావా? మళ్ళీ ఇప్పుడు సిగ్గు లేకుండా రాశానని, రేపు బుద్ధి లేకుండా రాయనన్న నమ్మకం ఏమిటి? నీ నవలలు చదివి, నీవేదో స్త్రీ జనాభ్యుదయం చేస్తున్నావని, అదే నిజమనుకుని, నాలాటి వాళ్ళు కాపురాలు చెరుపుకుంటుంటే, మమ్మల్ని గంగలో ముంచి 'దాంపత్యంలో [illegible]' అన్న నవల రాస్తున్నావా? ఇన్నాళ్ళ నీ భావాలను నెత్తిన వేసుకుని మోసిన మమ్మల్ని, చవటలని నిరూపిస్తావా?"

"ఏం చెయ్యను నన్ను? ఇప్పుడో కొత్త సామాజిక స్పృహ కలిగింది. సెక్సు అంటే దురభిప్రాయాలు పెరిగిపోయాయి! కొత్త దృష్టి ఏర్పడింది. స్త్రీ సెక్సు వాంఛలు వైవాహిక జీవితంలోనే నెరవేరాయన్న జ్ఞానం కలిగింది."

"అమ్మో! అమ్మో! నా కొంప ముంచావటే? చెప్పు? ఎవరు నీకు సెక్సు మీద దురభిప్రాయాలు తొలగించింది? నా మొగుడేనా?"

"ఇంకా నీ మొగుడేంటి? రాజశేఖరంగారు నీకు విడాకుల నోటీసు పంపారు. నీవూ విడాకులను ఆమోదిస్తూ అన్సర్ పడేశావు. విడాకుల కేసు తేలిపోగానే, ఇద్దరం పెండ్లి చేసుకుంటాం!"

ఇక రాధకు ఆవేశం ఆగక సుప్రభాదేవి మీద విరుచుకుపడి, పెద్దగా తిడుతూ, సుప్రభాదేవిని తంతూ, ఆమె జుట్టు పీకుతూ గోలచేసింది. ఆ సంకేతాన్నే అందుకున్న చుట్టుపక్కల అమ్మలక్కలూ, సుబ్బమ్మ, ఆమె భర్త సాంబయ్యా సుప్రభాదేవి ఇంటి ముందు గుమిగూడారు.

"అమ్మలారా! ఈ అన్యాయం చూడండి! ఈమె రచయిత్రినని పేరు పెట్టుకుని, ఛండాలపు రాతలు రాసి, నా మొగుడిని నాకు కాకుండా చేస్తున్నది. దీనికింత గడ్డిపెట్టి నా కాపురం నిల్పండి!" శోకాలు పెడుతూ, చుట్టూ చేరిన అమ్మలక్కలకు విన్నవించుకుంది రాధ.

కృత్రిమ గుండెకాయ

ఇంతవరకూ కృత్రిమ గుండెను ఎవరూ తయారుచేయలేదు. ఇటీవల వరకు కేవలం ఒక ఊహగానే వుంటున్న కృత్రిమ గుండెను తయారు చేయడానికి పశ్చిమజర్మనీ డాక్టర్లు ఘనవిజయాన్ని సాధించనున్నారు. ఈ డాక్టర్ల బృందం నాయకుడు ప్రొఫెసరు ఎమిల్ ఎస్ బూచెర్ట్ యిటీవల పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ కృత్రిమ గుండె కోసం జరుగుతున్న పరిశోధనలను వివరించారు. ఈ ప్రయోగాలలో, యిప్పటికే యీ బృందం ఒక కృత్రిమ గుండెను తయారుచేసి కొన్ని జంతువులలో అమర్చి పరిశీలించింది. జంతువులు యీ కృత్రిమ గుండెతో రెండువందల రోజులకు పైగా జీవించడంతో డాక్టర్లలో ఆశలు చిగురు తొడిగాయి. అయితే, యీ పరిశోధనలు యింకా ప్రాథమిక దశలోనే వున్నాయి. కృత్రిమ గుండెను నిర్మించడానికి అనువైన సింథెటిక్ పదార్థం కోసం అన్వేషిస్తున్నారు. ఈ అన్వేషణ పూర్తి అయితే, కృత్రిమ గుండె దాదాపు ఒక రూపం దాల్చినట్టేనని భావిస్తున్నారు. అయితే, అప్పటి వరకు ప్లాస్టిక్‌తో చేసిన గుండెలను 'హృదయ మార్పిడి' చికిత్సలకు ముందు కొంతకాలం తాత్కాలికంగా వుపయోగిస్తారు.

"సామాజికులారా! ఇది వరకట్నంతో మొగుడ్ని కొనుక్కుని, వాడ్ని కాల్చుకుతిని, వాడితో కాపురం చేయక, పుట్టింటికెళ్ళిపోయింది. పాపం, రాజశేఖరం గారు పత్నీ వియోగంతో అన్నం, నీళ్ళూ లేక అలమటించిపోతుంటే, వారికి నా ప్రేమను పంచిపెట్టి, వారిని మళ్ళీ మనిషిని చేశాను. ఇప్పుడు మా ప్రేమికులను విడదీయడానికి ఈ రాక్షసి ప్రయత్నిస్తున్నది. మీరు బూజుపట్టిన బూర్జువా భావాలతో ఆలోచించక, ఆధునికంగా ఆలోచించి, నాకు న్యాయం చేకూర్చండి!" అని సభికులను వేడుకుంది సుప్రభాదేవి.

చుట్టూ చేరిన అమ్మలక్కలు, తలా ఓమాటా అన్నారు. రాధ, సుప్రభాదేవి గొంతెత్తి తిట్టుకున్నారు. ఆఖరుకు చుట్టూ చేరిన వారిలో ఒకామె అన్నది—

"ఈ గొడవంతా ఎందుకు? పోయి ఈ చిచ్చుపెట్టినవాడ్నే నిలదీసి అడగండి!" అన్నది.

దాంతో అందరూ, రాజశేఖరం ఉన్న గదిలోకి వచ్చారు.

సుప్రభాదేవీ, రాధలు ముందు రాగా, అమ్మలక్కలు గుంపుగా వచ్చి రాజశేఖరం ముందు నిలబడ్డారు. రాజశేఖరం ఇంకా పేపర్లోకి ముఖం దూర్చాడు.

రాధ ఆవేశంగావచ్చి రాజశేఖరం చేతిలోని పేపర్‌ను లాగి చింపి, ముక్కలుచేసి పారేస్తూ "ఏమండీ! చెప్పండి! ఇరవై వేలు కట్నం ఇచ్చి మిమ్మలను సంతలో పసువును కొన్నట్టు కొన్నాను. అగ్నిసాక్షిగా వివాహం చేసుకున్నాను. నన్ను కాదని ఈ దగుల్బాజీముండ వెంట పడతారా? చెప్పండి!" అని నిలదీసింది రాధ.

"రాజశేఖర్! చెప్పు! ఈ రాక్షసి నిన్ను మనిషిలాగా చూడలేదు. ధనస్వామ్య వ్యవస్థలో నిన్ను ఈ రాక్షసి డబ్బు కట్నం అన్న బంధనాలతో బంధించి నాలాంటి అర్హులైన కన్నెలకు చిక్కకుండా నిన్ను వివాహ వ్యవస్థ అన్న సంకెళ్ళతో బంధించింది. కానీ నీ ఆలనా పాలనా చూడకుండా పుట్టింటికెళ్ళిపోయింది. సమయానికి నేనే తగిలి నిన్ను ప్రేమతో మనిషిని చేయకుండా ఉంటే, నీవు ఏమైపోయేవాడివి?" అన్నది సుప్రభాదేవి.

రాజశేఖరం ఇద్దరివంకా చూశాడు ఏటూ తేల్చుకోలేని నిస్సహాయస్థితిలో పడ్డాడు.

"అమ్మలారా! మీరు న్యాయం చెప్పండి! ఈ రాధ, రాజశేఖరాన్ని భర్తగా ఏ నాడూ గుర్తించలేదు. చెప్పిందిగా! సంతలో పశువును కొన్నట్టు కొన్నదట! మరి ఆ పశువుకు, వేళకింత మేత ఉందోలేదో చూసుకుందా? అంత ఖర్చుపెట్టిన పశువును కొన్నవాళ్ళు, దాని ఆలనా పాలనా చూడకుంటే ఆ పసువు కట్లువిప్పుకొని, పక్క పొలాల్లో పడదా?" ఆవేశంగా అన్నది సుప్రభాదేవి.

అమ్మలక్కల్లో ఒకామె రాజశేఖరాన్ని మందలిస్తూ "ఏమయ్యా! పెద్దమనిషీ! ఏంటీగొడవ? ఏదీ తేల్చి చెప్పవేం?" అన్నది.

"ఏం తేల్చి చెప్పమంటారు? ఒకామెను అగ్నిసాక్షిగా పెండ్లి చేసుకున్నాను. ఇంకొక

కొత్త రకం సైకిల్స్!

మడత మంచాలు, మడత కుర్చీలు మనకు తెలుసు. ప్రస్తుతం జపానులోని బ్రిడ్జిస్టోన్ సైకిల్ కంపెనీ వారు మడత సైకిళ్ళను తయారు చేశారు. దీనిని మడిచినపుడు దీని పొడవు 1.2 మీ, ఎత్తు 0.5 మీ. వుంటుంది. రవాణా చేయడానికి, అడ్డంగా వున్నపుడు మడిచి ప్రక్కన పెట్టటానికి వీలుగా వుంటుంది అవసరమైనపుడు విడదీసి ఉపయోగించవచ్చు. మడవటానికి లేక విప్పటానికి పరికరాలేమి అవసరంలేదు.

మబ్బులు తొలిగాయి

ఆమెను హృదయపూర్వకంగా ప్రేమించాను. వీరిద్దరూ నాకు రెండు కళ్ళతో సమానం. నాకూ ఏమీ తోచడంలేదు! ఇది మహిళా మహాయుగం! తాళిబొట్టును సమర్థిస్తారో, ప్రేమను సమర్థిస్తారో మీరే చెప్పండి. నన్నడిగితే నేనేం చెప్పను? ఇది మహిళా సమస్య! ఏదో ఒకటి మీరే తేల్చండి లేదా, రాజీగా రెండూ గొప్పవే అంటే–ఏం చేస్తాను? మహిళల నిర్ణయానికి తల వంచుతాను." అన్నాడు రాజశేఖరం, తమ్ముకున్న అభిప్రాయ కత్వంతో – ప్రత్యేకంగా రాధ వంక సాభిప్రాయంగా చూస్తూ.

దాంతో మళ్ళీ గొడవలు ప్రారంభమయ్యాయి. సుప్రభాదేవి, రాధలు జుట్టు జుట్టు పట్టుకుని, తన్నుకుంటూ గుంజుకుంటూ వాకిట్లోకి వెళ్ళారు. అప్పలక్కలు రెండు పక్షాలుగా మారి తగులాడు కుంటున్నారు.

ఇంటిపేపు ఇలా వాకిట్లో గొడవజరిగింది,

ఆ తరువాత, చిరిగిన చీరా రవికెతో, చెదరిన తల కట్టుతో, చేతులూ ముఖమూ విరని రక్తపు గీరలతో రాధ ఇంట్లో కొచ్చింది–రొప్పుతూ.

"రాధా! ఈ ఆధునిక యుగంలోగూడా ప్రేమ పిగిపోయిందా? తాళిబొట్టు గెలిచిందా?" అని అడిగాడు రాజశేఖరం – నిరాశగా, హీనంగా, దీనంగా, బాధగా నిస్పృహగా.

ప్రధానమంత్రి 20 అంశాల కార్యక్రమం

లక్షలాది కష్టజీవులకు వరప్రసాదం



శ్రీమతి ఇందిరాగాంధి (ప్రధానమంత్రి)



శ్రీ టి. అంజయ్య (ముఖ్యమంత్రి)

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించిన 20అంశాల ఆర్థిక కార్యక్రమం, రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సుస్థిరమైన ప్రగతికి సంకేతం. ఇది బడుగు వర్గాల అభివృద్ధికి జరుపుతున్న కృషిలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించింది. లక్షలాదిమంది బలహీనవర్గాల ప్రజలలో కొత్త ఆశలను చిగురింప జేసింది.

వాస్తవాలే ఇందుకు దర్పణం రికార్డుస్థాయిలో ఆహారోత్పత్తి :

1978—79లో రికార్డుస్థాయిలో 106.6 లక్షల టన్నుల ఆహారధాన్యాలను ఉత్పత్తి చేశారు. తుఫాను, దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినప్పటికీ తాత్కాలిక ప్రణాళికలను త్వరితగతిని అమలు జరపడంతో 79—80లో కనీసం 70 లక్షల టన్నులమేరకు ఉత్పత్తి సాధించగలిగారు.

ప్రజలకు చౌక వస్త్రాలు :

అరవై శాతం మంది చేనేత పనివారలను సహకార పరిధిలోకి తెచ్చారు.

1977—78లో 189 లక్షల చదరపు మీటర్ల చౌకవస్త్రాలను ఉత్పత్తిచేయగా 1978—79లో 2.3 లక్షలు 1979-80లో 330 లక్షల చదరపు మీటర్ల చౌక వస్త్రాలను ఉత్పత్తిచేసి ఇప్పుడు 388 కేంద్రాల ద్వారా ప్రజలకు పంపిణీ చేశారు.

చౌకధర దుకాణాల ద్వారా అత్యవసర సరుకులు :

ఇప్పుడు 22,009 చౌక ధర దుకాణాల ద్వారా ప్రజలకు అత్యవసర సరకులను సరఫరా చేస్తున్నారు.

భూ సంస్కరణలు :

రాష్ట్రంలో భూసంస్కరణలను తీవ్రతరంగా అమలు జరుపుతున్నారు. ఇందువల్ల 3.79 లక్షల ఎకరాల మిగులు భూమిని స్వాధీనం చేసుకున్నారు. 1,74,125 కుటుంబాలకు భూమి పంపిణీ చేశారు. వారిలో చాలావరకు షెడ్యూలు కులాలు, షెడ్యూలుతెగలు, వెనుకబడిన తరగతులవారు ఉన్నారు.

బలహీన వర్గాలకు ఇళ్ళు :

ఈ పథకాన్ని ద్విగుణీకృతోత్సాహంతో అమలు జరుపుతున్నారు. 2.5 లక్షల కుటుంబాలకు 5,000 కొత్త వాడలలో వసతి కల్పించారు. 12 లక్షల పేద కుటుంబాలకు ఇళ్ళ స్థలాలు కేటాయించారు.

డైరెక్టరు, సమాచార, పౌరసంబంధశాఖ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ప్రకటితము. DIPR NO, 940//Advt/CI-3 81

వారఫలం

27-3-1981 శుక్రవారం మొదలు 2-4-1981 గురువారం వరకు

మేషం : గోచార గ్రహస్థితిలో సంభవించిన కొన్ని మార్పులు మీకు అనుకూల ఫలాలను ప్రసాదిస్తాయి. ఆరోగ్య లోపం రాదు. కృషి చేయటానికి అనుకూల వారం. ధనాదాయం గల వారం. రాజకీయవాదులకు సుగమమైన వారం. లాటరీలలో లాభించే వారం. స్త్రీలకు : సుఖశాంతులు, ఉద్యోగంలో అనుకూలం, వృత్తిలో ప్రగతి సూచింపబడే వారం.

వృషభం : బంధువర్గీయులు, మిత్రులు, పరిచితులు, ఆప్తులు ఇల్లు చేరుతారు. కులాసాగా కాలక్షేపం చేయగలరు. భారీ వ్యాపారం ఫలదాయకం. సాహిత్య రంగావకాశాలున్నాయి. నూతన విశేషాలు తెలిసికొంటారు. స్త్రీలకు : కళారంగంలో అనుకూలత, విద్యావైజ్ఞానిక రంగంలో అభివృద్ధి చెప్పదగిన వారం. అప్రయత్నంగా ఆదాయం సంభవించు వారఫలం.

మిథునం : ఇంకా ఆరోగ్య లోపం పర్వేసర్వత్రా కనిపిస్తుంది. మోసానికి గురి కావలసి వస్తుంది మతిమరపు వలన వస్తువులో, వాహనమో, ధనమో పోగొట్టుకొనే అవకాశమున్నది. ఎంత శాంతంగా, జాగరూకతగా సంచరిస్తే అంత మేలు. స్త్రీలకు విద్యావిషయంగా అనుకూలం. చాలా మంది వృత్తిలో ప్రగతిని ఆశింపదగిన వారం. సాహిత్య కృషి కూడా ఫలవంతమే.

కర్కాటకం : సాహిత్య రంగంలో, ఆదాయకరమైన అవకాశాలు లభించడం, ఇంట శుభకార్యాలోచనలు జరపటం, బంధు గోష్ఠి, నూతన వస్తు సేకరణ ఇత్యాధి ఫలితాలు కలుగజేయు వారఫలం. స్త్రీలకు : కుటుంబానందం, ఉత్సాహం, దైవకార్యాచరణ, అప్రయత్నంగావిలువగల వస్తువులను సేకరించటమే వారఫలం.

సింహం : ఆరోగ్య లోపం చెప్పక తప్పదు. వయసు మీరినవారు ఇంకా జాగ్రత్త వహించాలి. వస్తువులు పోయే సూచన కూడా ఉన్నది. వగలు కొనాలనే ప్రయత్నము ఉంటుంది. కాని సాగి రాదు. పితృవర్గం వారితో ఏవో తగాదాలు రేకెత్తే సూచనలున్నాయి. కొందరకు రాజకీయంగా అనుకూలత, సాంఘిక సేవకు అవకాశ మున్నది. స్త్రీలకు, ఆనందం, పనులు కలిసిరావటం, కించిత్తు ఆదాయం గల వారం.

కన్య : దైవచింతన వలన, పెద్దల అనుభూతి వలన, మిత్రుల వలన, పత్రికా గౌరవం, సభా గౌరవం, ఒకానొక గృహసంబంధ విషయం పరిష్కరింపబడుటను గమనించగలరు. చాలమందికి క్రీడారంగంలో, విక్రయరంగాభివృద్ధి గల వారం. స్త్రీలకు : అనారోగ్య సూచనలు, విద్యాభంగ సూచనలు, వ్యవహారంలో ఇబ్బందులుండ గలవు.

తుల : అయినవారితో, ధన రూపమైన ఇబ్బందులుండగలవు. ఆదాయమున్నది గదా! అయినాలాభం? వ్యయం కూడా అధికమే. పెద్దల అనుభూతి, గౌరవార్హమైన పదవి లభించగలదు. ప్రయాణం చేయనున్నారు. లాభదాయకమే. స్త్రీలకు : విద్యావైజ్ఞానిక రంగాలలో మీకు ప్రగతి, అవకాశాలు లభింపనున్నవి. క్రీడారంగంలో విశేషం అధికం అవి గ్రహించండి.

వృశ్చికం : భూవిషయంగా నో, గృహ విషయంగా నో వివాదాలు చెలరేగవచ్చు. ఆదాయంలో కూడా లోపం ఏర్పడే వారం. వ్యాపారం చేయాలనే ఉబలాటం తీరే సమయం. భాగస్తులతో కలిసి వ్యాపారం చేయనున్నారు. ధనాదాయం గల వారం. స్త్రీలకు : మంచి అవకాశాలు అన్ని రంగాలలో ఏర్పడగలవు. క్రమంగా నిర్మాణ కార్యక్రమం నెరవేరగలదు.

ధనుస్సు : ఆదాయమున్నది. అవకాశాలు పలు రీతుల ఏర్పడనున్నవి. ఉత్తరాల మూలాన కొన్ని ముఖ్య వివరాలు తెలిసికోగలరు. ప్రోత్సాహ ప్రియులకు లొంగకండి. వ్యవహారరంగంలో మీకు అనుకూలత సంభవం. వ్యాపారం బాగా సాగే మార్గమున్నది. క్రయ విక్రయాలు సక్రమంగా జరిగిపోతాయి. స్త్రీలకు : ధనలాభమున్నది. ఉద్యోగం హాయిగా జరిగిపోనున్నది.

మకరం : చాల శ్రద్ధతో పనులు చక్కబెట్టుకోవలె. అవకాశాలు అధికంగా, అధికలాభదాయకంగా లభింపనున్నది. కృషి చేయండి. దూర బంధువుల మూలాన శుభకార్యానుకూల వార్తలు వినగలరు. కొందరకు క్రీడారంగానుభవం గల వారికి అనుకూలం ఏర్పడగలదు. స్త్రీలకు : ఉద్యోగ వృత్తులందు లాభదాయక వారం. రాజకీయంగా కొందరకు అనుకూలత గలదు.


కుంభం : భారీ వ్యాపారం బాగా సాగే అవకాశమున్నది. చిత్రరంగానుకూలత కొందరకు ఏర్పడనున్నది. రాజకీయంగా అవకాశాలు కొందరు సద్వినియోగం చేసుకోనున్నారు. మాటకు విలువ పెరుగుతుంది. స్త్రీలకు : కుటుంబానందం, వృత్తిలో పెంపు చెప్పదగి ఉన్నది.

మీనం : విలాస వస్తువులు కొంటారు. నాట్యంలో, సంగీతంలో ప్రవేశమున్న స్త్రీ పురుషులకు ఉత్సాహ ఫలప్రదాయక వారమే. ఆరోగ్య లోపం లేదు. స్త్రీలకు : ఉద్యోగానుకూలత, శుభ వార్తా ప్రవృత్తనలందగలవు. కళారంగ ఖ్యాతి, సభా గౌరవం కొందరకు, చెప్పదగిన వారం.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

Printed and Published by S. NageswaraRao at the Aadhra Patrika press, MallikarjunaRao Street, Gaadhinagar, Vijayawada-3, Editor : S. Radhakrishna


లాన్సర్
స్టెయిన్‌లెస్ బ్లేడు



ప్రతి క్షౌరములో మృదుత్వాన్ని సుఖాన్ని చేకూర్చటానికి

లాన్సర్ బ్లేడు యొక్క ప్రత్యేకముగా తయారు చేయబడిన పదునైన అంచులు ప్రతి క్షౌరాన్ని మృదువుగాను సుఖంగాను చేయడమేకాక ఎంతో తృప్తినిస్తుంది.

ఈ ఉదయమే లాన్సర్‌కు మారండి.



లాన్సర్ - మృదువుగా క్షౌరము చేయు బ్లేడు

మార్కెట్ చేయువారు : టి.టి. కృష్ణమాచారి అండ్ కో. మద్రాసు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ

Imageads-TTK-1274 Tel


"నేనెం మామూలు
మామిడికాయను
కాను
'ప్రియ' రుచుల
పెన్నిధిని!"
priya
"ప్రియ దృష్టిలో పడాలంటే ఏ మామిడి కాయ అయినా నిగనిగలాడుతూ నాలా కండ గలిగి ఉండాలి. అప్పుడే మేలయిన మసాలాలు, స్వచ్ఛమయిన నూనెల పొందు లభిస్తుంది. చక్కని ఆరోగ్య సూత్రాలతో, అధునాతన ఫాక్టరీలో రుచులెన్నో నింపుకొని మీ విందుకు వస్తాను. అందమయిన సీసాల్లో కళకళలాడుతూ మిమ్మల్ని ఆకర్షిస్తాను. అప్పుడే మీ నోరూరుతోంది. అదుగో... మరింత మాటలెందుకు ?"
వెల్లుల్లితోనూ, వెల్లుల్లి లేకుండానూ 'ప్రియ' పచ్చళ్లు 300, 650 గ్రాముల సీసాల్లో లభిస్తాయి.
• మామిడి కాయ • నిమ్మకాయ • గోంగూర
• అల్లం • టొమాటో
ప్రియ ఫుడ్స్
ప్రైవేట్ లిమిటెడ్
Marketed by:
MARGADARSI MARKETING
PRIVATE LIMITED
Eenadu Compound, Hyderabad. 500 004
ఎంతో రుచి... ఎంతో రుచి... ప్రియ



FDS KSDC 3022A TEL



జీవితం గడపాలి ! అప్పుడే నేను రెండేళ్ల వియోగం సుఖంగా భరించగలను !''

రామం ఉలిక్కిపడ్డాడు. మనసులో – తను అమెరికా వెళ్లడమే అమ్మా, నాన్నలకి బాధ కలిగిస్తోంది – దానికి తోడు లల్లితో తన పెళ్లి కూడా అంటే వాళ్ళు తట్టుకోలేరు ! ఆ సంగతే ఆమె మనసు నొప్పించకుండా అన్నాడు –

''రెండేళ్ల తరవాత నువ్వు నన్ను పెళ్లాడితే బాధపడరా ?'' అడిగింది.

''అప్పటికి వారి మనసులు గట్టిపడతాయి !''

''పోనీ ఓ పని చేద్దాం ! ఎవరికీ తెలీకుండా, అంటే మీ వాళ్లకి తెలీకుండా, విశాఖలో రిజిస్ట్రార్ ఆఫీసులో పెళ్లి చేసుకుందాం ! అమ్మ ఆ ఏర్పాట్లు చూసుకుంటుంది – నేను నర్సింగ్ ట్రెయినింగ్‌లో చేరతాను ! నువ్వు కొన్నాళ్లు విశాఖలో ఉండాలి కదా నీ స్కాలర్‌షిప్ ఏర్పాట్లకి ? ఒక ఇల్లు తీసుక ఉందాం నువ్వు వెళ్లిపోగానే నేను

స్పందన

ట్రెయినింగ్‌లో చేరడం జరుగుతుంది !''

ఈ సంగతి శాంతమ్మతో చెప్పగా ఆమె కూతురు మాటను బలపరిచింది. విశాఖలో ఆమె బంధువులున్నారు – ఆమె అక్కడికి వెళ్లి అన్ని ఏర్పాట్లూ చేస్తుంది – లల్లికి నర్స్ ట్రెయినింగ్‌కి సీటు దొరకడం కష్టం కాదు – పి. ఎస్సి. ఫస్ట్ క్లాస్‌లో పాసయింది – అందులోనూ నర్సింగ్‌కి క్రిష్టియన్లకి ప్రిఫరెన్సు ఇస్తారు !

రామం ఒక రోజల్లా ఆలోచించేడు ఏం చెప్పడమా అని – లల్లిని తప్ప మరో స్త్రీని పెళ్లి చేసుకొనే ప్రసక్తే లేదు ! కాబట్టి ఆ పని పూర్తి చేసుకొని అమెరికా వెళ్లడం మంచిదే కదా అనిపించింది.

మర్నాడు తన సమ్మతిని శాంతమ్మకి తెలియ జేసేడు.

25

మరో రెండేళ్ల తరవాత భారతదేశపు డాక్టర్ల జనాభాలో చేరబోయే శ్రీను, ఉత్త ఎం.బి.బి.ఎస్.తో తృప్తి పడడం ఇష్టంలేక, పి. జి. చెయ్యాలన్న కోరిక ఉండడం వల్ల, అందుకు కాబోయే మామగారే మదుపు పెట్టాలి కాబట్టి, ఎప్పుడు ఈ ఊరు వచ్చినా ఎక్కువ కాలం కాబోయే మామగారైన లాయర్ ప్రకాశరావు ఇంట్లో గడుపుతాడు.

పచ్చగా, పొడుగ్గా ఎదిగి, అందంగా, కను విందుగా కనిపించే తన కాబోయే అల్లుణ్ణి చూసి గర్వపడేవాడు ప్రకాశరావు. శ్రీనుని చూసి నప్పుడల్లా, ఎ. బి. పూర్తయ్యేవరకూ ఆగడానికి లేక ఈ మధ్యే మూడు ముళ్లూ వేయించడం మంచిదా అన్న ఆలోచనతో కొట్టుమిట్టాడే వాడాయన. తన డబ్బుతో డాక్టరీ పాసయి, తీరా పాసయినాక, ''నీ కూతుర్ని చేసుకోను పో !'' అంటే ? తనలోటాటు డాక్టరీ చదివే మరో పిల్లకి పుస్తె కట్టేడన్న నమ్మకం ఏమిటి ? ఎప్పుడో పెళ్లి చేసెయ్యాలి తప్పదు! మీనాక్షికీ పద్దెనిమిదేళ్లు వచ్చేయి. ఆ మూడు ముళ్లూ వేయించేస్తే తనకి విశ్రాంతి ! తను కొనుక్కుంటానని పెద్యాన్ను ఇచ్చిన వస్తువు తనదయిపోతుంది !

''ఏమోయ్ అల్లుడూ ! బాగున్నావా ? ఎప్పుడొచ్చేవ్ వైజాగ్‌నించి ? ప్రయికులూ గట్రా నడుస్తున్నాయేమిటి ?''

''ఇవాళ ఉదయమే వచ్చేనండి ! నాలుగు రోజులు శెలవలు కలిసొచ్చేయి !'' శ్రీను గౌరవంగా జవాబిస్తాడు.

వారిద్దరూ మెడికల్ కాలేజి పాలిటిక్సు చరిస్తూ ఉండగా, కాబోయే అత్తగారు రాధమ్మ వచ్చి పలకరిస్తుంది – ఒక పక్క కుశల ప్రశ్నలు వేస్తూనే మరో పక్క అల్లుణ్ణి చూసి మురిసి పోతుంది.

''అలా కబుర్లు చెప్పడమేనా, అల్లుడుకి ఫలహారం, కాఫీ ఏర్పాట్లు చేస్తావా ? మీనా ఏది ?'' ప్రకాశరావు భార్యకి హింటివ్వగా ...

''అయ్యో ! అల్లుడంటే మీకే అపేక్ష ఉన్నట్టూ, మా కెవరికీ లేనట్టూ ! రా బాబూ

తోపలికి! నీ చిట్టి మరదళ్ళు అదేపనిగా ప్రాణం తోడేస్తున్నారు! బావగారెప్పుడొస్తారు... ఎప్పుడొస్తారు! అని ... సినిమాకి నీతోనే తప్ప, మరెవ్వరితోనూ వెళ్ళరుట!"

"కాంపతీసి అందరూ బావనే పెళ్ళాడేస్తే రేమిటి?" అంటూ తన ఛలోక్తికి తనే నవ్వి, ఇంతలో గుమాస్తా వచ్చి ఎవరో పార్టీలు వచ్చేరని చెప్పగా ... "మేడమీదికి వెళ్ళు శ్రీనూ! నాకీ క్లయింట్లూ, గొడవా వదిలేదికాదు!" అంటూ ప్రకాశరావు రంగం నించి తప్పుకుంటాడు.

మేడమీద ఉన్న గదులు స్త్రీ జనానివే. ఒక డ్రాయింగ్ రూము. నాలుగు వేరు వేరు గదులు. అమ్మాయిల చదువూ, వసతీ మీదనే. బంధువులు వస్తే వారికొక గెస్ట్‌రూముంది స్త్రీ జనానికి.

ప్రకాశరావు ఆఫీసుగది, పడకగది, కొడుకులకి గదులు, డైనింగ్ గది, వంటగది, వంటమనిషికీ, పనిమనిషికీ గదులూ కిందనే.

శ్రీను మీదికి వెళ్ళగానే ఇద్దరు మరదళ్ళూ పట్టుకుంటారు కబుర్లకి. అమల మ్యాట్రిక్ ఫైనల్‌కి వచ్చింది. అరుణ తొమ్మిదోక్లాసు చదువుతోంది.

మీనాక్షి అతడితో ఎక్కువగ మాట్లాడేందుకు సిగ్గుపడుతుంది. దాగుంటే, అమలా అరుణా చేతుల పట్టుకు ఈడ్చుకువచ్చి ఎదురుగా సోఫాలో కూర్చో పెడతారు — మీనాక్షి తలదించుక కూర్చుంటుంది —

"ఏమిటమ్మా అంత సిగ్గు! బావగారు నీతో మాట్లాడ్డానికి వచ్చేరు... మాతో కాదు!" అమల మీనాక్షి తల ఎత్తుతుంది.

"ఎదురుగుండా భూతం ఉందని సిగ్గుపడుతోంది మీ అక్క!" శ్రీను మాటలు ప్రారంభించేడు.

మీనాక్షి చిరునవ్వు నవ్వి తల ఎత్తుతుంది... శ్రీను వేపు చూసి... "భూతం కనిపిస్తే సిగ్గుపడతారా? భయపడతారు కాని?" అంది.

"ఇవాళా రేపు ఆడపిల్లలు అలా కాదు! మనుషులను చూసి భయపడ్డం... భూతాలను చూసి సిగ్గుపడ్డం!"

ఆ చెణుకుకి, అందులో నవ్వు పుట్టించే సంగతున్నా మానినా అమలా, మీనాక్షి ఎక్కువ నవ్వుతారు.

"భూతం సినిమా ఆడుతోంది బావగారూ! తీసుకెళ్తారా? డ్రేక్యులా అని!" అమల అడిగింది.

అప్పుడు మీనాక్షి ఒక జోకు వేసింది... "వద్దే అమలా! మీ బావగారు జడుసుకొని పారిపోతారు హాల్లోంచి!"

"మీరు జడుసుగోరా?"

"భూతాలని చూసి ఆడపిల్లలు భయపడరని మీరేగా అన్నారు? కాబట్టి మగపిల్లలు భయపడతారన్న మాట!" మీనాక్షి చిరునవ్వుతో శ్రీను కళ్ళలోకి చూడగా...

"బాగా చిత్తు చేసేవే అక్కా బావగార్ని!" అంటూ అరుణ చప్పట్లు చరుస్తుంది.

"ఫరవాలేదు! అమ్మాయిగారికి తెలివితేటలున్నాయి!" శ్రీను అభినందనగా... అనగా...

"తెలివితేటలు లేకపోతే మీతో సొలగలమా సార్? ఎరువన్నా తెచ్చుకుంటాం అవసరం పడితే...!" మళ్ళా మీనాక్షే —

ఓ ఐదు నిముషాలిలా గడిచేసరికి మీనాక్షి తెచ్చిపెట్టుకున్న సిగ్గుని వదిలేసి కలుపుగోలుగా కబుర్లలోకి దిగుతుంది.


ఇంతలో అమ్మ కిందనించి కేక... "మీనా! ఫలహారం...కాఫీ పట్టుకెళ్ళవమ్మా!" పనిమనిషున్నా, అమ్మాయితో పంపడం ఆమెకి వేడుక — మీనాక్షి కిందకి వెళ్తుంది. కొంతసేపయ్యేక ట్రేలో నాలుగు ప్లేట్లతో వస్తుంది. ఒక్కో ప్లేట్లో రెండు స్వీట్లు, మిక్చరు ... పకోడి ...

బావగారంటే, తాము ఆడుకుందుకి, ఆనందించడానికి అమ్మా, నాన్నా తమకోసం తెచ్చిపెట్టిన బొమ్మ అన్నట్టు అమల, అరుణ కబుర్లు చెప్పేరు.

"ఇవాళ ఏ పిక్చర్‌కి తీసుకెళతారు? ఆ దెయ్యం పిక్చర్ తప్పించి?" అరుణ అడిగింది.

"రాజ్‌కపూర్ పిక్చర్‌కి వెళ్దాం!" మీనాక్షి నిశ్చయించింది.

"మీరు నలుగురూ వెళ్ళండి నాయనా!" రాధమ్మ అంది.



అప్పటికప్పుడు పక్కనున్న హోటల్ నించి తెప్పించినవి. ట్రేని టీపాయ్‌మీద ఉంచీ ఉంచగానే అమల తన ప్లేట్లోంచి ఒక స్వీటు తీసి బావగారి ప్లేట్లో వేసి, ఆ ప్లేటు అందిస్తుంది శ్రీనుకి!

"నేనివేం తినలేను! కాఫీ ఇవ్వండి చాలు!"

"కాఫీ ఇస్తాం సార్! హాస్టల్ మెస్‌లో తిండి తినలేక తినలేక చిక్కిపోయేరు! ఇవాళే హాస్పిటల్ నించి డిస్చార్జయిన పేషెంట్‌లా ఉన్నారు! ఇవన్నీ మీరు తినకపోతే మేం వదలం!" అంది అమల.

"పేషెంటు డైటుమీదుండాలి! ఇవన్నీ తినడానికి వీలుపడదు!" అంటూ శ్రీను తన ప్లేట్లోవి తక్కిన ప్లేట్లో సర్దబోగా, సంకుల సమరం ప్రారంభం ఔతుంది.

ఇంతలో కాఫీలు పట్టుకొని రాధమ్మ రాగానే సద్దుమణుగుతుంది.

"ఏం నాయనా, చదువూ అవీ బాగా సాగుతున్నాయా?"

"బాగానే సాగుతున్నాయండి!"

"చదువే మోకాని, 'అవి' బాగానే సాగుతున్నాయంటే అమ్మా...!" అమల... ఆటపట్టిస్తూ.

"చూడు నాయనా! ఇదీ పిల్ల వరస! పిల్ల అల్లరితో వేగలేకపోతున్నాననుకో!" ముసిముసి నవ్వులు నవ్వుతూ ఆమె.

"ఇదే కదండీ అల్లరిచేసే వయసు? వయసు మీదపడ్డాక అల్లరిచేస్తామంటే పిచ్చివాళ్ళంటారు!" శ్రీను, మరదళ్ళను సపోర్ట్ చేసేడు.

"థాంక్యూ బావగారూ!" అమల షేక్‌హేండిచ్చింది.

"అందరం వెళ్దామండి..." శ్రీను మాట వరసకన్నాడు.

"ఆయనకి తీరికుండదు... ఇంక సూర్యమా అతన్తో తైనాతిలా ఉండాలి... ఇవాళ వాడు వైజాగ్ వెళ్లేడు కోర్టు పనిమీద..."

అదీ నిజమే — ప్రకాశరావు కెప్పుడన్నా బుద్ధి పుడితే భార్యతో సహా సెకెండ్ షోకి వెళ్తాడు — అతనికి నచ్చిన పిక్చర్లూ, డైరెక్టర్లూ ఉన్న పిక్చర్ వస్తే, ఆఖరి షో రోజున, ఆఖరాటకి వెళ్ళి సావకాసంగా చూస్తాడు. బి. ఎన్. రెడ్డి, కె. వి. రెడ్డి అతని అభిమాన డైరెక్టర్లు తెలుగులో. వాళ్ళు డైరెక్టు చేసిన పిక్చర్ ఎప్పుడూ మిస్ అవడు. హిందీలో శాంతారామ్, షోరాబ్ మోడీ సినిమాలిష్టం — పృథ్వీరాజ్‌కపూర్, లీలా చిట్నిస్, దేవికారాణి అంటే ఇష్టం. ఇంగ్లీష్‌లో చాప్లిన్ పిక్చర్లు ఏ హొచ్చినా మిస్ అవడు — అతడి యౌవన కాలంలో అతడి ఇష్టాయిష్టాలను మరిచిపోకుండా, ఆ అభిరుచులు మారిపోకుండా కాపాడుకుంటూ ఉంటాడు.

పెద్దకొడుకు సూర్యం బి. ఏ. తర్వాత మద్రాస్‌లో బి. ఎల్. పాసయి, తండ్రితో కలిసి ప్రాక్టీసు చేస్తున్నాడు రెండేళ్ళయి.

రెండో కొడుకు కృష్ణమూర్తి మద్రాస్‌లో బి. ఎల్. చదువుతున్నాడు, బి.కాం పాసయ్యేక. అతడ్ని ఇన్‌కమ్‌టాక్స్ ప్రాక్టీస్‌లో పెట్టాలని తండ్రి అభిలాష.

మూడో కొడుకు సుబ్బారావుని మెడిసిన్ చదివించాలని సైన్స్‌గ్రూప్‌లో పెట్టేడు కాని, ఎంట్రెన్స్ పరీక్ష పోవడం వల్ల, విశాఖలో సీటు

స్పందన

వొరకలేదు. కాబట్టి డొనేషన్ కట్టి కాకినాడలో చేర్పడం జరిగింది మెడిసిన్‌లో.

వాళ్ళు ఈ ఊరు ఎప్పుడు వచ్చినా వాళ్ళ స్నేహితుల బృందాలు వేరు. అందువల్ల వారున్నా, చెల్లెళ్ళని తీసుకొని సినీమాలకి వెళ్ళరు. అందువల్ల శ్రీను రావడం అమ్మాయిలు ముగ్గురుకీ సినీమాలకీ, షికార్లకీ గ్రీన్. సిగ్నల్ !

"కారులో వెళ్ళండి నాయనా ... ! టిక్కెట్లకి మనిషిని పంపుతాను !" రాధమ్మ అంటుంది.

లీడింగ్ లాయర్ అవడంవల్ల స్టేటస్‌కోసం ఒక ఫోర్డ్ కారు కొన్నాడు ప్రకాశరావు నాలుగేళ్ళ క్రిందట. అది వైజాగ్ కలెక్టర్ కారయి ఉండేది. ఆయన కొత్తదే కొని, మూడేళ్ళు వాడి, వెళ్ళిపోతూ కొన్న ఖరీదుకే డిస్ట్రిక్ట్ ఎండ్ సెషన్స్ జడ్జికి అమ్మేసేడు. కార్ల మోడల్స్ మారిపోతూ ఉండడం వల్ల జడ్జీగారు ఫోర్డు అమ్మేసి కొత్త ఓల్డ్ మొబైల్ కొనుక్కుందామనుకున్నారు—విశాఖపట్నం రెగ్యులర్‌గా కేసులమీద వెళ్ళి వచ్చే ప్రకాశరావు, జడ్జిగార్ని మెప్పించడానికి జడ్జిగారు కొన్నఖరీదుకే ఆ పాతకారు కొనుక్కొచ్చేడు—కారు పాతదే కాని బ్రహ్మాండమైన కండిషన్‌లో ఉంది — కొన్నప్పుడెలా ఉందో ఇప్పుడూ అలానే ఉంది. దానికో డ్రయివరు — ఆ డ్రయివరు నెల్లాళ్ళూ లంఖణాలు చేసినట్టుంటాడు — ఏ నిముషాన కునికేస్తాడా అన్నట్టు ఆ శరీరం ఉంటుంది — డ్రయివరుకి నెలకి జీతం యాభై. తిండి ఇక్కడే — పేరుకి డ్రయివరేకాని, ఇంటికి కావల్సిన సామాన్లూ, కూరా నారా తెచ్చిపెట్టడం దగ్గర్నించి, అమ్మాయిల్ని సినీమాలకి తీసుకవెళ్ళి తీసుకరావడం వరకూ పనులన్నీ అతడివే. పేరు అప్పలస్వామి - స్వామీ అని పిలుస్తారందరూ —

"ఎందుకండీ ? హాయిగా నడుచుకపోతాం... కబుర్లు చెప్పుకుంటూ ! టిక్కెట్లు అక్కడనే తీసుకుంటాలెండి !" అని శ్రీను-అతడి కిష్టెడ్నించీ ఇల్లరికం అల్లుడన్న ముద్ర పడిపోవడం ఇష్టం లేదు — కాస్త తన వ్యక్తిగత అభిరుచులు నిలబెట్టు కుందుకి చూస్తాడు —

కాని తర్జనభర్జన నడుస్తుంది — ఆఖరికి కారులో వెళ్ళడానికే నిశ్చయం ఔతుంది — టిక్కెట్లు కూడా తనని తియ్యనివ్వదు రాధమ్మ — డ్రయివరు వెళ్ళి బాల్కనీ టిక్కెట్లు కొని పట్టుకవస్తాడు — న్యూస్‌రీల్ ప్రారంభం అయ్యేక సావధానంగా నలుగురూ వెళ్ళి హాల్లో కూర్చుంటారు — ఎవరికి కూడా మాటవరసకన్నా చంపాకుమారి అంటూ శ్రీనుకి ఒక చెల్లెలుందీ... ఆమెను కూడా తీసుక వెళ్తే బాగుంటుందని తోచదు — శ్రీను తను కాబోయే అల్లుడే కాని, తక్కిన కుటుంబం అంతా దూరంగా ఉండవల్సిందే అన్న భావన... శ్రీనుకన్నా, చంపాని కూడా తీసుకవెళ్తే బాగుంటుందని పించదు — తన కుటుంబాన్ని వీరితో కలపడానికతడి కెందుకో ఇష్టముండదు ... రెండు కుటుంబాలూ రెండు ధృవాలు ! ఆ ధృవం ఈ ధృవం కలియడం అంటూ జరగదు ! వీరి వేషభాషలూ, అలవాట్లూ వేరు... తమ వేషభాషలూ, అలవాట్లూ వేరు. వీరి ఆలోచన దృక్పథం వేరు, తమ ఇంటివారి ఆలోచనా దృక్పథం వేరు — తమ కుటుంబంలో నాన్నకి ఎప్పుడూ రెండు పూటలా తిండి ఎలా తెచ్చిపెట్టడం అన్న సమస్యతోనే అయిపోతుంది. బతికి బట్ట కట్టడానికి ఆకలి పులితో నిరంతర సంగ్రామం. అంతేకాక వీధిని పడిపోకుండా, ఒకరిని చెయ్యిజాచి అడక్కుండా, మర్యాద కాపాడుకుందుకి ప్రయత్నం, పిల్లలకి చదువు సంధ్యలు చెప్పించి వారి కాళ్ళమీద వారు నిలబడేటట్టు చెయ్యాలన్న నిరంతర కృషి ! ప్రకాశరావు ఇంట్లో ఆ బాధ లేదు. తండ్రి కొంత ఆర్జించిపెడితే, ప్రకాశరావు దాన్ని విస్తరింప జేసేడు — తిండి గురించి వారెప్పుడూ ఆలోచించరు. వారెప్పుడూ ఆలోచించేది తమ హోదా పెంచుకుందా మనే ఊళ్ళో — డబ్బు, నగలు, ఖరీదయిన చీరలు, పెద్ద ఇళ్ళు, ప్రత్యేకమైన క్లబ్బులలో సభ్యత్వం, రాజకీయ పలుకుబడి... వీటి గురించే ఈ కుటుంబ సభ్యులు నిరంతరం కొట్టుమిట్టులాడతారు — తాను ఈ కుటుంబంలోని మీనాక్షిని పెళ్ళి చేసుకున్నాక తను ఏ ధృవానికి చెందుతాడో ? చదువుకి మామగారి డబ్బే అవసరం... అదయ్యాక ప్రాక్టీసుకి అతడి డబ్బే అవసరం అవుతుంది అంటే తను దిగువ మధ్య తరగతిని వదిలి, పై మధ్య తరగతి జీవితంలోకి అడుగుపెట్టే ప్రయత్నమా ఇదంతా ? బతికున్న ప్రతి ప్రాణీ సుఖం కోసమే ప్రయత్నిస్తుందన్న సిద్ధాంతం నిజమేనేమో ?

ఆ రోజు కాబోయే భార్య మీనాక్షితోనూ, మరదళ్ళతోనూ సినీమాకి వెళ్ళి, తిరిగి వచ్చేక కాబోయే మామగారింటే భోజనం చేసి రాత్రి పదిగంటలకి ఇంటికి కాలినడకని (కారు వద్దని చెప్పేడు ఇంటికి తిరిగి వెళ్ళడానికి) వచ్చిన శ్రీనుని తల్లి అడిగింది ... "ఏంరా బాబూ ఇంత ఆలస్యం? కాళ్ళూ, చేతులూ కడుక్కో ! నీ కిష్టమని పాటోళీ, వంకాయ పచ్చిపులుసూ చేసేను !" ఆ గొంతులో నిర్యాదులేదు, ఆప్యాయత తప్ప.

"వాళ్ళ ఇంట్లో భోజనం చెయ్యందీ వదల్లేదమ్మా ! ... సినీమాకి రమ్మని బలవంతం చేస్తే వెళ్ళక తప్పలేదు !" అన్నాడు. ఈ మాటలు చెప్పడానికి శ్రీను సిగ్గుపడలేదు. తనకి ఇష్టం ఉండీ సినీమాకి వెళ్ళడం కాని, వారింట భోజనం చెయ్యడం కాని చేస్తున్నాడా ? ఇవన్నీ వారి కుటుంబంతో స్నేహ సంబంధాల రీత్యా చెయ్యవలసి వస్తోంది తన చదువుకి వారు డబ్బు పెట్టడానికీ, వారి పిల్లని తను పెళ్ళాడ్డానికీ ఒప్పుకున్నప్పుడు తను కొంతవరకూ వారి మాట పాటించవల్సిందే.

ఇంట్లో చంపా, నాన్నా అప్పుడే పడుకున్నారు. రామం కూడా పడుకున్నాడు. అమ్మ నిట్టూర్చింది. . "చంపాని కూడా తీసుక వెళ్ళలేకపోయేవా శ్రీనూ...! నువ్వు అదేదో ఆ హిందీ సినీమాకి తీసుక వెళ్తావని ఒకటే సంబరపడింది !"

"వాళ్ళదంతా అదో తరహా అమ్మా ! చంపా వారి మధ్య ఫ్రీగా ఉండలేదు! రేపు తీసుకవెళ్తానుగా వేరేగా ? పాటోళీ ఒక ప్లేట్లో వేసి ఇవ్వమ్మా ... తింటాను !" అని అనగానే ఆమె సంబరపడుతూ ఆ పని చేస్తుంది.

"రామం అమెరికా వెళ్ళిపోతాడ్రటా ! ఎంత కాళ్ళావేళ్ళా పడ్డా వినలేదు ... రేపు విశాఖపట్నం వెళ్ళి ఆ కాగితాలేవో సంతకాలు పెడతాడుట ! చేతికి అందుకొచ్చి బరువు తగ్గిస్తారు కొడుకులు, అనుకుంటే మీ నాయన ఆశలు ఏమీ తీర్చడంలేదు మీరు ! మా బతుకులింతే కామోసు !" విచారంగా అందామె.

"అమెరికాలో స్కాలర్‌షిప్ దొరకడం సులభం కాదమ్మా ! అన్నయ్య అక్కడ సెటిలయితే నా మెడిసిన్ చదువయ్యేక నేనూ అక్కడికి వెళ్ళొచ్చు! ఈ దరిద్రం తీరిపోతుందమ్మా ... మీరూ, చంపా కూడా మాతోనే ఉంటారు !" మళ్ళా తన ఆనంద మార్గాన్వేషనే శ్రీనుకి!

"ఈ ఊరు వదిలి మేం ఎక్కడికీ వెళ్ళం! అది మాత్రం నిజం !" ఆమె ఖచ్చితంగా చెప్పింది !

(ఇంకా ఉంది)


ఎక్కడా? ఎక్కడ? ఏదీ?

రోమ్ రహీమ్ జేమ్స్
నేనూ నువ్వూ అతనూ -
మనమంతా అన్నా తమ్ముళ్ళం
మనదంతా ఒకే రక్తం
మనమంతా ఒక కుటుంబం
చేవగల చేదోడువాదోడుగా
అతనూ ఆమే నేనూ
నువ్వూ పూలలాగా
దండలో పూసలలాగా
శతాబ్దాలుగా బతికాం హాయిగా
కానీ,
వారి రాకతో వచ్చింది
పోయేకాలం, కాని, పోలేదు వారు

పోగనే వారు మనలను విడచి
అదుగో
అప్పుడే అవతరించింది
జాతీయ సమైక్యతాపదం
భావంగా ప్రారంభమై
పేలవమైన ద్వేషాన్ని క్రౌర్యాన్ని
ద్వేషాన్ని ఆవేగాన్ని ఆవేశాన్ని
పెంపొందించి ప్రోత్సహించి
పూసింది రాజకీయ రంగు
కులాలను జోడించి మతాలను
మేళవించి మేజావాణీ చేసింది

జాతీయ సమైక్యతా నువ్వెక్కడ ?
సమైక్యతా యేమైనావు నువ్వు ?
గాంధి సమాధిలో దాగావా ?
నెహ్రూజీ గ్రంథాలలో దాగావా ?
చెట్టా పట్టాలోయ్ చెల్లెళ్ళారా !
చేదోడువాదోడోయ్ తమ్ముళ్ళారా
ఇక్కడే ఇప్పుడేనోయ్ మనందరం
ఒకటైనాం ఒక జాతయినాం
ఒక కులం వాళ్ళమైనాం తిరిగి
ఇదే మన తరతరాల కథండోయ్
ఇదే మన పురాణాల ఘోషండోయ్
ఇదే మన ప్రాణమండోయ్.

— వి. యస్. అవధాని



చట్టబద్ధమైన హెచ్చరిక:
సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం
STATUTORY WARNING:
CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH


1 రూపాయికి 10*

*గరిష్ఠ ధర స్థానిక పన్నులను అనుసరించి


CASVS-238-234 TI

మెయిన్ డీలరు : మెస్సర్స్ ఉమా ఏజన్సీస్ కడప – 516001


(గత సంచిక తరువాయి)


దుర్యోధనా! నాసర్వసైన్యాధి పత్యమున సంగరము
సాగునన్నాళ్ళు నీ కర్ణుడు వాని పుత్ర మిత్ర అమాత్య
బంధు సహితముగ యుద్ధమున పాల్గొనరాదు
అలాగే పితామహా


తాతగారు! అమోఘమైన
వ్యూహం పన్నండి. అది చూసే
సరికే పాండవులకు హడలు
పుట్టాలి.
అలాగే సుయోధనా.
పడమర ముఖముగ
మన వ్యూహము పన్ను
చున్నాను చూడు.
4-121
679


4-122
680
మొదటి వరుసలో తాటి చెట్టు గుర్తు జండాగల భీష్ముని రథం, వేదిక గుర్తు జండా గల ద్రోణుని రథం నిల్చాయి. భీష్ముని కోవల ప్రక్క వృషభ ధ్వజుడైన కృపాచార్యుని రథం వాని ప్రక్క కుచ్చుతోక కేతువుగాగల అశ్వత్థామ రథం నిల్చాయి ద్రోణుని కావలప్రక్క అరటి చెట్టు గుర్తు జండాగల రథంపై శల్యుడు అతని ప్రక్క రథంలో కృతవర్మ నిల్చారు వీరివెనుక వెనుగుపై దుర్యోధనుడు. వానికిరుప్రక్కల వానితమ్ముల రథాలు నిల్చాయి.


వారి ప్రక్కల బాహ్లీక సోమదత్త భూరిశ్రవసులును, రారాజుకు ముందుగ సుశర్మ మొదలుగాగల సంశప్తకులు పదివేల్వురు నిల్చిరి అక్కడక్కడ తక్కిన వారు వారి వారి కవసరమగు గజబలంబులు నిల్పిరి.... ....


గజబలంబులకు బాసటగా అరదంబుల
ననేకంబుల నిల్పిరి.... ....
[ఇంకా ఉంది]
4-124
682

తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగ్రొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దిన పత్రిక పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు, గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్, హైద్రాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.

✦ డాక్టర్ సలహాలు ✦

డా॥ కె. వెంకటేశ్వరరావు

పి. ఐ డి — ఏలూరు

నాకు గత మూడు నెలలుగా కుడికాలు వాడం పైనుంచి పాదంవరకు వాచినది జ్వరం రావటంగాని, గజ్జల్లో బిళ్ళగాని లేవు. వాపువద్ద కొంచము దురద వున్నది. జిల్లా వైద్య కేంద్రములో వాపు వచ్చిన నాలుగు రోజులకు 'మైక్రో ఫైలేరియా'కు నైట్ బ్లడ్ టెస్ట్ చేయించాము. నెగిటివ్ రిపోర్ట్ వచ్చింది. దీనికి ఏమి చెయ్యాలి ?

★ పాదంలో వాపు రావటానికి చాలా కారణాలున్నాయి వాటిలో ప్రథమం ఫైలేరియా. ఒకసారి బ్లడ్ టెస్ట్‌లో నెగిటివ్ అని వచ్చినా తిరిగి చేయించటం మంచిది.

రెండవది "సెల్యులయిటిస్". దీనికి కూడా స్వల్పంగానైనా జ్వరం ఉంటుంది. మూడవది హార్ట్ ఫెయిల్యూర్. హృదయంలోని కుడి భాగం సక్రమంగ పనిచేయకపోతే పాదం వాయటం జరుగుతుంది.

వైద్యులు ప్రత్యక్షగా పరిశోధించి రోగం నిర్థారణ చేయవలసి ఉంటుంది.

జి. ఆర్. — వినుకొండ

మా స్నేహితుడొకడు చాలా సన్నగా వుంటాడు. లావు అవటానికి ఎన్నో ప్రయత్నాలు చేసాడు ఎన్నో మందులు వాడాడు. ఆహార లోపం లేదు. అతను లావు అవ్వాలంటే ఏమి చెయ్యాలి ?

★ కొందరి శరీర తత్వాన్ననుసరించి లావుగా ఉండటం అనేదిగాని సన్నగా ఉండటం అనేదిగాని జరుగుతుంది. ఎంత ఆహారం తిన్నాగాని, వ్యాయామం చేసినాగని, మందులు వేసుకొన్నా లావు అవటం జరుగదు.

కొన్ని సంవత్సరాలపాటు సన్నగా ఉండి తర్వాత కొందరు లావు అవటం జరుగుతుంది. ఏ రోగం లేకుండా, వారి పనులు వారు చేసుకొంటూ, ఆహారం మొదలయినవి మామూలుగా తీసుకొంటూ ఉండేవారిని అలా వదలివేయటం శ్రేయస్కరం.

కె. వి. పి. — విడపనకల్లు

నా వయస్సు 23 సంవత్సరములు. నాకు కుడి కంటి గుడ్డుమీద గుల్ల ఏర్పడినది. రెండు, మూడుసార్లు డాక్టరుకి చూపించి మందులు వాడాను. కాని ప్రయోజనము కనిపించలేదు. ఈ గుల్ల ఏర్పడటంవల్ల కంటి గుడ్డుకి ఏమైనా ప్రమాదమా ?

★ కంటి భాగంలో కురుపులు ఏర్పడటం చాలా కారణాలవల్ల జరుగుతుంది. ముఖ్యంగా అడపాదడపా ఇన్‌ఫెక్షన్ ఏర్పడటంవల్ల యిలా జరుగుతుంది చిన్నపిల్లలలో నల్ల "గుడ్డు" (కార్నియా)కి పక్కగా ఎర్రని కురుపు ఏర్పడటం జరుగవచ్చును, అది ట్యూబర్క్యులోసిస్‌వల్లగాని, కడుపులోని క్రిములవల్లగాని ఏర్పడుతుంది.

నిపుణులైన నేత్ర వైద్యులకి చూపించి వారి సలహా ప్రకారం చేయుటం అవసరం కంటి భాగంలోని నల్ల 'గుడ్డు' (కార్నియా)లో కురుపు ఏర్పడితే తెల్లని మచ్చ నిరంతరంగా ఏర్పడుతుంది.

బి. వి. ఆర్. — రాజమండ్రి

నేను మూడు సంవత్సరములనుండి ఫిస్టులాతో చాలా బాధపడుతున్నాను. ఎన్ని మందులు వాడినా వాపు తగ్గటలేదు. చితికిన తరువాత బాధ కొంచెము తగ్గుతోంది. వాపు తరచుగా వస్తున్నది.

★ ఆసన ద్వారం ప్రక్కన కురుపు లేచి అది ఆసన మార్గం (ఏనల్ కెనాల్)లోనూ, ఆసన ద్వారానికి బయట ప్రదేశంలోను పగలటంవల్ల ఫిస్టులా ఏర్పడుతుంది. ఆ ప్రదేశం మలంతో కలుషితమవుతూ ఉండటం వల్లనే ఈ కురుపు మానటానికి ఆలస్యం అవుతుంది. ఈ ఫిస్టులా ఉన్నవారికి మందులకన్నా శస్త్రచికిత్సవల్ల బాగు అయ్యే అవకాశం ఉన్నది. అంతవరకూ నెప్పి మొదలయినవి రాకుండా ఆయింట్‌మెంట్లు, లోనికి యాంటీ బయాటిక్ మాత్రలు వాడటం మంచిది. ●

సామాన్యుని సణుగుడు

సైకిలెక్క గలవా?...

ఈ తరం మాట "కొరత". ఏ దడగండి — లాకేత్వపు పాల్ని దక్కొమ్ము — జవాబుగా వొస్తుంది మన దేశంలో... దండిగా పండినా, రోడ్డువారా ధాన్యం బస్తాలు ఎండకీ, వానకీ తడుస్తున్నా — తిండి కొరత తప్పదు — క్రిష్ణా నీళ్లకీ గోదావరి నీళ్లకి కూడా విల వలేదు... ఈ ప్రాంతంలో కూడా కూరగాయలు దొరకవు... రూపాయి మార్చి చిల్లర అడగలేం!

తెనుగువాడికి గోంగూరప్పచ్చడి యిష్టం అన్న అపవాదు వుంది. కాని వాడికి కొత్త యిష్టం మసాలా దోసెలు, వాడికి మహా యిష్టం మిరపకాయ బజ్జీలు — వాడికి యిష్టం కాకాహోటేలు సమోసాలు మరియు మిక్కిలి రుచికరమగు ఎన్నో కప్పుల "చాయ" (అంటే "టీ")

తెనుగువాడికి గొప్పలు చెప్పడం సరదా... చైనా దేశంలో ఎక్కడపడితే అక్కడ వుమ్మేయడం— అక్కడి ప్రజల [అంటే అంతా కార్మికులేగా ? నురేం చేస్తారు అన్నాడో కాపటలిస్టు] అలవాటుట!

ఈ విషయం — యిప్పుడు మనం అందరం మహనీయునిగా తల్చుకుంటున్న "పట్టాభి సీతారామయ్యగారు ది గ్రేట్" ఓ చోట రాశారు. అమ్మయ్య! చైనావాడితో పోలిక మనకి ఒకటి దొరికింది... వుమ్మడం, చీదడం, యింకా యింకా నెం. 1; నెం. 2 ల. ఎక్కడపడితే అక్కడ, ముఖ్యంగా ఎదుటివాడి యింటి ప్రక్కన పొరుగువాడి గడప ప్రక్కన యిరుగువాడి యింటి సమీపాన, నడిరోడ్డుమీద చెయ్యడం మనవాళ్ల కిష్టం — అసలు తెనుగువాడి హాబీ "ఉమ్ముట ?!" అనిపిస్తూంటుంది!


'కొరత' సంగతి చెప్పకుంటూ, ఏమాత్రం కొరత లేని విషయాల్లోకి వెళ్లిపోతున్నాం — మసాల దోశెలు తినడానికి డబ్బులు కొరత! ఆటోరిక్షాకి, టాక్సీ బండికి పెట్రోలు కొరత కనుక వాటిమీదెక్కడం — ఎక్కి వూరిమీద తిరగడంకన్నా బెజవాడలోనో గుంటూరులోనో చిన్నసైజు సన్మానం చేయించుకోడం చౌక.

దౌర్భాగ్యదేశంలో 'రిక్షా' ఎక్కడం లగ్జరీ — సిటీబస్ ఎక్కడం పనిష్మెంట్ — నడవడం దుఃఖం. స్కూటర్ ఎక్కాలంటే డాలర్లు కావాలి; లేదా 'నల్లడబ్బు' మూటలు కావాలి. పోనీ "మోపెడ్" బండీ కొందామా అంటే దాని "నల్లరేటు" రెట్టింపయ్యెన్ గదా! సామాన్యుడికి నోరూరిందంటే చాలు ఏదైనా కొండెక్కి కూర్చుంటుంది. కటకటా! గవర్నమెంట్‌వారు "పెట్రోలు"ను ఆదా చెయ్యమంటారు! అసలు వాళ్ల సొంత "బాకా" సహా ఏదీ ఆదా చెయ్యరు — మసాలా దోసెలకి బదులు మిరపకాయ బజ్జీలు తినమని చెప్పడం తేలికకాని మిరపకాయ బజ్జీల రేటును కంట్రోలు చెయ్యడం సులువా ? అదీ కష్టమే... పైగా గవర్నమెంటువారు "యూరియా" రేటు పెంచారు — గన్నీ బ్యాగ్‌లమీద టాక్సు వేశారు — ఎన్. జీ. వోలకి ఆరు రోజులు ఆఫీసు పెట్టారు — న్యూఢిల్లీకి ప్రిన్స్‌చార్లెస్ వొచ్చాడు — కావున మిరపకాయల రేటు పెరిగింది అని దుకాణదారుడు దారుణంగా సంజాయిషీ యిచ్చాడనుకోండి — మనం మిరపకాయబజ్జీ తినకుండా గుడ్లనీరు క్రుక్కుకోవాలి తప్ప మారు మాటాడలేము! ఇంతకీ చెప్పొచ్చేదేమిటయ్యా అంటే... 'ఇంధన'మును సొంత ధనమువలె వాడుకోవాలి అన్న గవర్నమెంట్ వారి నినాదమునకు కొన్ని సూచనలు — అసలు మంత్రులు కార్లు వాడటం తగ్గించాలి. గవర్నమెంటు ఆఫీసర్‌లు కూడా జీపుల వాడకం తగ్గించాలి... పశ్చిమ జర్మనీలాంటి దేశంలో ఆరోగ్యాన్ని ఎక్కువ చెయ్యడం కోసం పెట్రోలు తక్కువ వాడటం కోసం — మోటార్‌సైకిళ్లకి మోటారుకార్లకి గుడ్‌బై చెప్పమంటున్నారుట. సైకిళ్లను "త్రొక్కుట" మీద ప్రత్యేక తరగతులు డిప్లొమాలు గట్రా యిస్తున్నారుట! ట్రాఫిక్ రూల్సు మారుస్తున్నారుట! — సైకిల్‌మీద వెళ్లడానికి నామోషీ పడకండి "అంటున్నారుట — హాయిగా పెళ్లాం పిల్లలతో ఏ వాతావరణ కాలుష్యం లేని రీతిలో సైకిల్‌పై బజారుకి పొండు — అంటున్నారుట! మన ఎమ్. యల్. ఏ.లు, ఎమ్. పి.లు, గవర్నమెంటు ఆఫీసర్‌లు అందరూ, ఒక్క పత్రికా విలేఖరుల బృందాలను తీసుకు పోయేటప్పుడు తప్ప — తతిమ్మా సమయాల్లో ఎందుకు సైకిళ్లని వాడకూడదు ? అని వో పత్రికా రచయిత అడిగాడు. మానేజర్‌లు, యజమానులు, వర్కర్‌లు అంతా యీల పాటలు పాడుతూ సైకిల్ 'రంయ్'నా త్రొక్కుకుంటూ వుంటే సమసమాజ స్థాపన యీ కర్మభూమిపై కూడా సాధ్యం కాదా? అన్నది మీమాంస!

కారు అలవెన్సులు రద్దు చేయాలి. కారు సప్లయులు రద్దు చేయాలి. సైకిళ్లమీదనే తిరగండి అంటూ ఆకాశవాణి వారు ప్రచారం చేస్తే కాలక్షేపంగా ఉండదూ ? ... రేడియోలో ఆకుపచ్చని వృక్షాలుమీద చేస్తున్న ప్రచారంతోపాటు మరికొన్ని యీ మాదిరి ప్రకటన్లు ఏల చేయించరాదూ ?— మీ "మరుగు దొడ్లు" మీవి. వాటిని వాడండి — ఇరుగు పొరుగు గుమ్మాలు మీ మరుగు దొడ్లు కావు. వాటిని మీ కాలకృత్యములకై వాడుకొనకండి! — చెత్తను కుండీలలో వేయుడు — రోడ్డు మీద ఉమ్మకండి. రోడ్డువారగా ఉమ్మండి". — సిటీ బస్సులో సిగరెట్ త్రాగుట ప్రజాస్వామ్య విరుద్ధం లాంటివి కూడా ప్రచారం చెయ్యొచ్చును ... తెనుగు సినిమా పాటలు వేస్తూ వాటిమధ్య యీ ప్రకటనలు చేస్తే — జనం మజాగా వింటారు — వినడమేనా ? — కొందరైనా పాటిస్తారు —


ఇంతకీ "సైకిళ్ళ" అందరూ ఎక్కితే వాటి ధర కూడా మోపెడ్‌లతో పోటీ పడుతుంది అంటారా!? ప్చ్!

/ విరాజి /



చల్లని మాట

జె. సుబ్బలక్ష్మి



ఏ వస్తువైనా శుభ్రంగా, అందంగా కనిపించాలి సుశీలకు. ఎక్కడివక్కడే పడేసి కూర్చోవడం ఆమెకు ఏమాత్రం నచ్చదు. ఓ గిన్నె మీద చిన్న మరక వుండడం గానీ, ఓ గుడ్డ మురికిగా ఉండడంగానీ ఆమె సహించదు. అందుకే విశ్రాంతి అయినా తీసుకోకుండా ఎక్కడి వస్తువు అక్కడ అందంగా సర్ది పెట్టడం ఆమె కలవాటు.

ఇంటికెవరు వచ్చినా ఆ ఇంటినీ, ఆమెనూ మెచ్చుకోకుండా ఉండలేరు.

'ఇల్లంటే సుశీలగారిఇల్లేనండీ. ఎంతశుచీ, ఎంతశుభత? ఆమె ఇంటిని అద్దంలా ఉంచుతుందంటే నమ్మండి' అని ఇరుగు పొరుగు అమ్మలక్కలు మాట్లాడుకోవడం సుశీల ఎన్నోసార్లు వింది.

—నిజమే. తను అందరి పొగడ్తలూ అందుకుంటోంది. కాని ఏం లాభం? భర్త నోటమ్మట ఒక మెచ్చుకోలు మాట కూడ వినలేదు ఎప్పుడూ. భర్త మెప్పు పొందలేపోయిన తరువాత బయటి వాళ్ళు ఎంత పొడితే మాత్రం ఏం లాభం?

ఆయన నోటినుంచి 'అబ్బ! ఎంతబాగుంది సుశీ.' అన్న ఒక్క చిన్న మాటకోసం తను ఎన్నాళ్ళగానో ఎదురుచూస్తోంది. కాని ఆయన మాత్రం అది గ్రహిస్తేగా? 'ఇంత చిన్న విషయం ఆయనకు ఎందుకు తట్టదో మరి?' అని అప్పుడప్పుడు ఆశ్చర్యపోయేది సుశీల.

ఆ రోజు సాయంకాలం శంకరం ఆఫీసునుంచి రాగానే 'స్టౌ' వెలిగించి కాఫీ పెట్టింది సుశీల. 'బట్టలు మార్చుకురండి. ఇక్కడే తీసుకుందురుగాని కాఫీ' అని వంటింట్లోంచే కేకేసింది.

శంకరం వంటింట్లోకొచ్చి పీట వాల్చుకుని కూర్చున్నాడు.

కాఫీ కప్పు అతని చేతి కందించి 'ఇక్కడెంతో చల్లగా ఉన్నట్టనిపిస్తోంది కదండీ?' అంది.

'అవును. అలాగే అనిపిస్తోంది' అన్నాడు శంకరం కాఫీ తాగుతూ.

సుశీల ఫక్కున నవ్వింది.

'ఎందుకలా నవ్వుతావు?'

"ఆ మాత్రం తెలుసుకోలేక పోయారేనని నవ్వొచ్చింది ఇవ్వాళ వంటిల్లు శుభ్రంగా కడిగానండీ. అందుకే ఇంత చల్లగా వుంది."

'ఓస్ ఇంతేకదా? నేనింకా ఏంకారణమో అనుకున్నాను!' అన్నాడు శంకరం.

సుశీల మనస్సు చివుక్కుమంది. "అంత తేలిగ్గా తీసిపారేయకపోతే 'అబ్బ! నేలంతా అద్దంలా మెరుస్తోంది సుశీ!' అని ఒక్క మాట అనకూడదూ? హుం ... ఇక ఎన్ని చెప్పినా ఆయనకర్థం కాదు. ఆయన దృష్టిలో తనకూ, తను కష్టపడి చేసిన పనులకూ పైసా విలువకూడా లేదు." అనుకుందామె. "ఇంతకీ తనేమంత పెద్ద ప్రతిఫలం కోరిందని? రెక్కలు ముక్కలయ్యేలా శ్రమపడి చేసిన పనిని ఆయన గుర్తించాలనీ, మనస్ఫూర్తిగా ఒక 'చల్లని మాట' అనాలనీ ఆశించింది. అంతేగా? దాంతో తనకు ఎంతో తృప్తి లభించి, ఇంకా పనిచేయాలన్న ఉత్సాహం కూడా కలుగుతుంది. ఇది ఎందుకు ఆయన ఆలోచించరు?"

* * *

ఆ రోజు ఆదివారం. సుశీల నిద్రలేచేసరికి ఉదయం ఆరున్నరయింది. కాఫీ పని ముగించి, పిల్లలకు నీళ్ళుపోసి, తనూ స్నానం చేసి వంట మొదలెట్టేసరికి ఎనిమిది దాటి పోయింది. భోజనానికెక్కడ ఆలస్యమయి పోతుందోనన్న భయంతో పాటు 'సండే స్పెషల్' ఏదన్నా చేయకపోతే శంకరం ఊరుకోడు.

పిల్లలిద్దరూ ముందు గదిలో కూర్చుని చదువుకుంటున్నారు శంకరం స్నానాని కెళ్ళాడు. స్నానం పూర్తికాగానే బట్టల బీరువా దగ్గరికెళ్ళి తన బనీయన కోసం వెతుక్కున్న

అతనికి అది ఎంతకీ కనిపించలేదు. వెంటనే భార్య మీద కోపం వచ్చింది.

'సుశీ...నా బనియన్ ఎక్కడపెట్టావ్?' అని బిగ్గరగా అరిచాడు.

'అక్కడే బీరువాలో ఉంటుంది చూడండీ' అని తనూ ఉన్న చోటినుంచే సమాధానం చెప్పింది సుశీల.

'అసలీ బీరువాలో బట్టలు అంత సులభంగా దొరికేటట్టున్నాయా?' అంటూ శంకరం వంటింటి గుమ్మంలోకి వచ్చాడు.

'కాస్త సరిగ్గా చూడండీ, అందులోనే ఉంటుంది. నిన్ననేగా పెట్టింది.' ఇటు తిరక్కుండానే జవాబిచ్చింది సుశీల

'ఆఁ... పెట్టావ్ నీమొహం! అడ్డమైనవీ తీసుకొచ్చి ఆ బీరువాలో కుక్కకపోతే కాస్త జాగ్రత్తగా సర్దకూడదూ?'

'మధ్యాహ్నం సర్దుతాలెండి' శాంతంగానే అంది సుశీల.

'ఇంకా మధ్యాహ్నమంటున్నావా? మూడు రోజులుగా చూస్తున్నా... అది అలాగే తగలడింది. ఇక నిన్ను నమ్ముకుంటే లాభంలేదు. నేనే సర్దేస్తా...' అంటూ గబగబా హాల్లోకి వెళ్ళాడు.

సుశీల మాట్లాడ లేదు. మౌనంగా ఉండిపోయింది.

శంకరం బీరువాలోని బట్టలన్నీ కింద పడేశాడు. అవి అలా గుట్టలా పెరిగి పోయేసరికి అతనికి భయం పట్టుకుంది— ఇన్ని బట్టలు ఎలా సర్దడమా— అని.

ఉండబట్టలేక ఓ సారి హాల్లోకి తొంగి చూసింది సుశీల. బట్టల గుట్ట వెనకాల

చల్లని మాట

దిగాలుగాపడి కూర్చున్న భర్తను చూస్తుంటే ఆమెకు జాలీ, నవ్వూ వచ్చాయి.

ఉన్నట్టుండి శంకరం బుర్రలో ఒక ఆలోచన మెరిసింది అంతే! మరుక్షణంలో తన బట్టలను మాత్రం మడతనలక్కుండా జాగ్రత్తగా సర్దిపెట్టుకుని పిల్లలను కేకేశాడు.

'బాబూ, రమా! ఇలారండి. ఇవన్నీ కాస్త సర్దండి' అని ఆ పని వారికి పురమాయించి తను మెల్లగా జారుకున్నాడు.

ఇప్పుడు దిగాలుపడి కూర్చోవడం పిల్లల వంతయింది.

కాసేపలా కూర్చుని మెల్లగా అమ్మ దగ్గరికి పరిగెత్తాడు బాబు.

'అమ్మా... చూడవే. నాన్న బట్టలన్నీ ఎలా పారేశారో? ఇస్త్రీ మడతలన్నీ పాడుచేసి ఇప్పుడేమో మమ్మల్ని సర్దమంటున్నారు. మరి నేను చదువుకునేదెలాగమ్మా?'అన్నాడు.

అసలే చిరాగ్గా వున్న సుశీల ఈ మాట విని మరింత మండిపడింది.

'నన్నేం చేయమంటావురా? నేనేమైనా సర్దమన్నానా ఏమిటి?'

'అది కాదమ్మా ... బీరువా ఎలా వుంటే నాన్నకేమిటి చెప్పు? తనకు కావలసిన బట్టలేమిటో నిన్నడిగి తీసుకోరాదూ ? గొప్పగా సర్దుతానని చెప్పి, ఇప్పుడేమో మా నెత్తిన రుద్దారు.' ఏడుపు మొహం పెట్టాడు బాబు.

'సరేలే... ఇక వెళ్ళు.' అనేసి సుశీల మళ్ళీ తన పనిలో మునిగిపోయింది.

భోజనాలప్పుడు శంకరం నవ్వుతూ అన్నాడు— 'బీరువా ఎంత బాగా సర్దేశానో చూశావా? చూడకపోతే వెళ్ళి ఓసారిచూసిరా! ఈ కాస్త పనికి కూడా బద్ధకమే!'

సుశీల వినీ విననట్టు ఊరుకుంది. లోలోపల చాలా కోపంగా ఉందామెకు.

ఆమె నుండి సమాధానం రాకపోయేసరికి శంకరం మళ్ళీ 'నా మాట వినిపించుకున్నావా లేదా ?' అన్నాడు.

'బాగానే వినిపించుకున్నాను. మీరు చేశారంటే ఇక ఆ పని బాగాలేకపోవడంకూడానా? అవన్నీ తరువాత చూద్దాంగానీ ముందు భోంచేయండి. ఇప్పటికే ఆలస్యమైపోయింది' అంది సుశీల.

భోజనాలు పూర్తయ్యాయి. శంకరం హాల్లోకి వెళ్ళిపోయాడు.

కాసేపటికి వక్కపొడి కోసం హాల్లోకొచ్చిన సుశీలను—

'వంటింట్లో పనయిపోయిందా?' అని అడిగాడు శంకరం.

'ఎక్కడండీ... భోజనాలైతే మాత్రం అన్నీ అలాగే పడున్నాయి కదా! కంచాలెత్తాలి, వంటిల్లు సర్దాలి, అంట్లు తోముకోవాలి...' అంటూ వరసగా ఏకరువు పెట్టింది సుశీల.

'ఆఁ .. అదెంతపని... రెండు నిమిషాల్లో చేసి పారేయొచ్చు.' తేలిగ్గా అనేశాడు శంకరం.

'ఏమన్నారు ? రెండు నిమిషాల పనా?' ఆశ్చర్యంగా అడిగింది సుశీల.


'కాకపోతే ఐదు నిమిషాలు అంతేగా ?'

'అబ్బే... అంత కూడా ఎందుకులెండి. ఒక్క క్షణంలో అయిపోతుంది ' ఉక్రోషంతో అనేసి వెళ్ళిపోయింది సుశీల.

అన్ని పనులూ తెమిలేసరికి సరిగ్గా గంట పట్టింది. 'హమ్మయ్య' అనుకుంటూ హాల్లోకొచ్చి చాపమీద మేనువాల్చింది సుశీల.

—అయితే అలా ఎంతోసేపు విశ్రాంతి తీసుకోవడానికి వీల్లేదు. నాలుగ్గంటలకల్లా టిఫిన్ రెడీ చెయ్యాలి. అది కాగానే వంటపని. ఆరుగంటలయ్యేసరికి వంట పూర్తిచేసి అలవాటు ప్రకారం శంకరంతో షికారు బయలుదేరాలి పిల్లల్తో. ఏ ఒక్కటీ మానడానికి వీల్లేదాయె. అన్నీ సవ్యంగా జరిగితీరవలసిందే.

—ఇవన్నీ మగాళ్ళకెలా తెలుస్తాయి? తనిప్పుడు పట్టుమని ఓ గంటసేపు కూడా విశ్రాంతి తీసుకోదు. కాని శంకరం మాత్రం తాను మధ్యాహ్నమంతా నిద్రతోనే గడుపుతాననుకుంటాడు!



21 లక్షల క్రొత్త వ్యక్తులు గత సంవత్సరం డెట్ బిళ్లను వాడారు

దీనికి ఒక ప్రబల కారణం వుంది- డెట్ యొక్క ఉజ్వలమైన ఉతుకు

చల్లని మాట

—ఇలా అనుకుంటూ పడుకున్న సుశీల దృష్టి వాకిట్లో ఆరేసిన బట్టల మీదికి మళ్ళింది. తెల్లగా మెరిసిపోతూ గాలికి అల్లాడుతున్న ఆ బట్టలను చూస్తుంటే కొంగలబారు గుర్తుకొచ్చిందామెకు

ఉండబట్టలేక ఆ మాటే పక్కనే మంచంమీద పడుకున్న భర్తతో అంది సుశీల.

'ఇంట్లో వున్న సబ్బంతా అరగదీస్తే తెల్లబడకేం చేస్తాయి?' అన్నాడు శంకరం.

ఆ మాట ఆమెకు ముల్లులా గుచ్చుకుంది

'హుఁ... నాకన్నా పనిమనుషులే నయం లెండి వాళ్ళు చేసిన పనికి ప్రతిఫలమన్నా లభిస్తుంది' అందామె.

'అంటే ఇప్పుడు నువ్వు చేస్తున్న పనికి జీతం కావాలంటావు అంతేగా?'

సుశీలకు ఉక్రోషం ముంచుకొచ్చింది.

'ఏమిటండీ ఆ మాటలు? చేసిన పనికి ప్రతిఫలమంటే కేవలం డబ్బొక్కటే నను కుంటున్నారా?' భర్త మొహంలోకి సూటిగా చూస్తూ అంది సుశీల

'డబ్బు కాకపోతే చీర, అదీ కాకపోతే ఏదైనా కొత్త ఫేషను నగ. ఇవేగా నువ్వడిగేది?'

భర్త మాటలు విని కోపం యింకా ఎక్కువైందామెకు. కానీ జవాబు చెప్పక మౌనం వహించింది.

—ఛ! ఏంమనిషీయన? పెళ్ళయి యిన్నేళ్ళయినా భార్య మనసుని ఆ మాత్రం అర్థం చేసుకోలేని ఈయన మనస్తత్వాన్ని ఏమనాలి? ఇంట్లో అన్ని పనులూ చేసుకుంటూ, అందరికీ అన్నీ వేళకు సరిగ్గా అమర్చిపెడుతూ గృహిణి ధర్మాన్ని సక్రమంగా నిర్వహిస్తున్న స్త్రీ కోరేది ఉత్త డబ్బేనా? వాళ్ళకింకేమీ అక్కర్లేదా? భర్త నోటి నుంచి నాలుగు సానుభూతి వాక్యాలు వినాలని వాళ్ళకు ఉండదా?

పగలల్లా ఆఫీసులో కష్టపడి సాయంకాలానికి ఇంటికి చేరుకున్న భర్తను 'ఆఫీసులో ఇవ్వాళ పని ఎక్కువగా ఉంది కాబోలు, ఎంత అలసిపోయారో పాపం... ఓ కప్పు కాఫీతాగి కాసేపు హాయిగా విశ్రాంతి తీసుకోండి' అని భార్య ఒక్క మాటంటే ఆ భర్తకు ఎంత తృప్తి!

మరి ఆడవాళ్ళ సంగతి కూడా అంతేకదా! భర్త నోటినుంచి రెండు సానుభూతి వాక్యాలు వినాలని కోరుకోవడంలో తప్పేముంది?

—సుశీల మనసులో ఆలోచనా స్రవంతి ఇలా సాగిపోతూంది.

అంతలో శంకరం ఉన్నట్టుండి 'అయ్యబాబోయ్!' అని పెద్ద కేకపెట్టాడు.

సుశీల చటుక్కున అతనికేసి తిరిగి చూసింది

శంకరం వెల్లకిలా పడుకుని పైకప్పుకేసి చూస్తున్నాడు.

'సుశీ... అక్కడెంత బూజు పేరుకుపోయిందో చూశావా? ఇలా ఎవరైనా ఇక్కడ పడుకున్నప్పుడు వాళ్ళమొహం మీద పడదూ? కాస్త మధ్యాహ్నం పూట నిద్ర మానేసి ఇల్లు శుభ్రంగా ఉంచుదూ...'

సుశీలకు ఉడుకుమోత్తనం వచ్చేసింది ఇల్లు ఇంత శుభ్రంగా ఉంచుకునే తననేనా శంకరం ఈ మాటంటున్నాడు?

> **జేబులో టెలివిజన్!**
>
> అరచేతి సైజులో గల లిక్విడ్ క్రిస్టల్ టెలివిజన్ను జపానులోని తో షి బా కం పెనీవారు తయారు చేశారు. దీని పొడవు 17 సెం.మీ వెడల్పు 8 సెం మీ. మందం 106 సెం.మీ దీని బరువు 300 గ్రాములు. ఇంతచిన్న టెలివిజన్కు 3 సెం మీ. ఎత్తు, 4 సెం.మీ వెడల్పు గల తెరను అమర్చారు. ఈ రకం టెలివిజన్లలో యిదేచాలా చిన్నది.

'అవన్నీ మీ కనవసరం. మీనాన మీరుండండి' అంది రోషంతో

శంకరం మాట్లాడలేదు.

సుశీల గోడవైపు తిరిగి పడుకుంది.

శంకరం ఏంతోచక పక్కనే టీపాయ్ మీదున్న ఓ పత్రిక తీసుకుని పేజీలు తిప్పసాగాడు అంతలో శంకరం దృష్టి ఒక కార్టూన్ మీద పడింది.

సుశీలకు కోపం వచ్చిందని గ్రహించిన శంకరం ఆ కోపాన్ని పోగొట్టడానికి ఈ కార్టూన్ మంచి అవకాశం కల్పించిందనుకున్నాడు.

సుశీల వైపు తిరిగి నవ్వుతూ 'సుశీ ... ఈ కార్టూన్ చూడు ఎంత బాగుందో!' అన్నాడు.

కానీ సుశీల మాట్లాడలేదు ఇటుతిరిగైనా చూడలేదు.

'చూడమంటె చూడవేం? మీ ఆడవాళ్ళెప్పుడూ ఇంతే! మగాళ్ళను గాడిదల కింద జమకట్టేస్తారు. ఈ కార్టూన్‌లో కూడా అలాగే వుంది. చూద్దావుగాని రా!'

తిరిగి పడుకున్న సుశీల అయిష్టంగానే లేచింది. మంచం దగ్గరగా వెళ్ళి శంకరం చేతిలోని పత్రికలోకి తొంగి చూసింది. అందులో ఒక స్త్రీ తన భర్తను నౌకరుగా భావించినట్టు కార్టూన్ ఉంది. ఆమె తన కోసం కొనుక్కున్న వస్తువులన్నీ ఆ భర్త మోయలేక మోసుకు వస్తున్నాడు. ఇంటి దగ్గరికొచ్చేసరికి పాపం అతను బరువుకు ఆగలేక కింద పడిపోయాడు అది చూసిన భార్య రౌద్రాకారం దాల్చి 'ఛీ! మీరెప్పుడూ ఇంతే! ఒక్కపనైనా సవ్యంగా చేయలేరు!' అని దెప్పిపొడుస్తోంది.

'చూశావా! ఆడవాళ్లు మగాళ్ళ నెలా గాడిదలకింద జమ కడుతున్నారో!' అన్నాడు శంకరం కొంటెగా నవ్వుతూ.

'ఆఁ... చూశాను' నిర్లిప్తంగా అంది సుశీల.

కాసేపటికి ఆమెకొక ఆలోచన తట్టింది.

'అసలు ఈ కార్టూన్‌కు సరైన అర్థం మీకు తెలీదనుకుంటాను...' అంది చటుక్కున.

'తెలీకపోవడ మేమిటి? అంత స్పష్టంగా కనిపిస్తుంటే...'

'అందులో ఒక గూఢార్థం వుంది' అంది సుశీల.

శంకరం విస్మయంగా చూశాడు ఆమె వైపు. 'గూఢార్థ మేమిటి? నాకేమీ కనిపించడంలేదే?'

'అవును. అది మీకు కనిపించదు. ఒకవేళ కనిపించనా మీరు తెలుసుకోలేరు.'

'అలా చెప్పకపోతే అదేమిటో నువ్వే చెప్పరాదూ?'

'అయితే వినండి. స్త్రీ ఎప్పుడూ పురుషుణ్ణి గాడిదకింద జమకట్టలేదు. పురుషుడే తన ప్రవర్తనవల్ల గాడిదనని నిరూపించుకుంటున్నాడు.'

'అంటే?'

'అంటే ఏముంది? గాడిద బరువెందుకు మోస్తోందో చెప్పండి?'

చల్లని మాట

'ఎందుకేమిటి అది గాడిద కాబట్టి!' రక్కున సమాధానమిచ్చాడు శంకరం

'అంతవరకూ ఒప్పుకున్నారు కదా! మరి ఇదీ అంతే. పురుషుడు స్వతహాగా బుద్ధివంతుడూ, తెలివిపరుడూ అయితే, భార్య మాటలు విని బరువెందుకు మోస్తాడు? ఆ తరువాత కింద పడ్డప్పుడు అలా ఏడుపు మొహం ఎందుకు పెడతాడు? దీని అర్థం ఇంతే పురుషులు మందమతులు కాబట్టే వాళ్ళనలా ఉపయోగించుకుంటున్నారు.' అని వివరించింది సుశీల.

'అబ్బో .. భలే తెలివిగలదానివే!'

'ఆ మాటే నేనూ అంటున్నా ఇప్పుడు చూడండి ఈ కార్టూన్‌లోని అర్థం నాకు తెలిసింది కానీ మీకు తెలియలేదు'

శంకరం మాట్లాడలేదు మౌనంగా ఉండిపోయాడు.

* * *

రోజులు గడుస్తున్నకొద్దీ సుశీలలో నిరుత్సాహం పేరుకుపోసాగింది. మునుపటిలా చురుకుగా పనిచేయలేకపోతోంది ఎందులోనూ శ్రద్ధ వుండడం లేదు భర్తతో మాట్లాడవలసి వచ్చినప్పుడల్లా ఆమె మొహం అయిష్టంగా మారిపోతోంది. గొంతులో విసుగుదల ధ్వనిస్తోంది

శంకరం భార్యలో వస్తున్న ఈ మార్పును కనిపెట్టకపోలేదు కానీ పైకి మాత్రం ఏమీ తెలియనట్టే ప్రవర్తించేవాడు.

ఒకరోజు మాత్రం భార్య మీద చాలా కోపం వచ్చేసిందతనికి.

'ఇదుగో ఈ మధ్య నీ ధోరణి నాకేం నచ్చటంలేదు. అసలు చీటికీ మాటికీ నువ్వెందుకిలా విసుక్కుంటున్నావో అర్థం కావడంలేదు నన్నిలా వేధించుకు తినకపోతే నీకేం కావాలో స్పష్టంగా చెప్పేసి మునుపటిలా ఉండకూడదూ?' అన్నాడు.

సుశీల అతని మాటలను విననట్టే నటించి అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది.

మర్నాడు ఉదయం సుశీల వంట చేస్తుంటే శంకరం మెల్లగా వంటింట్లోకి వచ్చాడు.

'సుశీ... మా ఆఫీసులో శర్మ లేడూ ... అతనికి ట్రాన్స్‌ఫర్ అయింది. రేపే వెళ్ళి



చల్లని మాట

పోతున్నాడు. అందుకని ఇవ్వాళ రాత్రికి అతన్ని మనింటికి భోజనానికి పిలిచాను!' అన్నాడు

సుశీల ఏం మాట్లాడలేదు.

'అతనితో బాటు మరో ముగ్గురు స్నేహితులు కూడా వస్తారు భోజనానికి ఎన్ని గంటలకు రమ్మంటావు?'

అప్పటికీ ఆమె నోరు విప్పలేదు.

'ఏం మాట్లాడవేం? నీకే చెబుతూంట... ఎనిమిది గంటలకు రమ్మని చెప్పనా?' అన్నాడు మళ్ళీ.

'వద్దు'

'ఆ...వద్దా?!' శంకరం అదిరిపడ్డాడు. ఇలాంటి జవాబు వస్తుందని అతను ఊహించలేదు

'నావల్ల కాదు బాబూ...' అతని వైపు తిరక్కుండానే అంది సుశీల

'కాకపోవడానికి ఇప్పుడేం వచ్చిందని? ఎప్పుడైనా నీతో ముందుగా చెప్పకుండా ఎవర్నయినా భోజనానికి పిలిచి నిన్ను ఇబ్బంది పెట్టానేమిటీ?'

'లేదులెండి నామీద ఆ మాత్రం దయ తల్చినందుకు కృతజ్ఞురాల్ని. ఈరోజు మాత్రం నేను చేయలేను అంతే! నే నసలే బద్ధకస్తురాలిని. ఏమీ చేతకాని దాన్ని.'

'ఇదిగో... చెప్పదల్చుకున్నదేదో సూటిగా చెప్పేసెయ్. ఇలా డొంక తిరుగుడుగా మాట్లాడి నన్ను వేధించకు. అయినా మాటి మాటికీ విసుక్కోవడం ఈ మధ్య బాగా అలవాటయిపోయింది నీకు'

'నేనేం విసుక్కోవటం లేదు నా వల్ల కాదని చెప్పానంతే అయినా ఫ్రెండ్స్‌కి డిన్నరివ్వదల్చుకుంటే ఊళ్లో ఎన్నో హోటల్సున్నాయి తీసుకెళ్ళచ్చుగా?'

'నీ సలహా అక్కర్లేదులే. నా యిష్టం వచ్చినట్టు చేసుకుంటాను' అంటూ శంకరం విసురుగా బయటికెళ్ళిపోయాడు.

శంకరం వెళ్ళిపోయిన తరువాత సుశీల మనసంతా ఎలాగో అయిపోయింది. 'ఇవ్వాళ తనకేమైంది? ఇదివరకెప్పుడూ తనిలా జవాబు చెప్పలేదు. ఎంతమంది స్నేహితులను పిల్చుకొచ్చినా సంతోషంగా వండి పెట్టేది. అలాంటిది ఈ రోజు... ఈ రోజు భర్త మాటను ధిక్కరించింది. తను చేయగలిగినా

రైతులకు రాయితీలు

రుణాలు చెల్లింపు కాల వ్యవధి పొడిగింపు

వ్యవసాయదార్ల సాధక బాధకాలను తొలగించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 1980 జూన్ 30వ తేదీ నాటికి వివిధ సహకార ఆర్థిక సంస్థలకు రైతులు బకాయిపడ్డ రుణాల వసూళ్ళ విషయంలో కాల వ్యవధిని పునర్నిర్ణయించింది.

అసలు మొత్తం:

సాధారణ రుణం	—	మూడు సంవత్సరాల రుణంగా పునర్నిర్ణయం:
మధ్యకాలిక(మార్పుచేసిన)రుణ వాయిదా	}	సాధారణ రుణంతో కలుపుకొని రుణ మొత్తం ఐదు సంవత్సరాల రుణంగా పరిగణింపు.
మధ్యకాలిక(పునర్నిర్ణాయక)రుణ వాయిదా	}	మధ్యకాలిక సాధారణ రుణంతో పాటుగా మొత్తం (మార్పు చేసిన) రుణాలన్నీ ఏడు సంవత్సరాల వ్యవధి రుణాలుగా పరిగణింపు.

వడ్డీ:

ఒక సంవత్సరానికి వడ్డీ బకాయి	—	ఒక సంవత్సరంపాటు వాయిదా వేశారు.
రెండు సంవత్సరాల వడ్డీ బకాయి	—	రెండు సంవత్సరాలు గడువు పెంచారు.

మూడు సంవత్సరాలు, అంతకు మించిన కాలానికి వడ్డీ బకాయి — మూడు సంవత్సరాలపాటు వ్యవధి పెంచారు.

దీర్ఘకాలిక రుణాలు:

మొత్తం మీద గడువు పొడిగింపు మూడు సంవత్సరాలకు మించకుండా దీర్ఘకాలిక రుణాలను రుణం కాలవ్యవధితోపాటుగా, బకాయిపడ్డ వాయిదాల సంఖ్య మేరకు, తిరిగి చెల్లించడానికి ఈ దిగువ విధంగా గడువు పెంచారు,

ఒక వాయిదా బకాయి పడ్డట్లయితే, ఒక సంవత్సరంపాటు గడువు పొడిగింపు

ఒక వాయిదా కంటే ఎక్కువగా మూడు వాయిదాలకు మించకుండా బకాయిపడ్డ పక్షంలో రెండు సంవత్సరాలపాటు గడువు పొడిగింపు.

మూడు వాయిదాలకు మించి బకాయి పడ్డప్పుడు, కాల వ్యవధి మూడు సంవత్సరాలకు పెంచారు.

చక్రవడ్డీ లేదు:

చక్రవడ్డీ వసూలు చేయరాదని సహకార సంస్థలన్నింటికీ ఉత్తర్వులిచ్చారు.

సన్నకారు రైతులు చెల్లించాల్సిన మొత్తం వడ్డీ అసలుకు మించరాదు.

స్వాధీన భూములు:

సహకార బ్యాంకులు స్వాధీనం చేసుకున్న భూము లింకా వాటి ఆధ్వర్యంలోనే ఉన్నట్లయితే, రుణ గ్రహీతలు పైన తెలిపిన రాయితీలకు లోబడి వారి వారి బకాయిలు 1980 డిసెంబరు 31వ తేదీలోగా చెల్లించివేయడానికి అనుమతించబడ్డా[illegible]

సన్నకారు రైతుల పథకం:

సన్నకారు రైతుల ప్రస్తుత పునర్నిర్వచనాన్ని అనుసరించి, ఐదు ఎకరాల మాగాణి భూమి, లేదా పది ఎకరాల మెట్ట భూమి గాని, అంతకు తక్కువ భూమి గాని కలిగివున్న సన్నకారు రైతులకు పై ప్రయోజనాల నన్నింటినీ కల్పించాల్సిందిగా కూడా ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.

డైరెక్టరు, సమాచార, పౌర సంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

L.R. No. 43453 / Advt C1-3-80

త్వరలో

రాగబంధితులు

సీరియల్ నవల

ప్రారంభం!

చల్లని మాట

చేయనని మొరాయించింది. కావాలని అతన్ని బాధ పెట్టింది. పాపం! తనమీద కోపంతో భోజనం కూడా చేయకుండా వెళ్లిపోయాడు. స్నేహితులను హోటలుకు తీసుకెళ్ళమని అనాలోచితంగా చెప్పేసింది కానీ- తను ఇంట్లో ఉండి కూడా హోటల్లో భోజనం పెట్టిస్తే వాళ్ళేమనుకుంటారు. శంకరం మాత్రం వాళ్ళకు ఏమని సమాధానం చెబుతాడు? అయినా తన కిదేం పిచ్చి పట్టింది ఈ మధ్య? తన ఇల్లు అందంగా తీర్చిదిద్దుకుని, భర్తకూ, పిల్లలకూ వండి పెడుతూ తన కర్తవ్యం తాను నిర్వహిస్తోంది. అంతేగా? దానికి అతన్నుంచి మెప్పు పొందాలని తాపత్రయ పడటం దేనికి? అతను మాత్రం తన కోసం, పిల్లల కోసం సంపాదించి తేవడం లేదూ? పొద్దస్తమానం ఆ మాట చెప్పుకుంటూ తన నుంచి సానుభూతి ఆశిస్తున్నాడేమిటి తనలాగా?'

—ఆలోచించినకొద్దీ తను చేసిన పొరపాటు ఎలాంటిదో తెలిసొచ్చింది సుశీలకు. ఇన్నాళ్ళూ మూర్ఖంగా ప్రవర్తించి, అనవసరంగా అతన్ని బాధపెట్టి, ఇంట్లో మనశ్శాంతి లేకుండా చేసింది. 'ఛ! ఇంకెప్పుడూ అలా చేయకూడదు' అని మనసులోనే గట్టిగా నిశ్చయించుకుంది సుశీల.

సాయంకాలం ఆఫీసునుంచి వచ్చిన శంకరం వంటింట్లో ఒకటే హడావిడి పడిపోతున్న సుశీలను చూసి, ఎంతో సంతోషించాడు. అయినా ఏమీ ఎరగనట్టు సుశీల అందించిన కాఫీని మౌనంగా తాగసాగాడు.

'మీ ఫ్రెండ్స్ అందర్నీ ఇంటికే తీసుకొచ్చేయండి! వాళ్ల కోసమే వంట చేస్తున్నాను' అంది సుశీల తల వంచుకుని.

భార్యమీద ప్రేమ ఒక్కసారిగా ఉప్పొంగి రాగా, ఆమెను దగ్గరికి లాక్కున్నాడు శంకరం.

'నా సుశీ మనసు నాకు తెలీదూ...' అన్నాడు సంతోషంగా.

'అబ్బ! చెయ్యంతా పిండి అంటుకుంది వదలండీ!' అని అతన్నుంచి విడిపించుకుని నవ్వుకుంటూ లోపలికెళ్ళిపోయింది సుశీల.

హుషారుగా ఈలవేస్తూ స్నేహితుల్ని పిలవడానికి బయలుదేరాడు శంకరం.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పరిశీలనార్థం పంపే బొమ్మలు ముఖచిత్ర రచనలు పంపేవారు కూడా వాటితోపాటు తగినన్ని తపాలా బిళ్లలు అంటించిన కవరును జతపరచకపోతే అవి త్రిప్పి పంపబడవు -సం



Time & Space 858 TL

వారఫలం

9-1-1981 శుక్రవారం మొదలు 15-1-1981 గురువారం వరకు

మేషం : మీ రాశికి అష్టమమందుగల గ్రహాలు ధనాదాయానికి దోహదం చేయగలవు. కృషికి తగిన ధనం అందటమేగాక, అప్రయత్న ధనలబ్ధి కూడా చెప్పదగినవారం. క్రొత్త వస్తువులు కొనే అవకాశం గల వారం కూడా. స్త్రీలకు : ఉద్యోగంలో ఉన్నత పదవి లభించటం, కొందరకు నూతనోద్యోగాలు లభించటం అనుభవానికి రాగలవు.

వృషభం : ఇటీవల మిక్కిలి పట్టుదలతో, గావించిన ప్రయత్నాలు, ముఖ్యంగా వ్యాపార వ్యవహారాలలో ఫలితానికి రాగల వారం. దూర దేశాన్నుండి వ్యాపార నిమిత్తంగా అనుకూల వార్తలు అందనున్నవి. ఉద్యోగంలో సామాన్య ఫలితమే. చాలా మందికి సాహిత్య కళా రంగాల్లోనేగాక, క్రీడావనిలో కూడా నూతనావకాశాలు లభింపనున్నవి.

మిథునం : మీ రాశికి నాల్గింటగల 'శని' అర్థాష్టమ శని బాధ కలిగింపనున్నాడు. ఆరోగ్య భంగం మాత్రమే చెప్పదగియున్నది. తక్కిన రంగాలలో ధన లబ్ధి ఆశించిన విధంగా లభ్యం కాగలదని చెప్పవచ్చు. అనేకనూతన విషయాలను తెలిసికోగలరు. స్త్రీలకు : ధనలబ్ధి, కళా సేవ, కొందరకు రాజకీయ రంగంలో అనుకూలత చెప్పదగిన అంశాలు.

కర్కాటకం : మీ వ్యాపారం ఫలింపనున్నది. ధన ధాన్య సేకరణకు అవకాశంగల వారం. ఆరోగ్య లోపం లేదు. రచయితలకు, నూతన అవకాశాలు, తద్వారా ఆదాయం చెప్పదగిన అంశం. ఇటీవల మీరు పోగొట్టుకున్న వస్తువులు దొరుకగలవనుకొనుట భ్రమ. 'పర హస్తం గతం గతః'. స్త్రీలకు : అధిక విద్యార్జనకు అవకాశాలు. ఆదాయంలో వృద్ధి, వృత్తిలో పెంపు చెప్పదగిన వారం.

సింహం : చాల మందికి ఆరోగ్యం భంగం, అనుకున్న పనులు జరగకపోవటం, ఆశించిన విధంగా ద్రవ్యం అందకపోవటం, మానశికంగా వ్యథ అనుభవమునకు రాగల అంశాలు. స్త్రీలకు : ఏ రంగంలో కూడా ప్రగతి కనిపించే మార్గం లేదు. శారీరకంగా కూడా అనానుకూలత చెప్పదగిన వారం.

కన్య : కుటుంబ సభ్యులకు, ఆరోగ్య భంగం, ద్రవ్యాదాయంలో లోపం, రాజకీయంగా ప్రాకులాడే వారికి నిరుత్సాహం, వ్యాపారంలో అనుకొనని యిబ్బందులు చెప్పదగిన వారం. స్త్రీలకు : రచనా వ్యాసంగం ఫలించటం, కొందరకు బహుమతులు లభించే అవకాశం కల్గటం, కళా రంగంలో ఆదాయం లభించటం చాల మంది గమనింపగలరు.

తుల : వ్యయ స్థానంలోని శని, అధిక వ్యయం సూచింపగలడు. గురు గ్రహం, శుభ మూలకమైన వ్యయానికి కారకుడు. మొత్తానికి ఈ వారం, వ్యయ భావమే సూచించుచున్నది. బంధువులు ఇంటికి రావటం, కొందరకు దాయాది వర్గంతో ఘర్షణ చెప్పదగిన అంశాలు. స్త్రీలకు : దైవ కార్యాచరణ, శుభ కార్యానుకూలత, వృత్తిలో పెంపు కనిపించనున్నది.

వృశ్చికం : ఏ విధంగా మీకు ధన లోపం లేదు. నాల్గు విధాలా, లాభం గడింపనున్నారు. వ్యాపారం బాగా సాగి, ఆదాయం లభించే మార్గమున్నది. క్రయ విక్రయాలలో జాగ్రత్త అవసరం. వ్యాపారంలో, మీకు భాగస్వాములుంటే, బాధాకరంగా ఉండగల వారం. ఆత్మీయులలో వయసు మీరిన వారి ఆరోగ్య విషయంలో జాగ్రత్త తీసికోవలె. స్త్రీలకు : ఆరోగ్యాభివృద్ధి, అప్రయత్న ధన లబ్ధి, సర్వానుకూలత గల వారం.

ధనస్సు : పరిపరి విధాల ఆలోచనలు ప్రసరిస్తాయి. రాజకీయంగా అనుకూలత, చాల మందికి ఉద్యోగంలో అధికారుల ఆదరణ, ఆప్యాయత, సహాయం లభించగలదు. గాయనీ గాయకులకు, రచయితలకు నూతనావకాశాలు లభించగలవు. స్త్రీలకు : చాల మందికి నూతనావకాశాలు లభించడం, ధనాదాయంగల వారం.

మకరం : ఆరోగ్యం బాగుంటుంది. విలక్షణమైన కార్యక్రమంలో వ్యాపార రీత్యా దిగుతారు. క్రయ విక్రయాలలో లాభించే మార్గమున్నది. చేతికి డబ్బు అందుతుంది. పాత బాకీలు వసూలయ్యే మార్గమున్నది. స్త్రీలకు : సాహిత్య కళా రంగాల్లో, ఉద్యోగంలో, వృత్తిలో నూతనావకాశాలు లభించగలవు.

కుంభం : ఆదాయంగల వారం. అష్టమ శని, గురువుల కలయిక వలన మేలుంటుంది. అధిక

వ్యయం అనవసరంగా తగిలే అవకాశం కూడా లేక పోలేదు. చిత్ర కళా రంగంలో యిటీవల స్థంభించిన కార్యక్రమం మీకుఅనుకూలదాయకంగా పరిణమించ నున్నది. స్త్రీలకు : స్థిర చరాస్తుల విషయంలో యిబ్బంది కలిగే సూచన గలదు.

మీనం : మీరు చేసే వ్యాపారం అనుకూల దాయకం. మీరు ఉద్యోగించే వారైతే, ఆశించిన 'ప్రమోషన్'కు అనుకూలం. ఆరోగ్య లోపంలేదు. కాబట్టి విజృంభించి నిలచిన కార్యక్రమాన్ని సరళా త్రోవలో పెట్టండి. స్త్రీలకు : సకల విధాల సుకర కరమైన వారమే.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

హైదరాబాద్

రాష్ట్ర సాహిత్య అకాడెమి బహుమతులు :

ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమీ ఆధునిక ఆంధ్ర సాహిత్యానికి 1980 అవార్డులు ప్రకటించింది. ఈ అవార్డు కింద వెయ్యి నూటపదార్లు రూపాయలు, ఒక ప్రశంసా పత్రం బహూకరిస్తారు. పొందిన వారికి ఇస్తారు. ఉత్తమ సంస్కృత విద్వాంసులకు, ఉత్తమ రచయిత్రికి, రచయిత్రి రచించిన ఉత్తమ గ్రంథానికి వెయ్యినూటపదార్ల బహుమతి ఇస్తారు. బహుమతి పొందిన వారు వీరు : కవిత: వందేమాతరం— శ్రీ ముదిగొండ వీరభద్ర మూర్తి, సాహిత్యవిమర్శ: గాదాసప్తశతిలో తెలుగు పదాలు—శ్రీ తిరుమల రామచంద్ర [ఈయనకీ బహుమతి రెండవసారి. లోగడ 1947లో తొలిసారిగా సాహిత్య విమర్శకు వచ్చింది], నవల : హిమజ్వాల— శ్రీ వడ్డెర చండీదాస్, కథానిక: కొంపెల్ల విశ్వంకథలు—శ్రీ కొంపెల్ల విశ్వం, నాటకం: రఘుపతి రాఘవరాజారాం. శ్రీ యండమూరి వీరేంద్రనాథ్. రచయిత్రి ఉత్తమ గ్రంథం: యుగ యుగాలలో భారతీయ మహిళ—శ్రీమతి కె. వరలక్ష్మి, ఉత్తమ రచయిత్రి: శ్రీమతి చోడవరపు సత్యవతీ దేవి, విజయవాడ. ఉత్తమ సంస్కృత విద్వాంసులు: శ్రీ ప్రతివాది భయంకరం వేదాంతాచార్యులు, శ్రీ గుర్రం వెంకట సుబ్రహ్మణ్యం. బెజవాడ ఎల్లారెడ్డి రామరెడ్డి ధర్మనిధి పథకం కింద శ్రీ గడియారం వెంకట శేషశాస్త్రిని, తిక్కవరపు రామిరెడ్డి ధర్మనిధి పథకం కింద డాక్టర్ కె. లక్ష్మీ రంజనంను, బలుసు సర్వారాయుడు ధర్మనిధి పథకం కింద శ్రీ పుచ్చా పూర్ణానందంను పెరి 500 రూపాయలతో సత్కరిస్తారు. నాళం కృష్ణారావు ధర్మనిధి పథకం క్రింద డాక్టర్ నాయని కృష్ణకుమారి216 రూపాయలతో సత్కరిస్తారు. ఈ బహుమతులు 1981 జనవరిలో జరిగే వార్షిక మహాసభలో అందజేస్తారు.

నార్లగారికి సన్మానం :

ప్రముఖ రచయిత, పత్రికా రచయిత, సంపాదకుడు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుకు భాగ్యనగర్ సోషల్ కల్చరల్ అసోసియేషన్ నవంబరు 30న ఘనంగా సన్మానించింది. సన్మాన సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ సి. నారాయణరెడ్డి నార్లవారి మాట రత్నాలమూట అని, హేతువాద దృక్పథంతో, మానవతా వాదంతో సాగిన ఆయన కృషిఆయనకు మహోన్నత స్థానాన్ని ఆర్జించిపెట్టిందని అన్నారు. ఉర్దూ అకాడెమీ డైరెక్టర్ శ్రీ చందర్ శ్రీవాస్తవ శ్రీ నార్లగారి గుణగణాలు ప్రశంసించారు. శ్రీ నార్లగారు సన్మానానికి కృతజ్ఞత చెబుతూ, ''మతం మనుష్యులను విడగొడుతుంది. సంస్కృతి ఏకం చేస్తుంది. మతం మనుష్యులను మారణహోమం చేస్తుంది. దేశాన్నివిడగొడుతుంది. కులమత ప్రసక్తిలేని మానవజాతి నిర్మాణానికి సంస్కృతి ఒక్కటే పునాది కాజాలదు'' అని అన్నారు.

నోట్ బుక్

రెండవ ప్రపంచ తెలుగు మహాసభ :

రెండవ ప్రపంచ తెలుగు మహాసభవచ్చే ఏప్రిల్ 15 నుంచి 19దాకా మలేషియాలో జరుగుతాయని అంతర్జాతీయ తెలుగు సంస్థ అధ్యక్షులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు డిసెంబర్ 4 అంతర్జాతీయ తెలుగు సంస్థ ఆవరణలో జరిగిన సమావేశంలో తెలిపారు. రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఈ సమావేశానికి హాజరయ్యారు. మలేషియాలో జరిగే ఈ సభకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం ఇస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. మలేషియా మహాసభకు ముందుగా రాష్ట్రంలో మూడు రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని, మొదటిరోజు మాజీ రాష్ట్ర ముఖ్య మంత్రులకు, రెండవ రోజు స్వాతంత్ర్య యోధులకు, మూడు రోజున ఆంధ్ర ప్రదేశ్ అవతరణకు కృషి చేసిన వారికి సన్మానం జరుగుతుందని శ్రీ మండలి తెలిపారు. తెలుగుభాషా సమితి ఆవరణలో అంతర్జాతీయ తెలుగు సంస్థ భవనం నిర్మిస్తామని, రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి డిసెంబరు 21 దానికి శంకుస్థాపన చేస్తారని శ్రీ మండలి తెలిపారు.

61 మంది మంత్రులు :

డిసెంబరు 2వ తేదీన రాష్ట్రంలో కేంద్ర మంత్రివర్గం కన్నా పెద్ద మంత్రివర్గం ఏర్పడింది. కొత్తగా చేరిన 38 మంది మంత్రులతో మంత్రి వర్గం సంఖ్య 61 కి పెరిగింది. దీనివల్ల విధాన సభలోని 225మంది, విధాన పరిషత్తులోని 41 మందిఇంకాం సంఖ్యలలో ప్రతి ఐదుగురిలో ఒకరి చొప్పున మంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య తన పార్టీలోని అన్ని వర్గాలను సంతృప్తి పరచడానికే ఇంత పెద్ద మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు. గనుక రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం నెలకొంటుందని పలువురు విశ్వసిస్తున్నారు.

పాత పని వేళలు :

మన దేశంలో కొత్త మంత్రి వర్గాలు ఏర్పడి నప్పుడల్లా పాత మంత్రివర్గాలు చేసిననిర్ణయాలు మార్చడమో, రద్దుచేయడమోసర్వసాధారణమయింది. నిజానికి కొత్త ప్రభుత్వాలు పాత ప్రభుత్వాలు చేసిన ప్రజాహిత కార్యాలను మన్నించాలి. కాని అలా జరుగటంలేదు. కొత్త ప్రభుత్వం డాక్టర్ చెన్నారెడ్డి ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయాల పనివేళలను డిసెంబరు 8నుంచి మార్చింది. సిబ్బంది సంఘాలు దీనిని ప్రతిఘటించాయి.

ముఖ్యమంత్రి అభయం :

ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య డిసెంబర్ 8 న నల్లకుంట శ్రీరాం నగర్ వాసులు తమకు జరిపిన సన్మానం సందర్భంలో ప్రసంగిస్తూ, రాష్ట్ర ప్రజలు ధరలను గురించి భయపడ వలసిన అవసరం లేదని, అవి త్వరలోతగ్గుతాయని అభయమిచ్చారు. వ్యాపారస్థులు ధరలు తగ్గించకపోతే వారికి తగిన విధంగా బుద్ధి చెప్తామని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. ఈ సన్మాన సభలో అధ్యక్షత వహించిన సంఘ సంక్షేమ శాఖామాత్యులు శ్రీ కోనేరు రంగారావు ప్రసంగిస్తూ, గుడిసెలవారి విషయంలో శ్రీ అంజయ్యకున్న శ్రద్ధను వివరించారు.

బస్ చార్జీల హెచ్చింపునకు నిరసన :

రోడ్డు రవాణా శాఖ బస్సుల చార్జీలు హెచ్చించినందుకు డిసెంబర్ మొదటి రెండు వారాలలో జంటనగరాలలోను నిరసన ప్రదర్శనలు జరిగాయి. బస్సుల రాకపోకలను అడ్డగించినందుకు వందకు పైగా నాయకులను అరెస్టు చేశారు. వీరిలో ప్రతిపక్ష నాయకులు శ్రీయుతులు వెంకయ్య నాయుడు, వి. రామారావు, నరేంద్ర ముఖ్యులు. వారున్నారు. 33 బస్సులకు నష్టం కలిగింది. డిసెంబర్ 8 వ తేదిన రవాణా శాఖా మంత్రి శ్రీ పరకాల శేషావతారం దిష్టి బొమ్మను గౌలి గూడ బస్సు డిపో వద్ద కాల్చివేశారు.

వెనుకబడిన వారి విజ్ఞప్తి :

తమకు మరి కొన్ని మంత్రి పదవులు ఇవ్వాలని వెనుక బడిన శాసన సభ్యుల సంఘం పక్షాన డాక్టర్ నరసింహులు నాయుడు డిసెంబర్ 9 న ముఖ్యమంత్రి శ్రీ అంజయ్యకు విజ్ఞప్తి పత్రం అందజేశారు. దానిలో ఆయా కులాల వారిగా మంత్రులు ఎందరున్నారో తెలిపారు. రెడ్లు 14 మంది, వెలమలు—2, కమ్మవారు 9, వైశ్యులు —1, బ్రాహ్మణులు 4, రాజులు—3, వెనుకబడిన వారు—13, షెడ్యూల్డు కులాలు తరగతులు—9. అగ్ర వర్ణాల వారికే మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం ఎక్కువగా వున్నది గనుక తమకు మరింత ప్రాతినిధ్యం కావాలని డాక్టర్ నాయుడు అన్నారు.

శ్రీ సాంబశివరావు ఆంధ్ర వైస్ చాన్సలర్ :

రాష్ట్ర మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్‌గా నియమితులయారు. శ్రీసాంబశివరావు తమ విజ్ఞానానికి, నిష్పక్ష పాత దృష్టికి, న్యాయ నిష్ఠకు , రాజకీయ దూరదృష్టికి పేరు పొందిన వారు. మంచి వక్త. ప్రతి విషయాన్ని హేతువాద దృష్టితో చూచే వారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం పలు రంగాలలో మన రాష్ట్ర విద్యా రంగంలో ముందంజ వేస్తుంది. ఈ అభ్యుదయం కీర్తి శ్రీ సాంబశివరావు పరిపాలనలో మూడు పువ్వులు ఆరవై కాయలుగా వృద్ధి చెందగలదనడములో సందేహం లేదు.

—తిరుమల రామచంద్ర

బొంబాయి తెలుగు మహాసంఘం ఉద్ఘాటన; మహారాష్ట్ర కార్మికమంత్రి శ్రీ నరేంద్ర తిడలే చేశారు, తన ప్రసంగములో తెలుగు మహాసంఘం, సంఘటిత యువతనేతా శ్రీ శంకరలాల్ పిట్టా శ్రీ తిడలేగారికి మహాసంఘం నియమావళిని సమర్పించుచున్న దృశ్యం.



గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది. —సం.

అవీ - ఇవీ - అన్నీ

టెస్ట్‌ట్యూబ్ మొక్కలు!

టెస్ట్‌ట్యూబ్ బేబీలు ప్రపంచంలో ఒక సంచలనాన్నే కలిగించారు. ప్రస్తుతం పశ్చిమ జర్మనీలో అటవిక శాఖలోని శాస్త్రవేత్తలు టెస్ట్‌ట్యూబ్ మొక్కలను తయారు చేయడానికి తగిన సన్నాహాలను చేస్తున్నారు. టిష్యూ కల్చర్ను వుపయోగించి టెస్ట్‌ట్యూబ్ మొక్కలను తయారుచేయవచ్చునని, యివి మిగిలిన చెట్ల కంటె త్వరగాను, బలంగాను పెరగగలవని గూటింజెన్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసరు అలాయిస్ హుట్టెర్మన్ తెలియచేశారు. అడవుల రక్షణకు పశ్చిమ జర్మనీ దేశంలో ప్రత్యేక ప్రాముఖ్యత నిస్తున్నారు. కొయ్య నుండి బయోమాస్, సెల్యూలోజ, మిథనాల్ తయారు చేయవచ్చు. అంతేగాక మానవ జీవిత విలువలను పరిరక్షించగలవు.

అద్దె బొమ్మ!

ఈ రోజుల్లో అద్దె కడితే చాలు అమ్మమ్మలు, బామ్మలు కూడా దొరుకుతారు, పశ్చిమ జర్మనీలో జరుగుతున్న చరిత్రే యిది. అకస్మాత్తుగా యింట్లో చంటి పిల్లలకు జ్వరమొస్తుంది. భార్యా భర్తలిద్దరూ ఉద్యోగులే. ఆఫీసుకు శలవు పెట్టడానికి వీలుండదు. అయినా దిగులు పడనక్కర్లేదు. ఫోన్ చేస్తే చాలు. వెంటనే ఒక బామ్మగారొచ్చి వాకిట్లో ప్రత్యక్ష మౌతుంది. పిల్లవాడి ఆలనా పాలనా చూస్తుంది సాయంకాలం వేళ ఎన్నో కథలు చెబుతుంది. రాత్రి పొద్దుపోయిందాకా వుండి, పిల్లవాడిని నిద్ర బుచ్చి వెళ్తుందీ బామ్మ.

ఈ బామ్మల సర్వీసును పశ్చిమ జర్మనీలో సరిగ్గా సంవత్సరం క్రితం ఫ్రాకేమర్ అనే వనిత ప్రారంభించింది. ఆమె కూడా ఒకప్పుడు ఉద్యోగినే కనుక, ఉద్యోగం చేసే యిల్లాండ్ర బాధలన్నీ క్షుణ్ణంగా తెలుసు. అందుకనే రిటైరయిన తరువాత వూరికినే కూర్చోకుండా యీ సర్వీసును ప్రారంభించారామె. ప్రస్తుతం యీ సంస్థలో 60మంది వున్నారు. వీరి వయస్సులు 41 నుండి 78 సంవత్సరాల వరకు వుంది. బామ్మలే కాక, వీరితోపాటు అవసరమైన వారికి అందుబాటులో ఒక తాతయ్య కూడా వున్నారు.

(గ్లోబల్)

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.

దేశభక్తి... దేశద్రోహం!

సరిహద్దుల్లో మిజో విద్రోహుల్ని వేటాడుతున్న భారతీయ సైనిక దళంలోని ముఖ్యుడతను. శత్రువుల కోసం ఉచ్చు బిగించి క్షణంలో ముగ్గురు తిరుగుబాటుదార్లు నేల కూలేలా చేశాడతను. తీరా చూస్తే ఆ ముగ్గురిలో ఒకరు ఆడమనిషి... చాలా అందమైన యువతి ఆమె... అంతకు ముందు రెండు వారాలపాటు తనతో కాపురం చేసి శృంగారపుటంచుల్ని చవి చూపిన మిజో అందాలరాశి ఆమె మరి ఇది నిజమా ? నిజమే అయితే అదెలా సంభవమయింది? ఆశ్చర్య - విషాదాలను ఏక కాలంలో రేకెత్తించే విజేంద్రసింగ్ జాఫా పంజాబీ కథ ''ఉచ్చు'' జనవరి నెల 'విపుల'లో చదివి చూడండి. ఈ సంచికలోని వివిధ భాషల అనేక అపూర్వ కథలలో ఒకటి ఈ ''ఉచ్చు'' కథలతోపాటు ఎన్నో కార్టూన్లు, సరదాగానే కాక ఆశ్చర్యకరంగా కూడా ఉండే విచిత్ర విశ్వ విజ్ఞానం అందజేస్తుంది విపుల. కథలకు ఆకర్షణీయమైన పంచవర్ణ చిత్రాలు విపుల మరో ప్రత్యేకత.







ఇదొక క్రొత్త మాట కాదు సుమండీ!
ఉత్సాహంతో పొంగులు వారే ఆనందాల-చిందులకీ,
మజాగా హుషారైన భావాలకు
ఇదొక అనుభవం మరి. ఆనందం, మజా,
తమాషాలు మూడూ కల్సిన ముచ్చటైన
మురిపెపు మాటే...గోల్డ్ స్పాటింగ్.

గోల్డ్‌స్పాటింగ్‌తో వహ్వా...మజా